Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 42 Issue No : 42 | గురువారం Thursday | మార్చి 26, 2026 26 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం

- నియోజకవర్గాల పెంపు గుడ్‌న్యూస్.
- సీట్ల పెంపు హర్షణీయం
- ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు సీట్లు గణనీయంగా పెంపు
- అసెంబ్లీ, ఎంపీ సీట్ల పెంపుతో ఇంకా ఎక్కువ అవకాశాలు
- గట్టిగా పని చేసే వారికి, పటిమ ఉన్న వారికి ప్రోత్సాహం
- నాయకులుగా ఎదిగేందుకు కార్యకర్తలకు అవకాశం
- వారికి పూర్తి ప్రోత్సాహకారిగా ఉంటాం. అవకాశం ఇస్తాం
- వైసీపీ అధినేత వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి :

**చంద్రబాబు ఏకంగా క్రెడిట్ దోపిడి చేస్తున్నారని, ఆ దిశలోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ తామే తెచ్చినట్లు బిల్డప్ ఇస్తూ ఆర్భాటంగా ప్రచారం చేసుకున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేసారు. నిజానికి 2022లో తన దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్‌ను కలి శానని, రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్ ఏర్పా టుపై అప్పుడే దాదాపు అవగాహన కుదిరిందని, తగిన భూమి ఇచ్చేందుకు కూడా అంగీకరిం చామని, అంతే కాకుండా అప్పుడే ఆ కంపెనీ కర్నూలు జిల్లాలో నిర్మాణం లో ఉన్న గ్రీన్‌కో ప్రాజెక్టులోనూ రూ.4800 కోట్ల పెట్టుబడికి అవగాహన కదుర్చుకుందని ఆయన వెల్లడించారు.**

అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమైన వైయస్ జగన్, కూటమి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఆర్సెనాల్ మిట్టల్ స్టీల్ కంపెనీ గురించి అంతగా ప్రచారం చేసుకుంటున్న సీఎం చంద్రబాబు, అదే నక్కపల్లిలోని బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్ట్ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. అసలు ఆ ప్రాజెక్టు ఏమైందని నిలదీశారు. దురుద్దేశంతో అక్కడ భూవివాదాన్ని సృష్టించిన చంద్రబాబు, దాన్ని ముందుకు

వివరాలు 2లో..



## నిలకడగా సోనియా ఆరోగ్యం



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సోనియాగాంధీ ఆసుపత్రిపాలయ్యారు. వాతావరణ మార్పుల వల్ల ఆమె కడుపు, మూత్రనాళంలో ఇన్ఫెక్షన్ చేరిందని, చికిత్స కోసం సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేర్పించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మంగళవారం రాత్రి ఆసుపత్రిలో చేరిన ఆమె ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని, చికిత్సలో భాగంగా యాంటీబయాటిక్స్ వాడుతున్నట్లు ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజరు స్వరూప్ తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.

# పర్యాటకులు పెరిగేలా చూడండి

## బారువ నుంచి నెల్లూరు వరకూ బీచ్‌ల అభివృద్ధి

- పర్యాటకుల కోసం హోటళ్లు, హోంస్టేలు పెంచేలా కార్యాచరణ
- కారావాన్ పార్కులు... టెంట్ సిటీల ఏర్పాటుకు చర్యలు
- పర్యాటక ప్రోత్సాహకానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ
- పర్యాటక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2 లో..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా ఏపీలో హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సీఎం సూచనలు జారీ చేశారు.



అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేల ను అందుబాటు లోకి తీసుకు వచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు.

# దేశంలో 1300 ఐఎఎస్, 505 ఐపిఎస్ పోస్టులు ఖాళీ

- కేంద్రం వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలో 1300కిపైగా ఐఎఎస్ పోస్టులు, ఐపిఎస్‌లో 505 పోస్టులు ఖాళీగా ఉన్నాయని బుధవారం కేంద్రం లోక్‌సభకు తెలిపింది. మంజూరైన మొత్తం 6,877 ఐఎఎస్ పోస్టులకు గాను, ప్రస్తుతం 5,577మంది అధికారులు విధుల్లో ఉన్నారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

2 లో



# సెక్రటేరియట్ అధికారులకు ఐకానిక్ టవర్లు

## మున్సిపల్ మంత్రి నారాయణ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: అమరావతిలో రాష్ట్ర స్థాయి అధికారులంతా ఒకేచోట ఉండేలా సెక్రటేరియట్ కు ఐకానిక్ టవర్లను డిజైన్ చేశామని మున్సిపల్ మంత్రి నారాయణ తెలిపారు. అమరావతి రాజధానిలో నిర్మిస్తున్న ప్రధాన శాఖల టవర్ -3 కార్నర్ నోడ్ అమర్చే పనులకి మంత్రి పి నారాయణ బుధవారం పూజ నిర్వహించి, పనులు ప్రారంభించారు.

- మిగతా 2లో..

# స్వర్ణ కుప్పం సాకారమే లక్ష్యం



## కుప్పానికి పరిశ్రమల రాకతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా సీఎం చంద్రబాబు అడుగులు
- యువత స్వశక్తితో ఎదగాలి, కష్టాన్ని నమ్ముకుంటే ఏదైనా సాధించవచ్చు
- 2వ రోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి

ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం : స్వర్ణ కుప్పం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా 2వ రోజు పలు గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించారు. కుప్పం డిగ్రీ కాలేజ్ లో నిర్వహించిన జాబ్ మేళాలో పాల్గొన్నారు. గుడిపల్లి మండలం పెద్ద కోటమకనపల్లి గ్రామంలో పర్యటించిన మహిళలతో సమావేశమయ్యారు.

2 - పేజీలో..

**వినూత్న ఆలోచనలతోనే నూతన ఆవిష్కరణలు :** కుప్పం డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జాబ్ మేళాలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయం. విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి. భవిష్యత్ పై స్పష్టత ఉండాలి. యువత స్వశక్తితో ఎదగాలి. కష్టాన్ని నమ్ముకోవాలి.

# తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత




- నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత
- బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని రోజులుగా ప్రజలు వంట గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పెట్రోల్ నిల్వలు కూడా దేశంలో తగ్గిపోయాయన్న ప్రచారంతో బంకుల ముందు వాహనదారులు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. క్యూ కట్టి మరీ బంకుల నుంచి పెద్దఎత్తున ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ అవసరం లేకున్నా లీటర్ల కొద్దీ పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు వాహనదారులు. దీంతో పలు బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. నగర వ్యాప్తంగా చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ప్రజలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్ కొరతతో ఇబ్బందులు తప్పవన్న వదంతులే ఇందుకు కారణం. అయితే, దీనిపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది్గ÷లంగాణలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపింది.

2 లో

# ఎల్పీజీ పేరుతో అదనపు ఛార్జీ వసూలు చేయొద్దు

## హెటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక

2 లో



న్యూఢిల్లీ : హోటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎల్పీజీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేసింది. గ్యాస్ కొరతను చూపిస్తూ అదనపు సేవల ఛార్జీ వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) హెచ్చరించింది. దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పేరుతో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సీసీపీఏ స్పందించింది. ఎల్పీజీ గ్యాస్ పేరుతో కొన్నిహోటళ్లు, రెస్టారెంట్లు వినియోగదారుల నుంచి అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది.

# అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి
- పంట నిల్వ చేసుకునేందుకు ప్రాసెసింగ్ ప్లాంట్ కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయాలి
- అరటి కి కనీసం గిట్టుబాటు ధర 12 వేలు రూపాయలు ఇవ్వాలి
- ధరల స్థిరీకరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలి : రాష్ట్ర పిసిసి చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, కడప : పంట నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవా లని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కడపకు వచ్చిన వైఎస్ షర్మిల రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వ్యానులో అరటి గెలలు వేసుకొని ర్యాలీగా కడప కలెక్టరేట్ కు చేరుకున్నారు. పంట నష్టపోయిన అరటి రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడారు. నిన్న పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని కసనూరు

2 లో..

## సెక్రటేరియట్ అధికారులకు
# ఐకానిక్ టవర్లు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఐదు టవర్లు నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు. అత్యాధునిక దయాగ్రిడ్ టెక్నాలజీతో నిర్మాణం జరుగుతుందన్నారు. గత ఏడాది వర్షాలు ఎక్కువగా రావడంతో 4 నెలల పాటు పనులకు ఆటంకం కలిగిందన్నారు. ఐకానిక్ భవనాలు, ప్రజాప్రతినిధులు,అధికారుల నివాసాలు, మౌళిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయనీ తెలిపారు. అమరావతి నిర్మాణానికి సీఎం ప్రత్యేక ఫైనాన్స్ మోడల్ ఇచ్చారన్నారు. ప్రజలు కట్టే పన్నుల నుంచి ఒక్క రూపాయి కూడా అమరావతికి ఖర్చు పెట్టడం లేదన్నారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని తెలిపారు. అమరావతిలో అదనంగా ఖర్చు పెడుతున్నట్లు కొంతమంది అమరావతిపై దుష్ప్రచారం చేస్తున్నారనీ తెలిపారు. అమరావతిలో జరిగిన అగ్ని ప్రమాదంపై సీఎం చంద్రబాబు రివ్యూ చేసారని ప్రస్తుతం ప్రమాదం పై విచారణ జరుగుతుందన్నారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. పీఆర్ఎస్వో(ఖఖాక్ష)లకి విరుద్ధంగా ప్రజలు, బంకుల యాజమాన్యాలు ప్రవర్తించవద్దని చెప్పింది. అవసరాన్ని బట్టి మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సప్లయ్ చైన్స్ సరిగ్గా పని చేస్తున్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపింది. మరోవైపు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(ఃఖఅఒ) అడ్వైజరీ జారీ చేసింది. పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పూర్తిగా నిరాధారమైనవని తెలిపింది. భారతదేశంలో పుష్కలంగా ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా సరఫరా నడుస్తోందని.. బీపీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందని అడ్వైజరీలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసింది. సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారాలతో తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. ఈ భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతు న్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలి కంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంచేసింది. ఊఖఅఒ, ఎక్షఅఒ, ఃఖఅఒ సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని.. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది ఖఇ౯ాక్ష నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించింది.

## అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి

గ్రామంలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నానన్నారు.

రైతులు తమ దఅష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించడం జరిగిందన్నారు. అకాల వర్షానికి అరటి తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. మన రాష్ట్రంలో అరటి 70 నుంచి 80 లక్షల వరకు పండిస్తున్నారని తెలిపారు. 58 శాతం రాయలసీమ నుండి అరటి పండుతోందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లేక కొట్టుమిట్టాడుతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టన్ను 26 వేల రూపాయలు పలికిన అరటి ఈరోజు 6 వేల రూపాయల కన్నా తక్కువగా పడిపోయిందన్నారు. దేశంలోనే మన రాష్ట్రంలో బెస్ట్ క్వాలిటీ అరటి పంట సాగు అవుతుందని, ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేసుకుంటారన్న నమ్మకంతో రైతులు అరటి పంటను పండించారన్నారు. ప్రస్తుతం రేటు పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారన్నారు. రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు లేక ప్రాసెసింగ్ ప్లాంట్ లు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేయడంతోపాటు మార్కెటింగ్ సపోర్ట్ కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అరటికి కనీస గిట్టుబాటు ధర 12 వేల రూపాయలు కల్పించాలన్నారు. ధరల స్థిరీ కరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలన్నారు.

**అసలు జగన్ మోహన్ రెడ్డి మా టార్గెట్ కానే కాదు : షర్మిల**

వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి అన్నారు. పులివెందుల అరటి రైతులతో కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ ప్లాంట్ పూర్తిగా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. దానికి జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ .... 2023లో పులివెందులలో ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభించాలని చెప్పుకుంటున్నారన్నారు. ఆయన చెప్పిన మాటల్లో నిజం లేదన్నారు. అసలు నిజం ఏమిటంటే 2024 మార్చి 11న ఎన్నికల కోడ్ వచ్చే ముందు ప్రాసెసింగ్ ప్లాంట్ పనులు పూర్తిగా కాకపోయినా జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు. ఏదైనా చెప్పితే అందులో నిజం ఉండాలన్నారు. కుటుంబ వ్యవహారాలు, ఆస్తులకు సంబంధించిన విషయం గురించి మా తల్లి విజయమ్మ ఎవరు మాట్లాడకండి అని చెప్పినా కూడా వైసిపి మాట్లాడుతుందని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని, మీరు మమ్మును టార్గెట్ చేస్తూ మాట్లాడితే మేము టార్గెట్ చేస్తామని సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి. విజయ జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, నియోజకవర్గ ఇన్చార్జ్ లు ధ్రువ కుమార్ రెడ్డి, ఇర్ఫాన్, శివ మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజరు సుశీల్ కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మాయాన అర్షమతుల్లా ఖాన్, నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, పాలగిరి శివ, పార్టీ నాయకులు పాల్గన్నారు.

## ఎల్పీజీ పేరుతో అదనపు ఛార్జీ
# వసూలు చేయొద్దు

హెల్ప్ లైన్ నెంబర్లకు ఫిర్యాదులు వచ్చాయని, మీడియాలో కూడా వార్తలు వచ్చాయని వెల్లడించింది. మెనూలో పేర్కొన్న ధరలను మాత్రమే వసూలు చేయాలని, అదనంగా ఎలాంటి ఛార్జీలు ఉండకూడదని స్పష్టం చేసింది.

# కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం

సాగనివ్వడం లేదని చెప్పారు. జగన్ 2 లో పార్టీ కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామన్న వైయస్ జగన్, నియోజకవర్గాల పెంపు ఒక గుడ్‌న్యూస్ అని చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంటు సీట్ల పెంపు హర్షణీయం అన్న ఆయన, దాని వల్ల ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సీట్లు కూడా గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ఇంకా దాని వల్ల కార్యకర్తలు కూడా నాయకులుగా ఎదిగే అవకాశం వస్తుందని, ఉత్సాహం. పటిమ ఉన్న వారికి ప్రోత్సాహం ఇస్తామని చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ" మన హయాంలో ఆ 5 ఏళ్లలో దాదాపు రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే, అందులో రూ.2.73 లక్షల కోట్లు, డీబీటీ ద్వారా అక్కచెల్లెమ్మల ఖాతాలకు నేరుగా బదిలీ చేశాం. ఆధార్ నెంబర్లు, బ్యాంక్ ఖాతాలతో సహా ఎవరికి, ఎంతిచ్చామో చెప్పగలం. కానీ రెండేళ్లు కూడా కాకముందే చంద్రబాబు చేసిన మొత్తం అప్పులు రూ.3.37 లక్షల కోట్లు దాటాయి. కానీ, జగన్ ఇచ్చిన పథకాలు లేవు. ఇంకా సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ కూడా లేవు. మరి నాడు, జగన్ ఎలా చేశాడు. మరి ఇప్పుడు చంద్రబాబు హయాంలో ఎందుకు చేయడం లేదు అన్నదానిపై ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. చంద్రబాబు ఎందుకు ఇవ్వడం లేదు అంటే.. ఇప్పుడంతా దోచుకో. తినుకో. పంచుకో. ఎక్కడ పడితే అక్కడ దోపిడి. రాష్ట్ర ఖజానాకు ఆదాయం రావడం లేదు. అదంతా చంద్రబాబు, ఆయన బినామీలు, ఆ పార్టీ నేతలు, ఎమ్మెల్యేల జేబుల్లోకి పోతోంది. లిక్కర్ మొదలు ప్రతి చోటా దోపిడి. ఎక్కడా ఎమ్మార్పీకి మద్యం అమ్మడం లేదు. వేలం పాటలు నిర్వహించి, బెల్టు షాపులు నడుపుతున్నారు. మద్యం అధిక ఆదాయం ప్రభుత్వానికి రావడం లేదు. అంతా మాఫియాకు చేరుతోంది. ఇంకా ఇసుక, మట్టి, ల్యాటరైట్.. దేన్నీ వదలడం లేదు. మరోవైపు అధిక ధరలకు పీపీఏలతో అవినీతికి పాల్పడుతున్నారు. మనం యూనిట్ విద్యుత్ రూ.2.49కే పీపీఏ చేసుకుంటే, ఇప్పుడు రూ.4.60కి చేసుకుంటున్నారు. మనం రైతులకు ఉచిత విద్యుత్ 25 ఏళ్లు ఇవ్వాలని సంకల్పించి, యూనిట్ విద్యుత్‌ను రూ.2.49కే చేసుకుంటే విమర్శించారు. కానీ వీరు ఏకంగా యూనిట్ విద్యుత్‌ను రూ.4.60 చొప్పున పీపీఏ చేసుకున్నారు. అమరావతిలో చదరపు అడుగు నిర్మాణానికి రూ.11 వేలు ఖర్చు చేస్తున్నారు. బెంగళూరు, హైదరాబాద్ వంటి మహానగరాల్లో చదరపు అడుగు నిర్మాణానికి రూ.4 వేలతో ఫైవ్‌స్టార్ లెవెల్‌లో కట్టొచ్చు. కానీ ఇక్కడ ఏకంగా అదే చదరపు అడుగు నిర్మాణానికి రూ.11 వేలు ఖర్చు చేస్తున్నారు. ఇంకా భూములు శనక్కాయలు, బెల్లానికి ఇస్తున్నారు. చంద్రబాబు బంధువు, బాలకృష్ణ అల్లుడికి రూ.5 వేల కోట్ల విలువైన భూములు దోచి పెడుతున్నారు. ఈ రకంగా రాష్ట్ర ఆదాయాలు రాష్ట్రానికి రావడం లేదు. చంద్రబాబు ప్రభుత్వంలో అసలు పరిపాలన అనేది లేదు. అన్ని వ్యవస్థలు కుప్పకూలాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక, పిల్లలు చదువులకు దూరం అవుతున్నారు. బకాయిలతో కలిపి ఈ ఏడాది విద్యాదీవెన, వసతి దీవెనకు సుమారు రూ.10 వేల కోట్లు కావాలి. కానీ ఈ ఏడాది బడ్జెట్‌లో పెట్టింది రూ.2,600 కోట్లు మాత్రమే. ఆరోగ్యశ్రీకి రూ.3,150 కోట్లు బకాయి పెట్టారు. దీంతో నెట్‌వర్క్ ఆస్పత్రులు పథకంలో వైద్యం చేయడం లేదు. నాడు--నేడు మనబడి లేదు. ఇంగ్లిష్ మీడియమ్ లేదు. మూడో తరగతి నుంచి టోఫెల్ శిక్షణ లేదు. పిల్లలకు ట్యాబ్‌లు లేవు. గోరుముద్దలో క్వాలిటీ లేదు. చదువులు పూర్తిగా తిరోగమనంలో ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు తగ్గిపోతున్నాయి. విద్య, వైద్యం పరిస్థితి ఇలా ఉంటే.. రైతుల పరిస్థితి మరీ దారుణం. ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. అంత దారుణంగా వ్యవసాయం ఉంది. పూర్తిస్థాయిలో యుద్ధం జరగకముందే దాని పేరు చెప్పి ధరలు దారుణంగా పెంచారు. వంట నూనె లీటరు రూ.4 0 పెరిగింది. యుద్ధం పేరు చెప్పి ధర పెంచేశారు, పప్పులు కేజీకి రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగాయి. ఉచిత గ్యాస్‌కు దిక్కులేదు. మరోవైపు గ్యాస్ సిలిండర్లు ఇప్పటికే బ్లాక్‌లో అమ్ముతున్నారు. సిలిండర్ రూ.2 వేలు, రూ.3 వేలకు అమ్ముతున్నారు. పరిస్థితి ఇలా ఉంటే, ఈ పెద్దమనిషి ఏమంటున్నాడు. కిరోసిన్ ఇస్తాడంట. లీటరు కిరోసిన్ ఇస్తాడంట. పండగ చేసుకోమంటున్నాడు. అసలు కిరోసిన్ స్టవ్‌లు ఎక్కడున్నాయి. చివరకు గుడ్ల ధర కూడా పడిపోయింది. మొక్కజొన్న కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) రూ.2,400 ఎమ్మెస్పీ అయితే రూ.1,400 కూడా అడిగే వాడు లేడు. ఇంకా కొకో, అరటి, శనగ, టమోటా.. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతుల పరిస్థితి ఇదీ.

**చంద్రబాబు క్రెడిట్ దోపిడి :** చంద్రబాబు పాలనంతా వైఫల్యం. కానీ, మాటలు కోటలు దాటుతాయి. కానీ చేతలుండవు. ఆయన చేస్తున్న దాన్ని క్రెడిట్ చోరీ కాకుండా క్రెడిట్ దోపిడి అనాలేమో. చంద్రబాబు ఇటీవలి క్రెడిట్ దోపిడి గురించి చెప్పాల్సి వస్తే.. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను తాను తెచ్చినట్లు బిల్డప్ ఇస్తూ.. ఆర్భాటంగా జోరుగా ప్రచారం చేసుకుంటున్నాడు. చంద్రబాబు క్రెడిట్ దోపిడికి కనీసం హద్దు ఉండాలి. ఆదిత్య మిట్టల్‌ను 2022లో నేను దావోస్‌లో కలిశాను. అప్పట్లోనే ఇక్కడి గ్రీన్‌కో ప్రాజెక్టులో పెట్టుబడికి కూడా రెడీ అయ్యారు. రూ.4,800 కోట్ల పెట్టుబడితో ఆ ప్రాజెక్టులో వారు భాగస్వాములయ్యారు. కర్నూలు జిల్లాలో కడుతున్న పంప్డ్ స్టోరేజీ ప్లాంట్‌లో ఆ పెట్టుబడి పెట్టారు. ఇంకా అప్పట్లోనే ఎస్సార్ స్టీల్ వారు కొనుగోలు చేసి, రూ.1000 కోట్ల పెట్టుబడితో విస్తరణకు రెడీ అయ్యారు. ఆ మేరకు అగ్రిమెంట్లు కూడా జరిగాయి. అవే కాకుండా, ఇక్కడ కొత్త స్టీల్ ప్లాంట్ పెట్టాలని ఆహ్వానించి, వారికి తగిన భూములు చూపాలని అధికారులను ఆదేశించాను. దాంతో అధికారులు కాకినాడ సెజ్‌లో, మూలపేట, నక్కపల్లిలో భూములు చూపితే, వారికి నక్కపల్లి నచ్చింది. అక్కడ మనకు ఏపీఐఐసీ భూములుంటే, వాటిలో 2,200 ఎకరాలు ఇవ్వడానికి సిద్ధమయ్యాం. ఆలోగా ఎన్నికలు వచ్చాయి. ప్రభుత్వం మారింది. దాన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్లాడు. ఒక జూమ్ కాల్‌తో మిట్టల్ కంపెనీ వచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. అసలు మిట్టల్ అనేవాడు చంద్రబాబు సుందర ముఖార విందాన్ని చూసి వచ్చినట్లు బిల్డప్ ఇస్తున్నాడు. విశాఖలో అదానీ డేటా సెంటర్ కూడా అంతే. అది మన హయాంలోనే వచ్చింది. అది కూడా తానే తెచ్చినట్లు చంద్రబాబు ప్రచారం. ఇక్కడ ఆశ్చర్యకరమైన మరో విషయం. అదే నక్కపల్లిలో 2023లో బల్క్ డ్రగ్ పార్కును 13 రాష్ట్రాలలో పోటీ పడి తెచ్చాం. కేంద్రం రూ.1000 కోట్లు ఇవ్వడానికి కూడా సిద్ధమైంది. కానీ, చంద్రబాబు వచ్చాక, ఆ బల్క్ డ్రగ్ పార్క్ పనులు జరగడం లేదు. అడుగులు ముందుకు పడడం లేదు. దాని వల్ల లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయి. ఉద్యోగాలూ వస్తాయి. అయినా భూముల పేరుతో వివాదాస్పదం చేశారు. దాంతో ఆ పనులు నిల్చిపోయాయి. అలా కొన్ని ప్రాజెక్టుల పని చేయడం లేదు.

**పోర్టుల్లో పనుల నిలిపివేత :** నాడు మన ప్రభుత్వంలో మూడు పోర్టుల పనులు వేగంగా చేశాం. నిధుల సమీకరణ ప్రక్రియ కూడా పూర్తి చేశాం. రామాయపట్నం పోర్టు దాదాపు 80 శాతం పూర్తి చేశాం. మూలపేట పోర్టు పనులు 30 శాతం పూర్తి చేశాం. మచిలీపట్నం పోర్టు 30 శాతం మన హయాంలోనే పూర్తి చేశాం. కానీ, ఈ మూడింటి పనులు ఆగిపోయాయి. ఎందుకంటే, జగన్‌కు పేరు రావొద్దని పనులు ఆపారు. ఇప్పుడు ఆ చుట్టుపక్కల భూములను చంద్రబాబు తన వారితో కొనిపిస్తున్నాడు. అప్పటి వరకు పోర్టుల పనులు ఆపేశారు. ఇప్పటికే భూములు ఇచ్చామని, ఇంకా భూములు లేవని మచిలీపట్నం పోర్టు వద్ద అక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇలా ప్రతి అడుగులోనూ నాకేమిటి అంటూ చంద్రబాబు దోచుకోవడమే. ఆ దిశలోనే ఈ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇలాంటి వాతావరణంలో రేపు 2029 ఎన్నికలు జరగబోతున్నాయి.

**అసెంబ్లీ, పార్లమెంటు సీట్ల పెంపు. గుడ్‌న్యూస్:** గుడ్‌న్యూస్ ఏమిటంటే.. రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల సీట్లు పెరుగుతున్నాయి. అసెంబ్లీ సీట్లు 175 నుంచి 263కి, పార్లమెంటు నియోజకవర్గాలు 25 నుంచి 38కి పెరగనున్నాయి. అలాగే వాటిలో ఎస్సీ ఎస్టీలకు 50 శాతం సీట్లు పెరుగుతాయి. ఇంకా మహిళలకు 33 శాతం చొప్పున అసెంబ్లీలో 88 సీట్లు, 13 ఎంపీ సీట్లు దక్కనున్నాయి. నాడు మన ప్రభుత్వ హయాంలో మహిళలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం ఇచ్చాం. అందుకోసం చట్టం కూడా చేశాం. ఆ విధంగా మహిళలకు సాధికారత ఇచ్చాం.

**జగన్ 2 లో కార్యకర్తలకు ప్రాధాన్యం:** ఇప్పుడు 2029లో ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు పెరుగుతాయి దీని వల్ల కార్యకర్తల నుంచి లీడర్లు ఎదుగుతారు. నాయకత్వ పటిమ చూపే వారికి, అడుగులు వేయడానికి సిద్ధమవుతారో అందరికీ జగన్ న్యాయం చేస్తాడు. ఈసారి జగన్ 2 లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం. నాడు మన హయాంలో రెండేళ్లు కోవిడ్ వల్ల కార్యకర్తలపై దృష్టి పెట్టలేకపోయాం. పాలన, బటన్ నొక్కడంపై ఎక్కువ ధ్యాస పెట్టాల్సి వచ్చింది. మీ అందరికీ భరోసా ఇస్తున్నాను. ప్రజలకు ఇంకా మంచి చేయడమే కాకుండా, కార్యకర్తలకు కూడా మంచి జరుగుతుంది. జగన్ 2 లో ప్రజలకు మంచి చేసే కార్యక్రమం మీ ద్వారానే జరుగుతుంది. కాబట్టి, రాబోయేవి చాలా మంచి రోజులు.

ఇప్పటికే రెండేళ్లు గడిచాయి. ఇంకా మిగిలింది మూడేళ్లు. అందులో చివరి ఏడాదిన్నర నేను పాదయాత్రలో ఉంటాను. దాంతో మొత్తం పార్టీ ప్రజల కోసం నేరుగా రంగంలోకి దిగుతుంది. అప్పుడు చంద్రబాబుకు సినిమా చూపిస్తాం. కాగా, చంద్రబాబు చేసే రెడ్‌బుక్ పాలన, అన్యాయాలకు టైమ్ దగ్గరకొచ్చిందని, ఇంకా వాటి గురించి భయపడాల్సిన అవసరం లేదని "వైయస్ జగన్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు మేరుగు నాగార్జున, అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గం ఇంఛార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్‌తో పాటు, నియోజకవర్గంలో పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## స్వర్ణ కుప్పం
# సాకారమే లక్ష్యం



నాడు విజన్ 2020, నేడు విజన్ 2047 లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఒక నాయకుడిని నమ్మి ఓటేస్తే ఏం జరిగిందో గత ఐదేళ్లలో మనం చూశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఇచ్చిన మాట తప్పరు. ఓట్ల కోసం హామీలు ఇవ్వరు. ప్రజల కోసం నిలబడతారు. నేను ఏం చేయగలనో అదే హామీ ఇస్తానని చంద్రబాబు నాతో చెబుతూ ఉంటారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగ కల్పన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారు. గృహిణిగా ఉన్న నేను హెరిటేజ్ బాధ్యతలను సవాల్ గా తీసుకున్నాను. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రతి దానికీ అసంతృప్తికి లోను కాకూడదు. కష్టపడి పనిచేస్తే ఎన్నో అవకాశాలు వస్తాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారు. ప్రయోజకులు కావాలని , భవిష్యత్ బాగుండాలని తాపత్రయపడతారు. పిల్లలు జీవితంలో ఉన్నతంగా స్థిరపడితే ముందుగా సంతోషించేది తల్లిదండ్రులే. చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో నా కుమారుడు లోకేష్ పెంపకం, చదువు బాధ్యత నేనే చూసుకున్నాను. ఏది మంచి, ఏది చెడు అనేది చెప్పి పెంచానని నారా భువనేశ్వరి అన్నారు. జాబ్ మేళా సందర్భంగా పలు కంపెనీల ప్రతినిధులతో భువనేశ్వరి సమావేశమయ్యారు. **పరిశ్రమల రాకతో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు**

గుడిపల్లి మండలం పెద్ద కోటమకనపల్లి గ్రామంలో పర్యటించిన నారా భువనేశ్వరి మహిళలతో సమావేశమయ్యారు. మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. చంద్రబాబు ని 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కుప్పం ప్రజలకు రుణపడి ఉంటాం. ముఖ్యమంత్రి చంద్రబాబు బిజీగా ఉండటంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి నేను కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్నాను. ప్రజల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తున్నాను. రాష్ట్రాన్ని బాగుచేయడం చంద్రబాబు వల్లే సాధ్యమని ప్రజలు నమ్మి ఓటేశారు. కుప్పం నియోజకవర్గానికి రూ. 7,121 కోట్ల విలువైన పెట్టుబడులతో 17 పరిశ్రమలు తీసుకొచ్చారు. వీటి ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుంది. కుప్పంలో అడిడాస్ కంపెనీ ఫుట్ వేర్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. కుప్పంలో సోలార్ ఎనర్జీ వినియోగం పెంచేందుకు చర్యలు చేపట్టారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కుప్పం డిగ్రీ కాలేజ్ లో జాబ్ మేళా సందర్భంగా 5 వేల ఉద్యోగాల కల్పనకు పలు కంపెనీలు ముందుకొచ్చాయి. నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం కింద 37, 824 మంది లబ్ధి పొందుతున్నారు. 42, 232 మందికి తల్లికి వందనం అందుతోంది. స్వచ్ఛ కుప్పంలో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం చేపట్టారు. స్వర్ణ కుప్పంలో భాగంగా సీసీ, బీటీ రోడ్లు వేస్తున్నారు. సంజీవని హెల్త్ క్లినిక్స్ ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారు. కుప్పానికి హంద్రినీవా ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చారు. గతంలో కొందరు చంద్రబాబు పై నిందలు మోపారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు ని అక్రమంగా అరెస్ట్ చేశారు. యావత్ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు కి అండగా నిలబడ్డారు. మద్దతుగా మహిళలు పెద్ద ఎత్తున బయటకు వచ్చి పోరాడారని నారా భువనేశ్వరి అన్నారు. అంతకుముందు స్థానిక మహిళలతో కలిసి నారా భువనేశ్వరి కోలాటం ఆడారు.

## దేశంలో 1300 ఐఎఎస్, 505 ఐపిఎస్ పోస్టులు ఖాళీ



అలాగే మంజూరైన 5,099పోస్టులకు గాను, ప్రస్తుతం 4,594మంది ఐపిఎస్ అధికారులు విధుల్లో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన రిజర్వేషన్ మార్గదర్శకాలను అనుగుణంగా ఐఎఎస్ పోస్టులను భర్తీ చేశారని అన్నారు.

2012 నుండి సివిల్స్ పరీక్షల ద్వారా ప్రతి ఏడాది మొత్తం 180మంది అభ్యర్థులను నియమించామని, వాటిలో 4శాతం సీట్లను విభిన్న ప్రతిభావంతుల (పిడబ్ల్యుబిడి) అభ్యర్థులకు కేటాయించామని లేఖలో పేర్కొన్నారు. యుపిఎస్‌సి నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్ష (సిఎస్ఇ) ద్వారా అభ్యర్థుల కేటాయింపు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోందని అన్నారు. గడిచిన ఐదేళ్లలోఒబిసి కేటగిరీకి చెందిన 245 మంది అభ్యర్థులు, ఎస్ నుండి 135మంది, ఎస్‌టి నుండి 67మంది ఐఎఎస్ అధికారులుగా నియమితులయ్యారని తెలిపారు. అలాగే ఇదే సమయంలో ఒబిసినుండి 255మంది, ఎస్‌సికి చెందిన 141మంది, ఎస్‌టికి చెందిన 71మంది ఐపిఎస్ అధికారులుగా నియమితులయ్యారని పేర్కొన్నారు.

# పర్యాటకులు పెరిగేలా చూడండి



క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10-15 ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు. అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. గోదావరి పుష్కరఘాట్‌ను ఆగస్టు నాటికి, హావ్ లాక్ బ్రిడ్జిపైకి పర్యాటకులను అనుమతించేలా ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

**పర్యాటక ప్రోత్సాహానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ**

రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఓ బోర్డు లేదా కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. పర్యాటకశాఖ, అటవీ, దేవాదాయ, పోలీసు, మెరైన్ ఇలా వేర్వేరు శాఖల సమన్వయం కోసం సీఎస్ అధ్యక్షతన దీనిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హౌస్ బూట్లు, హెలీ టూరిజంతో పాటు ఉడాన్ పథకం కింద సీ ప్లేన్‌లను కూడా ప్రోత్సహించాలని అన్నారు. విశాఖ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, కంభం చెరువు లాంటి చోట్ల వాటర్ ఏరో డ్రోమ్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని సూచించారు. సముద్ర విహారాన్ని ప్రోత్సహించేలా విశాఖ, నెల్లూరులోని కృష్ణపట్నం పోర్టుల నుంచి క్రూజ్ నౌకలను కూడా నిర్వహించేలా చూడాలన్నారు. తెలంగాణా లాంటి ల్యాండ్ లాక్డ్ రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు దీనికి పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతారన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే టెంట్ సిటీలను కేటగిరీలుగా విభజించి ప్రోత్సహిస్తే అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. కనీసం వెయ్యి టెంట్ సిటీలను గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తేవాలని సీఎం సూచనలు జారీ చేశారు. క్రియేటివ్ ఎకనామినీ ప్రోత్సహించేందుకు కంటెంట్ క్రియేషన్ పెద్ద ఎత్తున జరగాలన్నారు. క్రియేటివ్ ఎకానమీని సృష్టించేలా అమరావతి క్రియేటివ్ సిటీగా ఎదగాలన్నారు. బాలివుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా క్రియేటివ్ ఎకనామీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఐకానిక్ డెస్టినేషన్ స్కీమ్ కింద విశాఖ, తిరుపతి నగరాలను అభివృద్ధి చేయాలని.. ప్రతీ ఐకానిక్ డెస్టినేషన్ కు రూ.500 కోట్ల వరకూ వెచ్చించేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గత ఏడాదిలో పర్యాటక ప్రాంతాలకు 30.92 కోట్ల మంది పర్యాటకుల ఫుట్ ఫాల్ నమోదైందని ఈ ఏడాదిలో 9 నెలల కాలానికి గానూ 21 శాతం మేర వృద్ధి కనిపించిందని.. ఇది మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన ఆలయాలను అనుసంధానించి టెంపుల్ టూరిజం కూడా ఇంటిగ్రేట్ చేయాలని సీఎం సూచించారు. సూర్యలంక బీచ్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ చేపట్టాలన్నారు. వీటితో పాటు తిరుపతిలో ఉన్న చెరువులు, అమరావతి ప్రాంతంలోని కాలువలు, విశాఖ సహా వేర్వేరు ప్రాంతాలను సుందరీకరణ చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.

## పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టిస్తున్న రౌడీషీటర్ పై పీడీ యాక్ట్

మచిలీపట్నం ప్రజా భూమి ప్రతినిధి
పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టిస్తున్న రౌడీషీటర్‌పై పీడీ యాక్ట్ తో చెక్ పెట్టిన కృష్ణాజిల్లా పోలీసులుపేద ,మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం వారు అందజేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ వాటిని ఇతర మార్కెట్లలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యక్తిపై పిడి యాక్ట్ చట్టాన్ని ప్రయోగించి కృష్ణా జిల్లా పోలీసులు అతడి ఆటలకు చెక్ పెట్టారు.పామర్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని పామర్రు గ్రామానికి చెందిన గొట్టపు రమేష్ (తండ్రి: రామకృష్ణ) పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) బియ్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టిస్తూ బయట మార్కెట్లలో విక్రయిస్తున్నట్లు గుర్తించిన కృష్ణాజిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు గన్నవరం యుపిఎస్ పోలీస్ స్టేషన్, గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్, పామర్రు పోలీస్ స్టేషన్, పడమట పోలీస్ స్టేషన్, గుడివాడ టూ టౌన్, ఆలుమూరు పోలీస్ స్టేషన్ కోనసీమ జిల్లా, కంకిపాడు పోలీస్ స్టేషన్, గుడివాడ రూరల్, పెనమలూరు, పాలకొల్లు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం రూరల్, యలమంచిలి, రావులపాలెం, నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతడిపై 21 కేసులు నమోదు అయ్యాయి. 2026 సంవత్సరంలో ఇతనిపై రౌడీ షీట్ తెరవడం జరిగింది.ఇతడిపై ఇంకా చర్యలు తీసుకోకుండా కేవలం కేసులతో సరిపెడితే ఇతని యొక్క ప్రవర్తనలో మార్పు రాకపోగా ప్రజాభద్రతకు హానికరం అని గుర్తించి తరచూచట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న అతడిపై జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రివెంటివ్ డిటెన్షన్ (పి డి) యాక్ట్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అతడిని రాజమండ్రి కేంద్ర కారాగారంలో నిర్బంధించారు.ప్రజా పంపిణీ వ్యవస్థను దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ఇలాంటి నేరాలకు పాల్పడినా లేదా సహకరించినా చట్టప్రకారం తీవ్ర చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## శ్రీరామనవమి కి ప్రత్యేక బస్సులు

**జిల్లా ప్రజా రవాణా అధికారి కే వెంకటేశ్వర్లు**



మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో
ఈనెల 27వ తేదీ శ్రీరామనవమి సందర్భంగా మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ , ఉయ్యూరు, గన్నవరం డిపోల నుండి భక్తులు భద్రాచలం వెళ్ళుటకు వీలుగా ఈనెల 26, 27 తేదీలు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి కే వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. భద్రాచలం పుణ్యక్షేత్రం తో పాటు చుట్టుపక్కల దర్శనీయ ప్రాంతాలు అద్దె ప్రాతిపదికన బస్సులు అందుబా టులో ఉంటాయన్నారు. ఆన్లైన్ టికెట్ రిజర్వేషన్ సౌకర్యం కూడా కలద న్నారు. భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## విజయవాడ టెర్రర్ లింక్స్ కేసులో మొత్తం 12 మంది పాత్ర

విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి : ఇన్స్టాగ్రామ్ వేదికగా రెండు గ్రూపులు IQIS, ISIS పేర్లతో ఏర్పాటు చేసిన నిందితులుఒక గ్రూపులో 5గురు మరో గ్రూపులో 7 గురు సభ్యులు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఇతర రాష్ట్రాలకు చెందిన వాళ్ళంతా ఒక గ్రూప్ గా ఏర్ప డి పోస్టింగ్స్ పెడుతున్నట్లూ గుర్తింపు ఎస్ ఎస్ త్రిపాఠి,ఐజీ వివరణఇన్స్టగ్రామ్ ద్వారా IQIS, ISIS పేరుతో గ్రూపులు ఏర్పాటు చేశారు ఒక గ్రూపులో 5 గురు మరో గ్రూపులో 7గురు ఉన్నారు వీరంతా తీవ్ర వాద భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారు ముగ్గురు నిందితుల నుంచి మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ స్వాధీనం చేసుకున్నాం ఇంకా ఎవరెవరు ఇన్వాల్వ్ అయ్యారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాం వీరందరి మోటివ్ ఒక్కటే తీవ్రవాద భావజాలాన్ని ప్రోత్సహించడం,యువతను ఆకర్షించడం ఈరోజు అరెస్టయిన ముగ్గురు విజయవాడకు చెందిన వాళ్ళేప్రస్తుతం ఆయా గ్రూపులలో ఉన్న వాళ్ళంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వాళ్ళే డబ్బుల కోసం పని చేస్తున్నారా లేక మరేదైనా కారణం అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాం పోలీసు బృందాలు ఇతర రాష్ట్రాలకు వెళ్ళాయి త్వరలోనే మిగిలిన వారిని అదుపులోకి తీసుకుంటాం అన్నారు.



## ప్రతిష్టాత్మకంగా ప్రజా దర్బార్ నిర్వహణ

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**-ఘంటసాల ప్రజా దర్బార్ లో 46అర్జీలు**

ప్రజాభూమి ప్రతినిధి ఘంటసాల:
రాష్ట్ర ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం ఘంటసాలలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజా దర్బార్ నిర్వహిం చారు. వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలపై 46 అర్జీలు సమర్పించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసా ద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు అర్జీలు పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారాలు చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని నేరుగా పరిష్కరించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సమర్పించే అర్జీలను సకాలంలో పరిష్కారం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన వేదికగా ప్రజా



దర్బార్ కొనసాగుతోందని తెలిపారు.ఈ సందర్భంగా ఇటీవల ఘంటసాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బంగారం చోరీ కేసులో సకాలంలో రికవరీ సాధించిన చలపల్లి సీఐ కె.ఈశ్వ



రరావు, ఘంటసాల ఎస్ఐ వేమన చందనలను ఎమ్మెల్యే సత్కరించారు. అనంతరం ప్లాస్టిక్, పేపర్ వ్యర్థముల సేకరణకు గ్రామ పంచాయతీ



ద్వారా ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథమును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, తహసీల్దార్ బీ.విజయ ప్రసాద్, ఎంపీడీఓ డీ.సుబ్బారావు, సర్పంచులు ముప్పనేని రవిప్రసాద్, బాణావ త్తుల వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), డీసీ వైస్ చైర్మన్ పరిశే చలపతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మచిలీపట్నం రాబర్ట్ సన్ పేట రామలింగేశ్వర స్వామి ఆలయ ఉండి లెక్కింపు

మచిలీపట్నం/ ప్రజాభూమి



మచిలీపట్నం రాబర్ట్ సన్ పేటలో గల రామలింగేశ్వర స్వామి ఆలయము నందు ఈ రోజు హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగినది. ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీమతి దేసు నీరజ ,ధర్మ కర్తల మండలి సభ్యులు నిమ్మగడ్డ శ్రీధర్, వెంకటేశ్వర ప్రసాద్, కొడాలి అంజయ్య ,పోలీసువారు మరియు పర్యవేక్షణ అధికారి బీవీ కోటేశ్వరరావు ఆలయ ఇ ఓ సమ్మెట ఆంజనేయస్వామి,దేసు వెంకట సుబ్రమణేశ్వరావు, మరియు ఆలయ సిబ్బంది, గరుడ సేవసమితి వారి సమక్షంలో హుండీల లెక్కింపు జరిగినది. ఈ సందర్భంగా ఈ సంవత్సరపు హుండీ ఆదాయం 2,85,252/- వచ్చినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సమ్మెట ఆంజనేయస్వామి తెలియజేశారు..



## ఈ 31 లోపు జల జీవన్ మిషన్ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**బిల్లులు చెల్లింపులో వరుస ప్రాధాన్యత క్రమం పాటించాలి...**
**నవ్యాంధ్ర ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్..**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
జలజీవన్ మిషన్ బృహత్తర పథకం కింద గ్రామాలలో తాగినీటి కుళాయిల పనులు పూర్తిచేసిన గుత్తేదారుల పెండింగ్ బిల్లులను ఈనెల 31లోగా చెల్లించాలంటూ నవ్యాంధ్ర ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం గొల్లపూడి లోని గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ప్రధాన కార్యాలయం ఇంజనీర్ -ఇన్ -చీఫ్ ఆఫీసు ఎదుట జల జీవన్ మిషన్ (జేజేఎం) పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ నవ్యాంధ్ర ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్స్ అసోసి యేషన్ ప్రతినిధులు, కాంట్రాక్టర్లు వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. బిల్లుల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ నోళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని గుత్తేదారులు మౌన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద రాష్ట్రవ్యాప్తంగా 750 మంది కి పైగా చిన్న కాంట్రాక్టర్లు ఆయా గ్రామాలలో క్షేత్రస్థాయిలో 75 శాతం పనులు పూర్తిచేశారని తెలిపారు . పనులు పూర్తిచేసే రెండు సంవత్సరాలు కావస్తున్న గుత్తేదారులకు మాత్రం సకాలంలో బిల్లులు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు. అటు ప్రభుత్వ పెద్దలను , ఇటు ఉన్నతాధికారులను కలసి అనేకమార్లు మొరపెట్టుకున్న బిల్లులు చెల్లింపులో వివక్ష కొనసాగుతుందని వాపోయారు. ఇటీవల విడుదల చేసిన 700 కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపులలో చిన్న గుత్తేదారులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు 80 నుంచి 85 శాతం రూపంలో పెండింగ్ బిల్లులకు డబ్బులు చెల్లించి, మిగిలిన 15 శాతాన్ని చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించడంతో, ఆ సొమ్ము కాస్త తాము చెల్లించాల్సిన జిఎస్టి లకే సరిపోతుందని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జలజీవన్ మిషన్ గుత్తేదారుల చెల్లింపుకు సిద్ధంగా ఉన్న రూ.1,050 కోట్ల రూపాయల బిల్లులను వరుస ప్రాధాన్యత క్రమంలో చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కోరుతున్నామన్నారు. ఇప్పటికే బిల్లులు చెల్లింపులో జరిగిన జాప్యం కారణంగా తమతోపాటు తమపై ఆధారపడ్డ పదివేల కుటుంబాలు బజారున పడే పరిస్థితి ఉందని వెల్లడించారు. కాంట్రాక్ట్ పనుల నిమిత్తం రుణాలు పొందిన బ్యాంకర్ల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురుకుంటున్నామని పేర్కొన్నారు. వీటన్నింటి దృష్ట్యా చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను ఈ 31లోగా చెల్లించాలంటూ మరోసారి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నవ్యాంధ్ర ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, గౌరవాధ్యక్షులు కే రామలింగరాజు, పివి బాలరామ రాజు, ఉపాధ్యక్షుడు వి రవికుమార్ రెడ్డి, కే మధు కుమార్, ఎల్ వెంకట్రావు, కోశాధికారి కే బాలకృష్ణ, కార్యదర్శులు బి శేషగిరిరావు, ఎన్ వి ఆర్ కె రాజు, కెవివి సత్యనారాయణ రెడ్డి, సహా రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వందలాది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## లా పరీక్షా కేంద్రంలో ఉపకులపతి తనిఖీ

మచిలీపట్నం/ ప్రజాభూమి



కృష్ణా విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశా లలో జరుగుతున్న లా పరీక్షల కేంద్రాన్ని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ తనిఖీ చేశారు. బుధవారం ప్రారంభమైన లా మొదటి, ఐదవ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి కృష్ణా విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో పరీక్షా కేంద్రం ను ఏర్పాటు చేశారు. మచిలీపట్నం దైత శ్రీరాములు హిందూ లా కళాశాలకు చెందిన నా 150 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె. రాంజీ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి ఏర్పాట్లు ను పరిశీలించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు ఆధ్వర్యములో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బంది ఏర్పాట్లు చేశారు. రాజకీయ నాయకులు, విద్యాధికులు లా పరీక్షల కు హాజరుకావడం గమనార్హం.



## స్వచ్ఛ సర్వేక్షన్ మన లక్ష్యం

**నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి
స్వచ్ఛ సర్వేక్షన్ మన లక్ష్యం అని నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు అన్నారు. బుధవారంస్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ నందు కమిషనర్ బాపిరాజు అసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాల్ రావు గారు నాయకత్వంలో తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించుట గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మొదలు అయ్యి కోనేరు సెంటర్ వరకు కొనసాగింది. కమిషనర్ బాపిరాజు మార్కెట్ ప్రాంతాల్లోని దుకాణదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రాముఖ్యతను వివరించారు, పారిశుధ్య పద్ధతులపై వివిధ చిట్కాలను తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలియజేశారు. కోనేరు సెంటర్ వద్ద మానవ హారం ఏర్పాటు చేసి, పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఏఐ ఐఎల్ ఎస్ జి తరపున శ్రీ ఏకాంత నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్లు, స్వర్ణ వార్డు పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో నర్సింగ్ కాలేజీ విద్యార్థుల ఆరోగ్య అవగాహన ర్యాలీ



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం నగరంలో మంగళవారం ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు ఆరోగ్యంపై ప్రజల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వేగవంతమైన జీవితంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని చిత్రాలను ప్రదర్శించి సందేశం ఇచ్చారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా ఎక్కువగా మంచినీ రు త్రాగాలని విద్యార్థులు సూచించారు. నగరంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ పలకరించిన ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై వివిధ సూచనలు అందించారు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్న ప్రోగ్రాం అధికారిణి మాట్లా డు తూ, జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాం తాల్లో శబ్ద కాలుష్యం, నీటి కాలుష్యం, అలాగే సెల్‌ఫోన్ వినియోగం వల్ల కలిగే రేడియేషన్ ప్రభావాలపై చిత్రాల ద్వారా అవగాహన కల్పించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సూచనలను పాటిస్తూ మెరుగైన జీవన విధానాన్ని కొనసాగించాలని ఆమె కోరారు.

## మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాలు ఘనంగా ఏర్పాటు

అవనిగడ్డ/ కోడూరు ప్రజాభూమి ప్రతినిధి
కోడూరులో మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు మర్రే గంగయ్య ఆధ్వర్యంలో ఈ రోజు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో మండలి వెంకటకృష్ణారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.శతజయంతి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





## డీఎంహెచ్వో ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశం

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి యుగంధర్ అధ్యక్షతన జిల్లా వైద్య శాఖ కార్యాలయం ఛాంబర్ పిసిపి ఎన్డిటి డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ జరిగినది ఈ మీటింగ్ నందు అనంత హాస్పిటల్ తాడిగడపకు కొత్తగా రిజిస్ట్రేషన్ కి అనుమతి మంజూరు చేయడం కొరకు కమిటీ ఆమోదం తెలిపింది, అలాగే ఎస్ డి హెల్త్ కేర్ వారు డాక్టర్ పిన్నమనేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు దరఖాస్తు చేసుకున్న మోడిఫికేషన్ లకు అనుమతులు మంజూరు చేయడం కొరకు కమిటీ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ తో పాటు డాక్టర్ ఏ.వి స్వర్ణలత గైనకాలజిస్ట్, డాక్టర్ దీప్తి పిల్లల వైద్యురాలు, డాక్టర్ ఐ. వినిల్ రేడియాలజిస్ట్ ఎల్ వెంకటేశ్వరరావు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్జీవో లు ఎం. ధర్మ తేజ,కే. సుశీల పాల్గొన్నారు.

## విద్యార్థులు చక్కగా చదవండి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి
విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పినట్లుగా చక్కగా చదివి ప్రయోజకుల అవ్వాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్బోధించారు. చల్లపల్లిలో పర్యటించి విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ బుధవారం నారాయణరావు నగర్ ను సందర్శించి 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల తో కొద్దిసేపు ముచ్చటించారు.9వ తరగతి చదువుతూ 10వ తరగతికి వెళ్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిర్మాణ వాలంటీర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ* విద్యార్థులకు ధైర్యం చెప్పి సరైన విధంగా వారిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తే చదువులో ముందుకు సాగుతారన్నారు.



## యురేనియం నిల్వల గురించి ప్రశ్నించిన ఎంపీ బాలశౌరి



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
యురేనియం నిల్వల గురించి లోక్ సభలో ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రశ్నిం చారు. పార్లమెంట్ సమావేశాల్లో బాలసౌరి మాట్లాడుతూ ప్రధానమంత్రిని కింది విషయాలు తెలియజేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలోని తుమ్మలపల్లి వద్ద 4400 టన్నుల యురేనియం నిల్వలు అదనంగా లభించాయి అన్న విషయం నిజమేనా? ఒకవేళ నిజమైతే అందుకు సంబంధించిన వివరాలు తెలియజేయండి..అక్కడ లభించిన యురేనియం యొక్క సగటు నాణ్యత 0.4 శాతంగా ఉందన్న విషయం కూడా నిజమేనా? అలాగే పైన పేర్కొన్న ఓనర్ నుండి యురేనియం నిల్వలను వెలికి తీయడం ప్రభుత్వం ఏ సమయానికి ప్రారంభించే అవకాశం ఉంది? దయచేసి తెలుపండి అని ప్రశ్నించారు. ఇందుకు సిబ్బంది ప్రజా ఫిర్యాదులు పెన్షన్ శాఖల సహాయ మంత్రి దిగువ తెలిపిన విధంగా రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారని తెలిపారు. అను శక్తి శాఖ యొక్క అనుబంధ విభాగమైన అనుకరిజాల అన్వేషణ పరిశోధన డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలో ఉన్న తుమ్మలపల్లె యురేనియం నిక్షేపాల సమూహంలో 2024- 25, 2025 -సంవత్సరాలలో 44 టన్నుల ఇన్సిట్ యురేనియం ఆక్సైడ్ వనరు వృద్ధి చేసిందన్నారు.అనుఖణిజాల రాయితీ నియమాలు 2016 ప్రకారం నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం గనుల లేచిన మంజూరు చేసిన తర్వాతే యూరేనియం నిల్వలు వెలిగితే ప్రారంభం కావాలని మంత్రి తెలియజేశారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నానిని సన్మానించిన జనసేన నాయకులు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ ను మార్కెట్ యార్డ్ ఆఫీస్ లో ఈరోజు గోపాలపట్నం జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.గోపాలపట్నం జనసేన ఇంచార్జ్ జి. మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, సంతోష్, కృష్ణ చైతన్య, మరియు కుంచె దాత్రేయులు తదితరులు పాల్గొన్నారు. చైర్మన్ కుంచె నాని ని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. కుంచె నాని నాయకత్వంలో మార్కెట్ యార్డ్ మరింత అభివృద్ధి చెందుతుందని, రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించడంలో ఆయన ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా జనసేన మరియు తెలుగుదేశం పార్టీలు సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.కృతజ్ఞతలు తెలిపిన కుంచె నాని:తమను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినందుకు జనసేన నాయకులకు కుంచె నాని కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో మార్కెట్ యార్డ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు.గోపాలపట్నం జనసేన నాయకుల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని సన్మానం.పాల్గొన్న మురళీకృష్ణ, ప్రసాద్, సంతోష్, కృష్ణ చైతన్య మరియు కుంచె దాత్రేయులు.కూటమి స్ఫూర్తితో అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడి.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 26, మార్చి 2026


## కార్మిక సంఘాల చట్టం 1926 ను సాధించుకున్న స్ఫూర్తితో లేబర్ కోడ్ల రద్దుకు ఉద్యమించాలి




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

భారత కార్మిక వర్గం 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న మొట్టమొదటి చట్టం కార్మిక సంఘాల చట్టం 1926 ను మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ పేరుతో రద్దు చేయడం దుర్మార్గమని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్. టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బద్దా వెంకటరావు అన్నారు. కార్మిక సంఘాల చట్టం 1926 ఏర్పడి నేటికి 100 సంవత్సరాలు పూర్తి అవుతుందని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ల చట్టాన్ని రద్దు చేసే అధికారం మోడికి ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు? భారతదేశంలో బ్రిటిష్ హయాంలోనే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న మొట్టమొదటి చట్టం 1926 కార్మిక సంఘాల చట్టం అని ఆయన పేర్కొన్నారు. ఈ చట్టం తర్వాతనే కార్మిక వర్గం అనేక ఇతర చట్టాలు సాధించుకుందని తెలిపారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ల పేరుతో బిజెపి ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెడుతోందని అన్నారు. వంద సంవత్సరాల క్రితం పోరాడి కార్మిక సంఘాల చట్టం 1926 సాధించుకున్న స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. యార్డు హమాలి వర్కర్స్ యూనియన్ ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో స్థానిక వి.వి నగర్ లోని మార్కెట్ యార్డ్ వద్ద నేడు నిరసన దినం జరిపారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి నగర ఐ.ఎఫ్.టి.యు అధ్యక్షులు బి. సోమయ్య పాల్గొని మాట్లాడుతూ 1926 కార్మిక సంఘాల చట్టం ద్వారా కార్మికవర్గం అనేక చట్టబద్ధ రాయితీలు సాధించుకుందని, ఏడుగురు సభ్యులతో సంఘం పెట్టుకునే హక్కు ఏర్పడిందని, యాజమాన్యాలు వేతనాలు పెంచని పక్షంలో నోటీసు ఇచ్చి సమ్మె చేసే హక్కు ఉన్నదని, కార్మిక సంఘాలు హక్కుల కోసం పోరాడిన సందర్భాల్లో క్రిమినల్ కేసులు పెట్టడానికి వీలు లేకుండా రక్షణ కల్పించబడిందని, యాజమాన్యాలతో భేరసారాలాడే హక్కు కూడా కార్మిక సంఘాల చట్టం ద్వారా సాధించబడిందని, వీటన్నింటినీ కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ పేరుతో రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జాతీయ కమిటీ పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐ.ఎఫ్.టి.యు నగర కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో మీసాల వెంకటరమణ, ధన్నాన విజయ్, సూరిబాబు, గడసాల వెంకటరమణ, పండు, రెడ్డి రమణ, సింహాచలం, పద్మ, భాస్కర్, నాగరాజు,నూకరాజు, దుర్గారావు, రాములమ్మ, సూర్యకాంతం, నగిరెడ్డి లక్ష్మణ్, తాబేలు శివ, పిన్నింటి త్రినాధ్ తదితరులు నాయకత్వం వహించారు.


## శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం పునఃప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

బుధవారం నాడు ఏలూరు నగరంలోని 47వ డివిజన్ తంగెలమూడి రాణి నగర్‌లో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం పునఃప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ వందనాల దుర్గాభవాని శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా ఎమ్మెల్యే భక్తులతో కలిసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ అభివృద్ధి, ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, భక్తులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ఎం సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, 37వ డివిజన్ కార్పొరేటర్ నాయుడు సోము శారద, వివిధ డివిజన్ల ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు, కమిటీ సభ్యులు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య జరిగింది.

## మధ్యాహ్న భోజన పథకంను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పార్థసారధి



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరీక్షించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యత, బోధనపై వివరాలు తెలుసుకున్నారు. భోజనం నాణ్యతలో ఎలాంటి లోపం ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డొక్కా సీతమ్మ పేరుతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు.

## పేద విద్యార్థులకు సైకిళ్ళు, మందులు అందించిన వాకర్స్ క్లబ్



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామరాజుల్లంక మరియు నాగుల్లంక గ్రామాలకు చెందిన తండ్రి ఆసరా లేని పేద కుటుంబాలకు చెందిన ఇద్దరు మెరిట్ విద్యార్థులు ఉర్రింక మధు వర్షిణి, మండపాక సిద్దు లకు బడికి వెళ్ళడానికి గాను వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున 14 వేల రూపాయల విలువైన రెండు సైకిళ్ళు మరియు బట్టెలంక కు చెందిన దీర్ఘకాలిక చికిత్స పొందుతున్న ఇంటర్ విద్యార్థిని బి. హాసిని కి 7 వేల రూపాయల మందులను బుధవారం ఉదయం కొత్త కుళాయి చెరువు వద్ద క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు క్లబ్ సభ్యులతో కలిసి అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, సామాజిక కార్యకర్త బోనం రాజు,కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, సలాది రామచంద్రరావు,ధనాని శ్రీరామమూర్తి,జవ్వాజి కల్యాణ్, కటారి నాగేంద్ర కుమార్, చామా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో హుండీలు లెక్కింపు



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

దక్షిణ ఖాళీగా విరాజులతున్న ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు 12-02-2026 నుంచి 25-03-2026 వరకు 42 రోజులకు సంబంధించిన ఆలయ హుండీల ద్వారా ఆదాయం రూ.15, లక్షల 74,వేల 920 రూపాయలు అన్నదానం హుండీ ద్వారా 26,వేల 333 రూపాయిలు ఆదాయం వచ్చినదని దేవస్థాన సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమన్ని రామచంద్రపురం డివిజన్ తనిఖీదారు ఆర్ .బాలాజీ రాంప్రసాద్ పర్యవేక్షణలో ఓదురు గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి విత్తనాల శ్రీనివాస్ ,గంగవరం గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి వి. బాలకృష్ణ , అర్చకులు, ద్రాక్షారామం పోలీస్ శాఖ ,సిబ్బంది సేవా సిబ్బంది, స్థానిక భక్తులు,ఆళ్ల బుజ్జి, అయ్యప్ప,నవీన్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి-రాజోలు



మామిడికుదురు గ్రామ పంచాయతీ వద్ద రూ 98.93 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించిన 90KL వాటర్ ట్యాంకును రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల నరసింహారావు ( పెద్దకాపు), ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతి రాజు ఈశ్వర రాజు వర్మ, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు ఇంటి మహేంద్ర, కోలా సురేష్ మరియు ఎన్డీఏ కూటమి నాయకులు మరియు RWS అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి రహిత దినోత్సవ కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి- పాలకొల్లు

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం వైద్యాధికారి డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.మరియు టీబీ ముక్తి భారత్ అభియాన్ (100 రోజుల టీవీ వ్యాధి అవగాహన ప్రచార కార్యక్రమం) ను ప్రారంభించారు. టీ.బి. ని అంతం చేయగలం అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒక సంక్రమణ వ్యాధి అయినప్పటికీ సరైన సమయంలో పరీక్ష చేయించుకొని పూర్తిస్థాయిలో చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా టీ.బి. పరీక్షలు మరియు మందులు అందిస్తుందని తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు రావడం, దగ్గినప్పుడు కఫంతో పాటు రక్త చారలు కనబడడం, సాయంత్రం పూట జ్వరం రావడం, బరువు తగ్గిపోవడం, చాతి నొప్పి ఉండడం,శ్వాస ఆడక పోవడం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, అలసటగా ఉండడం, ఊపిరితిత్తులు కాకుండా మిగిలిన అవయవాలలో వాపు/ గడ్డలు ఉండడం ఈ లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. దినేష్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్. ఫార్మసిస్ట్ పీవీ స్వామి. టిబి సూపర్వైజర్లు జి ఉదయ్ చందర్. కే సత్తిబాబు. ఎస్కే అమలేశ్వర రావు.బి. లక్ష్మీనారాయణ. డి. వెంకటేష్. ల్యాబ్ టెక్నీషియన్లు సిహెచ్ ప్రసాదు. రమణ రావు. స్టాఫ్ నర్సులు ముత్యవల్లి. సౌజన్య. ప్రియాంక. హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు. ఎం ఎల్ హెచ్ పి లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్

## పిల్లంగోళ్ళ శ్రీ లక్ష్మీని పరామర్శించిన గారపాటి చౌదరి, రెడ్డి అప్పల నాయుడు.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన చైత్ర హాస్పిటల్ సిఈఓ కీ.శే ఈదుపుగంటి నవరాజ్ కుటుంబ సభ్యులను ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తపన ఫౌండేషన్ అధినేత గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి) పరామర్శించారు. బుధవారం తూర్పు వీధిలోని వారి నివాసంలో కీ.శే. ఈదుపుగంటి నవరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి సతీమణి మాజీ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీ లక్ష్మీ ని ఓదార్చి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, నగర అధ్యక్షులు వీరంకి పండు, నాయకులు సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, రెడ్డి గౌరీ శంకర్ పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీచైతన్య కళాశాల యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివకుమార్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి శివకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ఏలూరు ఎన్ ఆర్ పేట లో ఉన్న శ్రీచైతన్య కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇంటర్ విద్యార్థులకు వేసవి కాలం సెలవులు ఇవ్వకుండా ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలు రాకుండానే ద్వితీయ సంవత్సరం తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చలగాట మాడుతున్నారని మండిపడ్డారు. ఏలూరు జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి మరి బరితెగించి విద్యార్థులు జీవితాలను లెక్కచేయకుండా విద్యార్థులు ప్రాణాలతో చలగాటమాడుతూన్నా, కనీసం జిల్లా విద్యాశాఖ అధికారి (ఆర్ఐఓ) స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణం శ్రీచైతన్యకళాశాల యజమానంపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత విద్యాసంస్థలపై తనిఖీచేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్ ఐ ఓ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకత్వం గా పెద్ద ఎత్తున ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏలూరు జిల్లా నాయకులు సిద్దు, టౌన్ నాయకులు భాష, అజయ్, అఫరాన్, నాయకులు పాల్గొన్నారు.


## లోటు బడ్జెట్ ఉన్నా అభివృద్ధి-సంక్షేమానికి నిధుల కొరతలేదు



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి రూ. 7.67 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఈదర, శోభనాపురం గ్రామాల్లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు, చిన్న ఆగిరిపల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం, చొప్పరమెట్ల మరియు ఈదులుగూడెం గ్రామాల్లో బీటీ రోడ్ల శంకుస్థాపనలు చేపట్టారు. ప్రజలతో మమేకమవుతూ గ్రామాల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల హామీలను అమలు చేస్తూ పింఛన్ల పెంపు, ఇన్పుట్ సబ్సిడీ పెంపు, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ వంటి చర్యలు చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ పి ఎన్ వి ప్రసాద్ , ఎండిఓ అబ్దుల్ సలాం, పి ఆర్ ఏ ఈ వాసు దేవరావు, ఏపీవో ఖాజావలి, ఏపి ఎం దయాల రాజశేఖర్, ఈఎన్ఏ సందీప్, నక్కన భోయి న్ వేణు, , ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐలో యూనివర్సిటీ సంబరాలు



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ విద్యాసంస్థలకు యూజీసీ, న్యూ ఢిల్లీ డీమ్డ్ టు బి యూనివర్సిటీ హోదా కల్పించడంతో సంస్థలో సంబరాలు జరిగాయి. ఈ విషయాన్ని ఛైర్మన్ డా. ఆర్. వెంకట్రావు తెలిపారు. 2007లో ఎన్ఆర్ఐ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, 2008లో ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపించి, 2018లో అటానమస్ హోదా పొందిన ఈ సంస్థలు నాక్ 'ఏ' గ్రేడ్, ఎన్బిఏ టియర్-1 అక్రిడేషన్లతో అభివృద్ధి సాధించి 2026లో డీమ్డ్ యూనివర్సిటీ హోదా పొందినట్లు చెప్పారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి డా. ఆర్‌వీఆర్ ఎన్ఆర్ఐటీ డీమ్డ్ యూనివర్సిటీగా బీటెక్, ఎంటెక్, బీఫార్మసీ, ఎంబీఏ కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభమవుతాయని సీఈఓ ఎం. తేజ్ సాయి తెలిపారు. ఈ హోదాకు సంబంధించిన ఉత్తర్వులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఛైర్మన్ స్వీకరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నత విద్య, రీసెర్చ్, ఉపాధి ఆధారిత విద్యపై దృష్టి సారిస్తామని అకడమిక్ డైరెక్టర్ గుత్తా సాంబశివరావు తెలిపారు. త్వరలో ఎంట్రన్స్ పరీక్షలు, కోర్సుల వివరాలు, స్కాలర్షిప్‌లపై పూర్తి సమాచారం ప్రకటిస్తామని ప్రిన్సిపాల్ సి. నాగభాస్కర్ చెప్పారు.

## జిల్లావ్యాప్తంగా అన్ని డిపోల నుంచి భద్రాచలం రాముల వారి కళ్యాణానికి బస్సు సౌకర్యం.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏలూరు జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి సందర్భంగా సీతా,రాములు వారి కళ్యాణం నిమిత్తం ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల నుండి ప్రత్యేక బస్సులు నడపబడుచున్నవి. ఈ బస్సులు 26వ తేదీ ఉదయం నుండి రాత్రి వరకు భద్రాచలం వైపు తిరిగి 27వ తేదీ కల్యాణం అనంతరం భద్రాచలం నుండి ఆయా డిపోలకు చేరుకుంటాయి. ఏలూరు డిపో నుండి 20బస్సులు,జంగారెడ్డిగూడెం నుండి 14బస్సులు,నూజివీడు నుండి 6బస్సులు నడపబడుచున్నవి. ఏడాదికి ఒకసారి ఘనంగా జరిగే సీతారాముల కల్యాణానికి ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి క్షేమంగా గమ్యాలు చేరాలని రద్దీని బట్టి బస్సుల సంఖ్య పెంచుతామని ఏలూరు జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎస్.కె.షబ్నం తెలియజేశారు.

## దేవాలయాలు భక్తులతో కళకళలాడాలి: మంత్రి సారథి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం సీతారామపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ కోదండ రామాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట, విగ్రహ పునఃప్రతిష్ఠ మరియు శ్రీఅభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శిలా విగ్రహాల వాయు ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రికి వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు సక్రమంగా నిర్వహిస్తూ భక్తులకు సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఆలయాలు సంస్కృతి సంప్రదాయాల ప్రతీకలని, భక్తులకు సులభ దర్శనాలు కల్పించడం ద్వారా మంచి పేరు వస్తుందని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం ఆర్డీవోగా భాగ్యవతి. మున్సిపల్ ప్రత్యేక అధికారిగానూ బాధ్యతలు స్వీకారం.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం ఆర్డీవో, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారులుగా పి.భాగ్యవతి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆర్డీవో కార్యాలయంలో బుధవారం కాంపిటెంట్ అథారిటీ మరియు ల్యాండ్ ఏక్విషన్ ఆఫీసర్, ఓఎన్జీసి రాజమహేంద్రవరం అధికారిణిగా కొనసాగుతున్న పి భాగ్యవతి. రామచంద్రపురం పుల్ ఎడిషనల్ రెవెన్యూ డివిజనల్ అధికారిగాను (ఎఫ్ఎసి), రామచంద్రపురం మున్సిపాలిటీ, ప్రత్యేక అదికారిగాను రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భాగ్యవతిని సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులతో పాటు మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు స్వాగతం పలికి ఆహ్వానించారు.

# జర్నలిస్టులకు అధికారులు ప్రశంసలు

- ప్రజాప్రతినిధులు అభినందనలు.
- చట్టబద్ధతకే గుర్తింపు: తాహసిల్దార్ ఠాగూర్.
- ప్రజా సమస్యలు చేరవేయడంలో జర్నలిజందే కీలకపాత్ర : ఎంపిడివో



ప్రజా భూమి ప్రతినిధి-కాజులూరు

యూనియన్ ప్రారంభంలోనే సామాజిక బాధ్యతగా సేవలో కాజులూరు మండలంలో వర్కింగ్ జర్నలిస్టులు పదవతరగతి విద్యార్థులకు రవాణా సౌకర్యానికి దాత సహకారంతో తగిన ఏర్పాట్లు చేసినందు ఆయా గ్రామాల ప్రజలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం వారు అనుసరించిన సేవా దృక్పథానికి అధికారుల తో పాటు ప్రజాప్రతినిధుల నుండి ప్రశంసలు లభించాయి. దీంతో కాజులూరు మండల వర్కింగ్ జర్నలిస్టులు సామాజిక సేవలో తమ తొలి ప్రయత్నంలోనే తాము తలపెట్టిన సంకల్పాని ప్రజల మన్ననలు పొందారు. ఈమేరకు కాజులూరు తాహసిల్దార్ జి. రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో జె. రాంబాబు, వెలుగు ఏపీఎం రాము, మండల విద్యాశాఖ అధికారులు డేవిడ్, జాన్ లను మండల వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ బృందం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ ఠాగూర్ మాట్లాడుతూ చట్టబద్ధత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పాటు మండలంలో శుభపరిణామం గా భావించి ఐక్యతతో మెలగాలని సూచించి అభినందించారు. జర్నలిస్టులు నిబద్ధతతో వాస్తవాలను ప్రజలకు చేరవేసే విధంగా రాజకీయలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. సమాజంలో "జర్నలిజం అనేది నాలుగో స్థంభం"గా విశేష ప్రాముఖ్యత కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. వార్తలను కచ్చితత్వంతో అందించడం ఎంతో బాధ్యతాయుతమైన పని అని జర్నలిజం కత్తి మీద సాము లాంటిదని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో జె. రాంబాబు పాత్రికేయులను అభినందిస్తూ, జర్నలిస్టులు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా కీలక పాత్ర పోషించే సామాజిక బాధ్యత గల ప్రతినిధులని ఆ బాధ్యతలను ప్రలోభాలకు గురి కాకుండా కచ్చితత్వంతో నెరవేర్చాలని సూచించారు. సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని ప్రజలకు చేరవేయడంలో మీ కృషి అభినందనీయమని, నూతనంగా ఏర్పాటైన అసోసియేషన్ కు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఎంపిడివో హామీ ఇచ్చారు. వెలుగు ఏపీఎం రాము కూడా జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంఈఓలు డేవిడ్ , జాన్ లు యూనియన్ బృంద సభ్యులను అభినందించారు. మండలంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో రవాణా సౌకర్యం కల్పించడంలో చూపిన చొరవను తాము మునుపెన్నడూ చూడలేదని ఈ విషయంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసినట్లు వీరు తెలియజేశారు. జనసేన యువనేత , (డిఎన్ఎఫ్) దేగల నాగేంద్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేగల నాగేంద్ర సహకారంతో ఆటో సౌకర్యం ఏర్పాటు చేయడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని ఈసంధర్భంగా ఎంఈఓలు డేవిడ్ , జాన్ లు ప్రశంసించారు. ఇదే సందర్భంగా మండల కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరైన జెడ్పీటీసీ, ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వెలుగు యానిమేటర్లు తదితరులు కూడా పాత్రికేయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో (రి.నెం:101/2026) గౌరవ అధ్యక్షులు దేవ్ మహేశ్వరరావు, గవర్నింగ్ బాడీ సభ్యులు రెహమాన్, కేసన గంగరాజు,అధ్యక్షులు వీరవల్లి గణపతి, ప్రధాన కార్యదర్శి దడాల ఏడుకొండలు, వైస్ ప్రెసిడెంట్ అనుసూరి శ్రీనివాస్, ట్రెజరర్ కేసన గంగరాజు, జాయింట్ సెక్రెటరీ తోట శివకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు అత్తిలి వెంకటరమణ, పోతుల సత్యకిషోర్, అదేవిదంగా పి.చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాము వద్ద నిరంతర పర్యవేక్షణ

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి.



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఈవీఎం, వీవీప్యాట్ల గోదాముకు పకడ్బందీ భద్రత కల్పించడం జరిగినప్పటికి నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధి కారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అదేశించారు. బుధవారం స్థానిక ఎయిమ్స్ కళాశాల మూడో అంతస్తు నందు భద్రపరిచిన ఈవీఎం వివి ప్యాట్ గోదాములను ఆమె భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా రెవెన్యూ పోలీస్ అగ్నిమాపక భద్రతా సిబ్బంది రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక విద్యుత్ పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ మూడు నెలలకు ఒక సారి (త్రైమాసిక) తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వ హిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులకు సూచిం చారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం మూడు నెలల తనిఖీల్లో భాగంగా ఈవీఎం భద్రపరిచిన గోడౌన్ భద్రతకు తీసుకుంటున్న చర్యలను ఆమె పరిశీలించారు. అదేవిధంగా సీసీ కెమెరాలు వ్యవస్థను ఫైర్ సేఫ్టీ 24 గంటలు భద్రత ఏర్పాట్లను జెసి స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు ఈవీఎం భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని భద్రత నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆమె స్పష్టం చేశారు. ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున వడ్డీ నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ తరపున డి రమణ కుమార్ ఉప తాహసిల్దార్ శివరాజ్ సిబ్బంది బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# సి ఆర్ రెడ్డి కాలేజీలో మెగా జాబ్ ఫెయిర్

## 291 మందిలో, 225 అర్హత



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

సర్ సి ఆర్ రెడ్డి కళాశాల నందు కెరీర్ గైడెన్స్ ప్లేస్మెంట్ సెల్, ఓ.టి.పి టెక్నాలజీస్, అమరావతి సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో 2025-26 డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుచున్న విద్యార్థులకు "మెగా జాబ్ ఫెయిర్ 2026" నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ ఫెయిర్ టాటా ఎలక్ట్రానిక్స్, టాటా టోయో రేడియేటర్స్, డైకిన్, బ్లూస్టార్, అపోలో టైర్స్, పహాపూర్ ప్యాకింగ్ కవర్స్, బ్రైట్ గ్రిడ్ సోలార్ మేనేజ్మెంట్ కంపెనీ, షండియర్ ఎలక్ట్రానిక్స్, ఎన్.యస్.కె. స్ప్రింగ్ ఇండియా, ఓ.టి.పి టెక్నాలజీస్, కాసా గ్రాండీ, టి.వి.ఎస్. ఆటో మొబైల్స్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. కార్యక్రమంలో మొదటగా ఏర్పాటు చేసిన ప్రిప్లేస్మెంట్ టాక్ లో కళాశాల ప్రధానాచార్యులు డా. ఎం. వి. చక్రధరరావు మాట్లాడుతూ అభ్యర్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇదే సరైన సమయమని, అలాగే భవిష్యత్తులో వివిధ ఇంటర్వ్యూలను ఎదుర్కొవడానికి ఇది ఒక భూమికగా ఏర్పడుతుందని తెలియజేస్తూ, గరిష్ట స్థాయిలో నియామక పత్రాలను అందుకొని మీ తల్లిదండ్రుల, కళాశాల అభిమతాన్ని నెరవేర్చి మీకు ఇష్టమైన రంగములలో స్థిరపడాలని ఆకాంక్షించి శుభాభినందనలు తెలియచేశారు. కళాశాల కరస్పాండెంట్ డా.కె.ఎస్. విష్ణుమోహన్ మాట్లాడుతూ ఇంతటి ప్రతిష్టాత్మమైన కంపెనీలను కళాశాలకు ఆహ్వానించడంతో పాటు కళాశాల విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు తగిన ప్రొత్సాహాన్ని అందించడమే యాజమాన్యం యొక్క ప్రధాన సంకల్పమని తెలియచేస్తూ విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి డ్రైవ్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థినీ విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. ఐ. క్యూ.ఏ.సి కో-ఆర్డినేటర్ డా.జి.రాము మాట్లాడుతూ విద్యార్థులు స్ఫూర్తిదాయకతను అలవర్చుకొని జీవితంలో స్థిరపడాలని కోరారు. ఈ జాబ్ ఫెయిర్కు విచ్చేసిన ఓ.టి.పి టెక్నాలజీస్ మరియు అమరావతి సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ హెచ్.ఆర్ మెనేజర్లు కంపెనీలకు సంబంధిచిన నిబంధనలు, జీతభత్యాలు, పనిచేయవలసిన ప్రదేశాలు, కావలసిన నైపుణ్యాలను అభ్యర్థులకు సవివరంగా తెలియచేస్తూ, ఈ జాబ్ ఫెయిర్కు కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుచున్న అన్ని కోర్సుల విద్యార్థినీ విద్యార్థులు అర్హులైనని వెల్లడించారు. సర్ సి ఆర్ రెడ్డి అటానమస్ కళాశాలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు మొత్తం 291 పాల్గొనగా వీరిలో 225 మంది ఉద్యోగ అర్హత సాధించారు. అర్హత సాధించిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను కంపెనీ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ (యు.జి) డా.ఎస్.ఎస్.కె. చైతన్య, కళాశాల ఇంటర్న్షిప్ కో-ఆర్డినేటర్ శ్రీ పి.విజయ్ కుమార్ మరియు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

వడ్డీగూడెం గ్రామ పరిధిలోని బీసీ కాలనీలో ప్రస్తుతం ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం సరిపోకనో లేదా ఇతర సాంకేతిక కారణాల వల్లనో గానీ, నెలకు రెండు మూడు సార్లు ఏదో ఒక రిపేర్ వచ్చి పాడవుతోందని, దీనివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ, కనుక విద్యుత్ సిబ్బంది మా బీసీ కాలనీలో కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు. ట్రాన్స్ఫార్మర్ పాడైన ప్రతిసారీ మరమ్మత్తులు జరగడానికి రెండు మూడు రోజులు సమయం పడుతోందనీ, దీనివల్ల కాలనీ అంతా చీకటిలో ఉండాల్సి వస్తోందనీ, పరీక్షల సమయంలో విద్యుత్ లేకపోవడంతో విద్యార్థులు చదువుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారనీ, ఉక్కపోత మరియు దోమల వల్ల రాత్రి సమయాల్లో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారనీ బీసీ కాలనీ వాసులు వాపోతున్నారు. ఈ సమస్యపై స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినప్పటికీ, తాత్కాలిక మరమ్మత్తులు మాత్రమే జరుగుతున్నాయి తప్ప శాశ్వత పరిష్కారం లభించడం లేదనీ, దయచేసి మీరు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, మా కాలనీకి కొత్త ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేయాలని లేదా ఉన్న ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచి మాకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పోడు భూములపై గిరిజనులకు హక్కు కల్పించాలి

## సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

గిరిజన చట్టాలకు అనుగుణంగా పోడు భూముల్లో సాగు చేస్తున్న గిరిజనులకు హక్కులు కల్పించి, పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ గిరిజన సమీకృత అభివృద్ధి ఏపీఓ పి జగన్నాథరావుకు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెడ్డికోపల్లి, మెట్టగూడెం, పద్దంవారిగూడెం, నందాపురం, లక్ష్మదుగూడెం, కంద్రికగూడెం, టి కట్టుపల్లి, నిమ్మలగూడెం, తూర్పు రేగులగుంట, గురుగుమిల్లి, సీతప్పగూడెం, బుద్ధులవారిగూడెం గ్రామాల్లో అనేకమంది గిరిజనులు గత 35 సంవత్సరాలుగా పోడు భూములపై ఆధారపడి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారనివారన్నారు. ఆ భూములపై ఏళ్ల తరబడి జీవిస్తున్న గిరిజనులకు భూ హక్కు పత్రాలు మంజూరు చేసి రెవిన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేయాలని వేడుకుంటున్న అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాలయాలు, గిరిజన చట్టాలు ఉన్నప్పటికీ అధికారులు వాటిని తుంగలో తొక్కుతూ గిరిజనులను గాలికి వదిలేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఏజెన్సీలోని చట్టాలకు అనుగుణంగా అధికారులు స్పందించి చిత్తశుద్ధితో గిరిజనుల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. పోడు భూముల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి గిరిజనులకి పోడు భూముల పట్టాలు మంజూరు చేసి రెవిన్యూ రికార్డుల్లో వారిని చార్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి సిపిఐ సహాయ కార్యదర్శులు బేతి కిషోర్, కొప్పుల నాగరాజు, తెల్లం మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్కు దత్తపుత్రుడు..

- ఎవరైనా అయినా సరే కమిషన్ ఇస్తే చాలు..
- పని ఎలా ఉన్నా అవ్వకపోయినా బిల్లు మాత్రం పక్క అవుతుంది..
- మండలంలో ఏ పనైనా ఒకే గుత్తేదారుడు ఒక్కమగాడు..




ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలో గత ప్రభుత్వ హయాంలో నేటి ప్రభుత్వం హయాంలో ఒకే ఒక గుత్తేదారుడు (కాంట్రాక్టర్) మండల పరిషత్ లో చిన్న పనైనా పెద్దపనైన ఆ గుత్తేదారి చేతుల మీదుగానే ఆ పని నడుస్తుంది అధికారి ఎవరైనా ప్రభుత్వం ఏదైనా అతను చెప్పిందే శాసనం ఆయన చేసింది పని ఆ పని ఎలా ఉన్నా పని అవ్వకపోయినా బిల్లు మాత్రం ఆ గుత్తేదారికి అవుతుంది ఎలా అవుతుంది? ఎవరెవరికి ఎంత ఎంత వెల్లుతుంది అనేది తెలియడం లేదు పనులు మాత్రం అరకొరగా అవుతున్నాయి మండలంలో సీసీ రోడ్లు నిర్మాణం గ్రావెల్ పోయటం బోర్లు వేయించడం బోర్లు చుట్టూ రోలింగ్ సిమెంట్ వర్క్ చేయించడం బాత్రూములు నిర్మించడం మండల పరిషత్ కి సంబంధించినవి అలాగే ఐటీడీఏ కి సంబంధించినవి ఏ పనైనా ఆ ఒక్క గుత్తేదారి చేతుల మీదగా నడుస్తాయి, పని ఎలా ఉన్నా దాని పై ఆ గుత్తేదారికి ఎవరైనా అడుగుదామని శార్వాణి (ఫోన్) ద్వారా ప్రయత్నిద్దాం అనుకున్న అతను అందుబాటులో ఉండడు అతనికి సహాయక గుత్తేదారులు మాత్రం కనిపిస్తూ ఉంటారు అతను ఎలా ఉంటాడు ఎక్కడ ఉంటాడో కూడా తెలియదు అతని పేరు మాత్రమే తెలుసు అతను మనుషులకు కనబడకుండానే పనులన్నీ అరె కోరగా పనులు చేసి బిల్లులు చేసుకుంటున్నాడు.

## ముగ్గురు బాధితులకు మంత్రి సుభాష్ రూ. 25 వేల ఆర్థిక సహాయం

-అనారోగ్య, ప్రమాద బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి.



ప్రజాభూమి ప్రతినిధి-కె .గంగవరం.

రామచంద్రపురం నియోజకవర్గంలో అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న ముగ్గురు వ్యక్తులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 25,వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి పరామర్శించారు. బాధితులకు ధైర్యం చెప్పి సామాజిక బాధ్యతగా తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని మంత్రి ఈసందర్భంగా హామీ ఇచ్చారు. కె గంగవరం మండలం బాలాంత్రం గ్రామానికి చెందిన కోట వెంకటేశ్వరరావుకు వైద్యులు ఆపరేషన్ చేసి కాలు తొలగించిన విషయం తెలుసుకున్న మంత్రి ఆయనను పరామర్శించి రూ. 15, వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామానికి చెందిన దార్ల విజయ్ ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడిపోవడంతో గాయపడగా ఆయనకు రూ. 5, వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే రైతు సూర్యనారాయణకు చేతికి ఆపరేషన్ జరగడంతో మందులు , వైద్య ఖర్చుల నిమిత్తం మరో రూ. 5, వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ విధంగా ముగ్గురికి మొత్తం రూ. 25, వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి సీనియర్ నాయకులు మల్లిపూడి బుజ్జి, మల్లిపూడి మోహన్ రావు, గ్రామ టిడిపి అధ్యక్షులు మల్లిపూడి సూర్యచంద్రరావు, కార్యదర్శి బొమ్ము వెంకట్రావు, తోలేటి కృష్ణ, ఈరెళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 47 లక్షలతో రామచంద్రపురం మున్సిపాలిటీకి నూతన జెసిబి

-జెసిబి ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో రూ. 47 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన నూతన జెసిబి వాహనాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణల తొలగింపు, డ్రైనేజ్ శుభ్రపరిచే పనులు, ఇతర శానిటేషన్ పనులకు ఈ జెసిబి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మున్సిపల్ కార్యాలయం సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ జెసిబి కొనుగోలు చేసినట్లు మున్సిపాలిటీ డీఈ శ్రీకాంత్ మంత్రికి వివరించారు. ఇప్పటి వరకూ జెసిబి లేక అద్దె ప్రాతిపదికన తెచ్చుకునేవాళ్లమని, ప్రస్తుతం మున్సిపాలిటీకి సొంతంగా జెసిబి ఉండటం వల్ల ఖర్చులు తగ్గి మున్సిపాలిటీ నిధులకు ఆదా కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, రానున్న పుష్కరాల సందర్భంగా మరో రూ. 120 కోట్లు మంజూరు అవుతాయని వెల్లడించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం మరియు పట్టణ అభివృద్ధి పనులకు ఈ జెసిబి ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, గరికపాటి సూర్యనారాయణ, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, కడియాల రాఘవన్, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, మేడిశెట్టి సూర్యనారాయణ, దిగుమర్తి వీరబాబు, జాస్తి విజయలక్ష్మి,మాజీ కౌన్సిలర్ కేతా సుజాత, దోమ్మలపాటి విజయలక్ష్మి, మున్సిపల్ ఏఈలు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ భరోసా హెల్త్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

యాస్.యానం గ్రామ ప్రజల ఆరోగ్యానికి 'వేదాంత-కిమ్స్' భరోసా - ఉచిత హెల్త్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. ఉప్పలగుప్తం మండలం ఎస్.యానం,వైద్యం కోసం పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో సేవా సంస్థల సహకారంతో అందిస్తున్న ఈ ఉచిత హెల్త్ కార్డులను యాస్. యానాం గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అమలా పురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు కోరారు. బుధవారం ఉప్పలగుప్తం మండలం ఎస్.యానం గ్రామంలో వేదాంత సంస్థ వారి ఆర్థిక సహాయంతో, కిమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్.యానం గ్రామ ప్రజలకు మాత్రమే ప్రత్యేకంగా కేటాయించిన 'ఆయువు భరోసా' ఉచిత హెల్త్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైద్యం కోసం పేద కుటుంబాలు అప్పుల పాలు కాకూడదనే ఉన్నతమైన ఆశయంతో ఈ ఉచిత హెల్త్ కార్డులను అందిస్తున్నామని, వీటి ద్వారా కార్పొరేట్ స్థాయి చికిత్సను పేదలు సైతం ఉచితంగా పొందవచ్చని పేర్కొన్నారు. యాస్.యానం గ్రామ స్తుల ఆరోగ్య సంరక్షణ కోసం వేదాంత మరియు కిమ్స్ సంస్థలు ముందు కు రావడం అభినందనీ యమని, ఈ కార్డుల ద్వారా అత్యున్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ వైద్యాన్ని గ్రామ ప్రజలు ఉచితంగా పొందవచ్చని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి పేదవాడి ఆరోగ్యానికి పూర్తి రక్షణ కల్పిస్తున్నారని, గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ ముందస్తు ఆరోగ్య పరీక్షల ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేదాంత సంస్థ ప్రతినిధులు, కిమ్స్ ఆసుపత్రి వైద్య బృందం, ఎస్.యానం గ్రామ ప్రజాప్రతినిధులు మరియు మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఈ వి ఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవిఎం గోదాము ను పరిశీలించాల్సిన నేపథ్యంలో బుధవారం ఉదయం స్థానిక పాత ఆర్ డి ఓ కార్యాలయం ఆవరణంలో జిల్లాకు సంబంధించిన ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 24ఇ7 ప్రతిష్టమైనభద్రత ఉంటుందని ఎటువంటి అపోహాలు వద్దని రాజకీయ నాయకులకు తెలిపారు. అనంతరం అశీదరిసమక్షంలో ఆయా ఈవీఎం గోదాము గదుల తలుపులకు వేసిన సీళ్లను కలెక్టర్ తీయించారు. ఆతర్వాత లోపల భద్రపరిచిన ఈవీఎంయంత్రాలతో పాటు గదుల్లో ఉన్న వి.వి. ప్యాట్స్ ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించినవస్తుసామాగ్రిని భద్రత చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ గోదాముల వద్ద ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వేసవి కాలంలో పలు జాగ్రత్తలు చేపట్టాలని మరియు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యుత్ సరఫరా , పోలీసు భద్రత ఇతరత్రా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ఈవీఎంల ను భద్రపరిచిన తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి తనిఖీ ముగింపులో సంబంధిత గోదాం గదుల తలుపులకు మరో మారు తాళం వేయించి సీళ్ళు వేసే ప్రక్రియ ముగిసేవరకు ఉండి చివరిగా పర్యవేక్షణ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలోల, ఈశ్వర ప్రసాద్ ( బిజెపి తరపున) ఇమాం వలి (ఐ ఎన్ సి) బాల రంగయ్య (సిపిఎం) శ్రీనివాసులు (వైయస్సార్సీపి) కలెక్టరేట్ కోఆర్డినేషన్ తాసిల్దారు యోగేశ్వరి దేవి, ఇంచార్జ్ తాసిల్దార్ రాజా, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్లు కనకరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యువతేజ తదితరులు పాల్గొన్నారు.





## న్యాయవాదుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

### -అధ్యక్షులుగా కాలవ సుదర్శన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం న్యాయవాదుల సంఘం ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల అధికారి నాగరాజ రెడ్డి నేతృత్వంలో సీనియర్ న్యాయవాదులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాలవ సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా గోపాల్, రత్నమ్మ, మురళి, రత్న కుమార్, సంయుక్త కార్యదర్శులుగా ఉదయసింహారెడ్డి, రవిచంద్ర, రకీబ్, నౌరిన్ తాజ్, కోశాధికారిగా సంతోషి కుమారి, సహాయ కోశాధికారిగా వెంకటేష్, గ్రంథాలయ అధికారిగా అబ్దుల్ రహీం, సహా గ్రంథాలయాధికారులుగా సందీప్, చంద్రశేఖర్ రెడ్డి లతోపాటు 20 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా హైకోర్టు న్యాయవాది అశ్వత్ నారాయణ, ఏపీపీ గోపాలకృష్ణ, ఏజిపి రామచంద్రప్పలను ఎన్నుకున్నారు. దీనికి తోడు ఐదుగురు సభ్యులను సాంస్కృతిక, క్రీడల విభాగానికి, ముగ్గురిని మీడియా కోఆర్డినేటర్లుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు నూతన అధ్యక్ష కార్యదర్శులు తదితర సభ్యులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాలవ సుదర్శన్ మాట్లాడుతూ, అందరి సహకారంతో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికి ప్రాధాన్యత ఉంటుంది తెలుగు యువత అధ్యక్షుడు

ప్రజాభూమి ఎన్ పి కుంట



తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికి ప్రాధాన్యత ఉంటుందని మండల తెలుగు యువత అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్ తెలిపారు. పార్టీ ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేసినందుకు రాష్ట్ర పార్టీ గుర్తించి మంత్రి నారా లోకేష్ ప్రశంసా పత్రం సైకిల్ స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ద్వారా బహుకరించడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు తెలుగుదేశం పార్టీ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందేలా తన వంతు సహాయం చేసి ప్రజలకు తెలుగుదేశం పార్టీ చేరువయ్యేలా కృషి చేస్తున్నాను అని ఆయన తెలిపారు

## 29న ఘనంగా ఆవిర్భావ వేడుకలు

### -ఆర్డీటిని నిర్వీర్యం చేసిన ఘనత వైసిపిదే

### -బాలయ్య కృషితోనే ఆర్డీటికీ అనుమతులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను ఈ నెల 29వ తేదీ ఘనంగా నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు.ఇ బుధవారం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో టిడిపి నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు డిఈ రమేష్ కుమార్, జెవి అనిల్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప లు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి ఓటమి ఎరుగని కోట హిందూపురం నియోజకవర్గమన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడంతో పాటు పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన నాయకులను ఘనంగా సన్మాన కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. బాలకృష్ణ సారథ్యంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందన్నారు. గత ప్రభుత్వం ఇటువంటి అభివృద్ధి చేయలేదని ఎద్దేవా చేశారు. పారిశ్రామిక రంగంలో భాగంగా విట్టల్ స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. స్టీల్ ప్లాంట్ తో పాటు గూగుల్ సెంటర్ ఇతర పరిశ్రమలు ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయడంతో ఉత్తరాంధ్ర జిల్లాల తలరాతలు మారుతున్నాయన్నారు. ముఖ్యంగా కరువుకు విలువైన అనంతపురం జిల్లాకు ఆశా కిరణం రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ ని గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో పాటు ఆస్తులను సైతం కబ్జా చేయాలని చూశారన్నారు. రుద్రంపేట వద్ద నాలుగు ఎకరాల స్థలాన్ని వైసిపి నేత కబ్జా చేయడానికి ప్రయత్నం చేశారన్నారు. ఇది చాలద అన్నట్లు విదేశీ అనుమతులను రద్దుకు సైతం సిఫార్సు చేసిందన్నారు. అయితే ఆర్డీటిని కాపాడుకోవడంతో పాటు విదేశీ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎంతో కృషి చేశారన్నారు. బాలయ్య కృషితోనే ఆర్డీటికీ విదేశీ అనుమతులు లభించాయన్నారు. దీంతోపాటు బాలకృష్ణ సారథ్యంలో హిందూపురం నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు ఒక్క హిందూపురం పట్టణంలోని సుమారు రూ. 1000 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ ల ద్వారా ఉద్యోగాల భర్తీ చేపడుతున్నదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు శ్రీదేవి, పరిమళ, నెట్టప్ప, ఆర్.ఎం.ఎస్ షఫీవుల్లా, రాము, బేకరీ గంగాధర్, అమర్నాథ్, డైమండ్ బాబా, నాగరాజు, శివకుమార్, అన్వర్ భాష, అభిషేక్, సీనా తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఉచిత న్యాయ సహాయం -సమస్యలు ఉంటే తెలియజేయండి

### -జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్





ఉపకారాగారాల్లో ఉన్న రిమాండ్ ఖైదీలు న్యాయవాదులను ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిమాండ్ ఖైదీలతో ఏఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు, ఎప్పటినుండి కారాగారంలో ఉంటున్నారు, నిందితులు ఉన్నారా నిందితులు ఉన్నారా, న్యాయవాదులు ఉన్నారా, బెయిల్ మంజూరు అయిందా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ఎన్ని రోజులకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు, కారాగార సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారా అన్న విషయాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తప్పులు చేసి కారాగారాలకు వచ్చిన నిందితులకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలా దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలించి అర్హత ఉంటే ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేసి కేసు వాదించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా కారాగారంలో కులవివక్ష ప్రదర్శిస్తుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపకారాగారంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. బెయిల్ మంజూరై జామీనుదారులను ఏర్పాటు చేసుకోలేని రిమాండ్ ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం రిమాండ్ ఖైదీల కోసం సరఫరా చేసిన కూరగాయలు, నిత్యావసరాలు తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే వివిధ విభాగాలను ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగార అధికారి హనుమప్ప, న్యాయవాదులు నవేరా, దివ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలు ఏర్పాటు చేయాలని మంత్రికి విన్నవించిన క్లస్టర్ ఇంచార్జ్

ప్రజాభూమి ఎన్ పి కుంట



రాష్ట్ర మంత్రి లోకేష్‌ను మండల క్లస్టర్ ఇంచార్జ్ దండే రవి క్లస్టర్ ఇన్చార్జిల సమావేశం విజయవాడ కేంద్ర కార్యాలయం నందు జరగగా అక్కడ మంత్రిని కలిసి మండల అభివృద్ధిపై కీలక విన్నపం చేశారు. మండలంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు కృష్ణా జలాలతో మండలంలోని చెరువులు నీటితో నిండిపోయాయని తెలిపారు. ఈ నీటి వనరులు వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నప్పటికీ, ఇటీవల పరిస్థితులు మారాయని చెప్పారు. మండలంలో 1000 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ హబ్ ఏర్పడిందని తెలిపారు వ్యవసాయం లేకపోవడంతో గ్రామాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని చెప్పారు. దీంతో అనేక కుటుంబాలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెల్లడించారు. యువత ఉద్యోగాల కోసం పట్టణాలకు వెళ్లిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో జనాభా తగ్గిపోతున్నదని చెప్పారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మండలంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని దండే రవి విజ్ఞప్తి చేశారు. పరిశ్రమలు వస్తే స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. వలస వెళ్లిన ప్రజలను తిరిగి స్వగ్రామాలకు రప్పించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. అదే విధంగా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. స్థానిక వనరులను వినియోగించే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఉంటే రైతులకు కూడా లాభం చేకూరుతుందని చెప్పారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మండలాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని వివరించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు కూడా అందించాలని సూచించారు. మంత్రి లోకేష్ ఈ అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. మండల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలిపారు. మొత్తంగా మండలంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని దండే రవి ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ప్రజలు తిరిగి తమ గ్రామాలకు చేరుకునే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ విన్నపం మండల అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని స్థానికులు భావిస్తున్నారు. ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసిన ఎస్కేయూ రెక్టార్ వెంకట నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి అనంతపురం (గుంతకల్లు)



2025 -2026 విద్యా సంవత్సరానికి సంబంధించి స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను బుధవారం కళాశాలలో శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం రెక్టార్ వెంకట నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్ సురేష్ బాబు, అధ్యాపకుల బృందంతో కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ రెక్టార్ వెంకట నాయుడు మాట్లాడుతూ పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు అందజేశారు. సెమిస్టర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినందుకు కళాశాలను అభినందించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధనలో కష్టపడి చదివితే విజయం సాధించగలుగుతారన్నారు. ఉన్నత విలువలతో కష్టపడి చదివి మంచి స్థాయికి ఎదగాలని, భవిష్యత్తుకు ఆసరాగా నిలిచే ప్రతిభావంతులుగా నిలవాలని ఆయన విద్యార్థులను కోరారు.. చక్కని గ్రేడ్ పాయింట్స్ సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు అభినందించారు. కళాశాల టాపర్లుగా ప్రథమ సెమిస్టర్ లో ప్రథమ సంవత్సరం బయోటెక్నాలజీ విద్యార్థి డి తేజస్విని 9.23 జీపీఏ తో, ద్వితీయ సంవత్సరం బయోటెక్నాలజీ విద్యార్థి థర్డ్ సెమిస్టర్ లో ఎస్ అఫ్రీన్ 9.03 జీపీఏతో కళాశాల టాపర్లుగా నిలిచారు అన్నారు. తరువాత మొదటి సెమిస్టర్ లో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులుకె. హరిణి, ఎం.భవాని థర్డ్ సెమిస్టర్ లో, బీసీఏ విద్యార్థిని మోబిన్ తాజ్ బయోటెక్నాలజీ విద్యార్థి జీ. ప్రియాంక రెండవ, మూడో స్థాయిలో నిలిచారన్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం అభినందించింది. పరీక్షా ఫలితాలను కళాశాల వెబ్ సైట్లో చూసుకోవచ్చు అన్నారు. కళాశాల అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఖాజావలి, కే. రాకేష్, అధ్యాపకులు టి. వెంకటరమణ, బసెట్టి క్రిష్ణయ్య, డాక్టర్ అమీర్, తిలక్, శివ, నాగర్జున, వంశీ, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి

### -సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ

### -రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా

### -అన్ని విధాలా అండగా ఉంటామని కమిషనర్ హామీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పురపాలక సంఘంలోని నీటి సరఫరా విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు రమేష్ బుధవారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వెంటనే మృతుడి కుటుంబానికి రూ. 5 లక్షలు నష్టపరిహారం ప్రకటించి వ్యక్తిగత కార్యదర్శుల చేతుల మీదుగా తక్షణ సహాయం కింద రూ. 50,000 అందించారు. వివరాల మేరకు పురపాలక సంఘ పరిధిలోని మోతుకపల్లి సంపులో హెచ్.డి.పి మ. పైపులైవ్ లీకేజీ ఉన్న కారణంగా రమేష్ తో పాటు కార్మికులు మారుతి, సంపత్, మంజు, అంజి కలిసి మరమ్మత్తులు చేస్తున్నారు. పైప్ లైన్ జాయింట్ వేయడానికి కోసం హీటర్ పక్కనే పెట్టారు. ఈ నేపథ్యంలో ఆకస్మాత్తుగా విద్యుదాఘాతం సంభవించింది. వెంటనే తోటి కార్మికులు సమాచారాన్ని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు వివరించి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో భార్యతో పాటు బంధువులు మృతదేహంపై పడి రోదిస్తున్న సంఘటనలు ప్రతి ఒక్కరిని కలచివేశాయి. వెంటనే మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున, బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ తోపాటు మున్సిపల్ ఇంజనీర్లు, తోటి కార్మికులు ప్రభుత్వాసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతునికి భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సంపాదించే పెద్ద దిక్కును కుటుంబం కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. ప్రభుత్వంతోపాటు పురపాలక సంఘం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు.

అన్ని విధాలా అండగా ఉంటాం : విద్యుదాఘాతం తో మృతి చెందిన రమేష్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున భరోసా కల్పించారు. ఇప్పటికే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగతంగా రూ. 5 లక్షల నష్టపరిహారం ప్రకటించడం జరిగిందన్నారు. దీనికి తోడు మున్సిపల్ కార్యాలయం నుండి రూ. 5 లక్షలు, యాక్సిస్ బ్యాంక్ ఇన్సూ రెన్స్ ద్వారా రూ. 20 లక్షల ప్రమాద బీమా, రూ. 8 లక్షల వరకు పిల్లల చదువులకు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అందిస్తామన్నారు. అదేవిధంగా ఈపీఎఫ్, ఈఎస్ఐ సొమ్ముకు మూడు రెట్లు అదనంగా ఇవ్వడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

## నిరుద్యోగులకు ఊరట కల్పించని జాబ్ క్యాలెండర్

### -హిందూపురంలో ఏఐవైఎఫ్ ధర్నా

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగులకు ఏమాత్రం ఊరట కల్పించడం లేదని ఏఐవైఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో అఖిల భారత యువజన సమైక్య జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కమల్ భాష ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సకల రాజా మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమైన స్థాయికి చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ యువత ఆశలను నెరవేర్చలేకపోయిందని పేర్కొన్నారు. తక్కువ సంఖ్యలో ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం వల్ల యువతలో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు ఆ దిశగా సరైన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. అదే విధంగా ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిస్తామని ఇచ్చిన హామీ కూడా అమలులోకి రాలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం 2.30 లక్షల పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలతో సమగ్ర జాబ్ క్యాలెండర్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ పోస్టులను గుర్తించి వేగవంతంగా భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి తక్షణమే అమలు చేయాలని కోరారు. దీనికి తోడు ప్రతి ఏడాది కనీసం 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసే విధంగా స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జిలాన్ భాషర సహాయ కార్యదర్శి నాగేంద్రబాబు, కిషోర్, అన్వర్, నూర్, బాబు, చలపతి, ఇస్మాయిల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ రివ్యూ మీటింగ్

## స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ - డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె నాగరాజు





ప్రజా భూమి, కడప సిటీ :
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ నాగరాజు చాంబర్ లో అడిషనల్ డైరెక్టర్ ఎం సి హెచ్ స్టేట్ నోడల్ ఆఫీసర్ దా క్టర్.అనిల్,జిల్లా లోని హెల్ ఇ శీడికేటర్స్ పైన జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కు రివ్యూ మీటింగ్ నిర్వ హించారు. హెచ్ వి పి వ్యాక్సిన్పై14సంవత్సరముల బాలికలకు,తల్లిదండ్రులకు అ వగాహన కల్పించి వ్యాక్సిన్ 03 నెలల లోపల పూర్తి చేయ లని, ఎన్ సి డి స్క్రీనింగ్, ఏ బి హెచ్ ఏ ఐ డిలు,చంద్రన్న సంచార చికిత్సలద్వారా అం దిస్తున్న సేవలు పైన, మాతా శిశు సంరక్షణ సేవల గురించి, మాతృ మరణాలు,శిశు మర ణాలపై, పృహ్మా ప్రోగ్రాం గురిం చి, హెచ్ బి ఎన్ సి, కిల్కారి సేవలపై జిల్లా లోని అల్ట్రా సౌండ్ స్కాన్ సెంటర్స్ ను ప్రోగ్రాం ఆఫీసర్లు తరచుగా తనిఖీ చేయాలని, పిసి , పి ఎన్ డి టి చట్టం పైన ప్రజలలో అవగాహన కల్పించాలని ఆ యన తెలియ చేశారు. డాక్టర్ నాగేంద్ర యూనిసెఫ్ కన్సల్టెం ట్ వ్యాధి నిరోధక టీకాల వివ రములు ఎప్పటికప్పుడు యు డబ్ల్యు ఐ ఎన్ పోర్టల్ నందు నమోదు చేయవలెనని,బాలి శీత సంరక్షణ కాలములో ఒక సారైనా బాలింతను, నవజాత శిశువు ను పరీక్ష చేసేటట్లుగా చూడవలయునని ఆయన తె లియజేశారు.జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ కె నా గరాజు మాట్లాడుతూ నీరు,ఆ హారము కలుషితము వలన డయేరియా రావడం జరుగు తుందని,ఎక్కడైనా వాటర్ పై ప్స్ లీకేజీలుగుర్తుస్తున్నట్లయితే వెంటనే విషయమును సంబం ధిత అధికారులకు తెలియ పరచి డయేరియా కేసులు రా కుండా చూడాలని తెలియ చే శారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ టీ.బి, ఎయి డ్స్,లెప్రసి ఆఫీసర్ డాక్టర్.రవి బాబు,జిల్లా ఇంచార్జ్ ఇమ్యూనై జేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ అరిపుల్ల, డీఎస్ఓ దా క్టర్.వెంకట చంద్రారెడ్డి,డాక్టర్ హిరేంద్ర, డి ఎం ఓ మనోరమ, ఎస్.ఓ రమేష్ రెడ్డి,డెమో భా రతి,ఎపిడమాలజిస్టు ఖాజా, హెచ్ ఈ ఓ రమణమ్మ,వై ద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మురుగునీటి సమస్యతో బాధపడుతున్న కాలనీ ప్రజలు



ప్రజాభూమి, వేంపల్లి:
మండలం లోని నందిపల్లె గ్రామంలోని ఎస్టీ కాలనీ రెండవ వీధిలో మురుగునీరు నిల్వ ఉండటం వల్ల కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిమెంట్ రోడ్డులో ఒక చోట మురుగునీరు చేరి నిల్వ ఉండటంతో రోడ్డుపై పాచిపట్టి, పాదాచారులు మరియు వాహనదారులు తరచూ జారి పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ మురుగునీరు నిల్వ ఉండటం వల్ల ప్రమాదాలు మాత్రమే కాకుండా, దోమలు పెరిగి స్థానికులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం సంబంధిత సచివాలయ అధికారులకు, ఎండిఓ అధికారులకు, అలాగే కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్లో పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా స్పందించలేదని వారు తెలిపారు. ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా సమస్య పరిష్కారం కాకపోవడంతో అధికారులపై కాలనీ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఈ నెల 30న వాహనముల గేటు సంబందించిన బహిరంగ వేలము



ప్రజాభూమి,పులివెందుల
ఈ నెల 30వ తేదీ వాహనముల గేటుకు సంబంధించిన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ ఒక ప్రకటన లో తెలియజేశారు. పులివెందుల మున్సిపాలిటీకి 2026–27 సంవత్సరమునకు 01.03.2026 నుండి 31.03. 2027 వరకు నిలుపబడిన వాహనముల గేటు గుత్తకు సంబంధించిన బహిరంగ గేటు గుత్తకు సంబంధించిన బహిరంగ వేలము ఈనెల 30వ తేదీ సోమవారం ఉదయం 11.00 గం.లకు మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కావున ఆసక్తి గల వారు 30వ తేదీ ఉదయం 10.30 గంల లోపు ఈ మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలము లో పాల్గొన దలచిన అభ్యర్థులు పురపాలక సంఘ కార్యాలయం లో రూ 100/- చెల్లించి దరఖాస్తు పొందవలెన్నారు . అలాగే పులివెందుల మున్సిపా లిటీ పేరుతో పది లక్షల రూపాయలు డిడి, సాల్వెన్సీ పత్రం సమర్పించి బహిరంగ వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు కార్యాలయం సమయంలో ఉ. 10.00 గం. ల నుండి సా. 5.00 గం. ల వరకు సంబందిత రెవెన్యూశాఖ నందు రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, ఏ ఐ లను సంప్రదించాలని ఆయన కోరారు.

# పార్లమెంటరీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
కొత్త పార్లమెంట్ భవనంలో పార్లమెంటరీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని బుధవారం ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి సహచర పార్లమెంట్ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ సభ్యులకు అన్ని విధాల అనుకూలంగా ఉండేందుకు ఈ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.

# అచ్చవెల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల మండలంలోని అచ్చవెల్లి గ్రామపంచా యతీలో మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వ ర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ శాఖ నుండి వచ్చే సబ్సిడీల గురించి రైతులకు పంటల యాజమాన్యపు పద్ధతు లను గురించి ఆయన వివరించారు. అదేవిధంగా అనుబంధ శాఖ ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి,మోడల్ మేకర్ యామినిలత లు మహిళా రైతు భాగ్యలక్ష్మి పొలంలో ప్రీ మాన్సూన్ డ్రైసోయింగ్ పద్ధతిలో నవదాన్యాలను విత్తన గుళికలు చేసి ఖాళీ భూమిలో విత్తనం జరిగింది.ఇలా చేయడం వలన తక్కువ వర్షపాతం లో కూడా మొలకెత్తుతాయనీ, మొలకెత్తిన పంట 25–40 రోజుల వరకు నీటి ఏద్దడికి గురి కాకుండా ఉం టుందని,నిస్స సారంగా తయారైన భూములు సారవంతం అవుతాయని వారు తెలిపారు. అన్ని రకాల విత్తనాలు చల్లడం వలన వివిధ పంటల వేర్లు భూమిలో వైవిద్య రకాల సూక్ష్మజీ వులకు ఆశ్రయం కల్పించి పంటలకు ఉపయోగపడే వీటి సంతతిని అభివృద్ధి పరుస్తాయి తద్వారా ప్రధాన పంటలకు కావలసిన స్థూల, సూక్ష్మ పోషకాలను అందుబాటులోకి తీసుకొచ్చి మొక్కల వేరు వ్యవస్థ గ్రహించేటట్లు చేస్తాయి అని ఈ పద్ధతిని ప్రతి రైతు కూడా పాటించాలని ఖాళీగా ఉన్న భూములలో విత్తుకొని ప్రధాన పంటకు మంచి పోషక విలువలలు అందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భార్గవ్ రెడ్డి,ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ జయలత, లక్ష్మి దేవి,ముని లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రజలతో కలిసి అన్న క్యాంటీ న్‌లో భోజనం చేసిన కమిషనర్



ప్రజా భూమి,కడప సిటీ:
కడప నగరపాలక సంస్థ కమి షనర్ రాకేష్ చంద్ర నేడు నగర పాలక సంస్థ పరిధిలోని జెడ్పీ ప్రాంగణంలో నిర్వహి స్తున్న అ న్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్శన లో ఆయన క్యాంటీన్‌లో అంది స్తున్న భోజనాన్ని స్వయంగా తీసుకుని,అక్కడికి వచ్చిన సా మాన్య ప్రజలతో కలిసి భోజన శీ అన్నా క్యాంటీన్లో ప్రజలకు ఇచ్చే భోజనాన్ని ఆయన భు జించారు.ఈ సందర్భంగా ఆ యన ఆహార పదార్థాల నాణ్య త,వంట విధానం,పరిశుభ్రత ప్రమాణాలు, క్యాంటీన్‌లో అ మలు చేస్తున్న నిర్వహణ వ్య వస్థను క్షుణ్ణంగా పరిశీలించా రు.భోజనంలో ఉపయోగిస్తు న్న పదార్థాల తాజాదనం,రు చి,పోషక విలువలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత సి బ్బందినిప్రశ్నించారు.అదేవిధంగా క్యాంటీన్‌కు వచ్చే లబ్ధిదార లతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై వారి అ భిప్రాయాలను తెలుసుకున్నా రు. భోజన ధరలు, వసతులు, క్యూలైన్ నిర్వహణ, తాగునీ టి సదుపాయాలు ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రజల అభి ప్రాయాలను సేకరించారు.

# ఈనెల 30న జరిగే ఆశా వర్కర్ల జిల్లా మహాసభను జయప్రదం చేయండి

## - ఆశా యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మెహరున్నిసా



మదనపల్లె, ప్రజాభూమి:–
30వ తేది సోమవారం మదనపల్లె లో జరిగే ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యం. జయమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. మెహరున్నిసాలు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆశా వర్కర్ల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభ లో గత 3ఏళ్ల పోరాటాలు, అనుభవాలు ఫలితాల మీద చర్చిస్తారని తెలిపారు. ఈ మహాసభ కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి హాజరవుతారని పేర్కొన్నారు. 20 ఏళ్లగా పని చేస్తున్నా ఆశా వర్కర్ల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. సెలవులనేవి లేకుండా పని చేస్తుండడంతో సెలవులు మంజూరు చేయాలని, మానసిక ఇక్కట్లు తొలగించాలని, ఆన్ లైన్ పని భారం తగ్గించి ఆయుప్రమాణం పెంచాలని డిమాండ్ చేశారు. ఆశాల వద్ద ఉన్న పని చేయని సిమ్‌లు, ఫోన్లు వెనక్కి తీసుకుని కొత్త ట్యాబ్ లు ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, లేబర్ కోడ్ రద్దు చేసి కార్మిక చట్టాలను పటిష్ట పరచాలన్నారు. స్కీం వర్కర్ల ను కార్మికులుగా గుర్తించి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆశ వర్కర్లు నియామకాలను ప్రభుత్వమే చేపట్టి, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఏఎన్ఎం, జిఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. 30న జరిగే మహాసభ చర్చలలో అందరూ పాల్గొని మన వాణిని, సమస్యలను ప్రభుత్వానికి వినిపించి వాటిని సాధించుకునే దిశగా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల నాయకురాలు తాజున్నిసా, సీఐటీయూ నాయకులు హరిశర్మ, రామాంజులు పాల్గొన్నారు.

# భూసేకరణ కోసం దౌర్జన్యంగా చేస్తున్న సర్వేని ఆపాలి

## -- వ్య.కా.స రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు



మదనపల్లె, ప్రజాభూమి:–
అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె మండలం, రెడ్డి కోట గ్రామంలో ఎం. ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటు పేరిట, తంబళ్లపల్లె మండల తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేస్తున్న బల వంతపు, దౌర్జన్య భూ సర్వే కార్యక్ర మాన్ని, తక్షణం ఆపించే విధంగా చర్యలు తీసుకోవాలని మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాధిత రైతులతో కలిసి ఆందోళన నిర్వహించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.ఏ.డబ్ల్యు.యూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ, తంబళ్లపల్లె మండలం, రెడ్డి కోట గ్రామంలో, సుమారు 84 మంది రైతులకు గాను, ప్రభుత్వం పేదలకు ఇచ్చిన 46 ఎకరాలు డీకేటి భూమిని, ఎం ఎస్ ఎం ఈ పార్క్ పేరుతో వెనక్కి తీసుకోవాలని, ప్రాథమిక నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయితే రైతులందరూ తమ వ్యతిరేకతను తెలియజేస్తూ వ్యక్తిగత అర్జీలను సబ్ కలెక్టర్ ఇవ్వడం జరిగిందని, అయితే ఈనెల 28 వ తేదీన రైతులు తమ వివరణను ఇవ్వాలని మరో మారు మదనపల్లె సబ్ కలెక్టర్ రైతులకు నోటీసులు అందజేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో తంబళ్లపల్లె తహసిల్దారు శ్రీనివాసులు, సబ్ కలెక్టర్ నిర్ణయాన్ని కాదని, తమ సిబ్బందిని రైతుల భూముల వద్దకు పంపి దురుసుగా, దౌర్జన్యంగా సర్వే చేసే కార్యక్రమాన్ని చేపట్టి రైతులను భయాందోళనలకు గురిచేయడం చేశారని తెలిపారు. కావున తక్షణం ఈనెల 28 వరకు సర్వే కార్యక్రమాన్ని నిలుపుదల చేయించాలని సబ్ కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. మేము చేసిన విజ్ఞప్తి మేరకు చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ మాకు హామీ ఇచ్చారని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజనేయులు, సిఐటియు జిల్లా కోశాధికారి హరేంద్రనాథ్ శర్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మండెం సుధీర్ కుమార్, పెద్ద ఎత్తున బాధిత రైతులు పాల్గొన్నారు.

# వైద్యులు రెఫర్ చేసినా నో అన్న 108 సిబ్బంది



మదనపల్లె, ప్రజాభూమి:–
చావు బతుకుల మధ్య ఉన్న బాధితురాలిని పరీక్షించిన వైద్యులు తిరుపతికి రెఫర్ చేసినా వాల్మీకిపురం 108 సిబ్బంది నిర్వాకంతో ఎలకల మందు తాగిన ఓ మహిళా రోగికి ప్రాణ సంకటంగా మారింది. మదనపల్లి మండలం, అంకిశెట్టిపల్లె పంచాయతీ, పప్పిరెడ్డిపల్లిలో కాపురం ఉంటున్న శ్రీరాములు భార్య లక్ష్మీదేవి బుధవారం కుటుంబ సమస్యలతో ఎలుకలు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని వెంటనే స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్సల అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో ఆమెను తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. బాధితురాలి భర్త శ్రీరాములు వెంటనే 108కు ఫోన్ చేయడంతో వాల్మీకిపురం 108 సిబ్బంది మదనపల్లె జిల్లా ఆస్పత్రికి చేరుకుని రోగి లక్ష్మీదేవి ని పరీక్షించారు. బిపి, షుగర్, సాచిరేషన్ బాగుందని విజయవాడ కు చెందిన 108 ఈఆర్ టి పి డాక్టర్ కు సమాచారం ఇచ్చారు. ఎలకల మందు తాగిన లక్ష్మీదేవి ని తిరుపతి కి తరలించడానికి ఈ ఆర్ టి పి డాక్టర్ అనుమతి ఇవ్వకపోవడంతో వాల్మీకిపురం 108 సిబ్బంది, రోగిని మదనపల్లె జిల్లా ఆస్పత్రిలోనే వదిలేసి తిరిగి వాల్మీకిపురం కు వెళ్ళిపోయారు. డాక్టర్లు రోగిని తిరుపతికి తీసుకెళ్లమంటే 108 సిబ్బంది తీసుకెళ్లకపోవడం ఏంటని రోగి భర్త ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలకల మందు తాగిన తన భార్య పొరపాటున చనిపోతే108 సిబ్బంది, విజయవాడ ఈ ఆర్ టి పి డాక్టర్ బాధ్యులని, వారిపై కేసు పెడతానని కన్నీటి పర్యంతం అయ్యాడు.

# రెండు నెలలుగా పైపులైను లీకేజీ..

## పట్టించుకోని అధికారులు!




ప్రజాభూమి,సిద్దవటం: మండలంలోని మాధవరం–1 పార్వతీపురం గ్రామం రోడ్ నెంబర్ 4లో గత రెండు నెలలుగా తాగునీటి పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతోంది. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయంలో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో, నీరు అందక డబ్బులు పెట్టి క్యాన్లు కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని బుధవారం వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య వివరణ ఇస్తూ.. తాను అనారోగ్యం కారణంగా నెల రోజులు సెలవులో ఉన్నానని తెలిపారు. వెంటనే దెబ్బతిన్న పైపులైన్ ప్రాంతాలను గుర్తించి, నాలుగు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఒంటిమిట్టలో భక్తిప్రపత్తులతో 'హరిద్రా ఘట్టం'

## శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి శుభారంభం





ప్రజాభూమి, ఒంటిమిట్ట: కడప జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రాంభం కాబోతున్న సందర్భంగా బుధవారం బ్రహ్మోత్సవాలకు మరియు అత్యంత కీలకమైన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి శ్రీకారం చుడుతూ ఆలయంలో ముందుగా 'హరిద్రా ఘట్టం' (పసుపు దంచే వేడుక) కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కల్యాణం కోసం జరిగే స్వామివారి కల్యాణోత్సవానికి ముందు పసుపు కొమ్ములను దంచి, ఆ పసుపును సిద్ధం చేయడమే ఈ ఘట్టం ప్రధాన ఉద్దేశ్యం. బుధవారం ఉదయం ఆలయ గర్భాలయంలో పసుపు కొమ్ములు, రోలు, రోకలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులు, ఆలయ పూజారులు, టీటీడీ అధికారులు మరియు శ్రీవారి సేవకులు మంగళ వాయిద్యాల మధ్య భక్తిశ్రద్ధలతో పసుపును దంచారు. ఈ కార్యక్రమంలో సిద్ధం చేసిన పవిత్రమైన పసుపును స్వామివారి స్నపన తిరుమంజనం (అభిషేకం) కోసం మరియు కల్యాణోత్సవంలో పంపిణీ చేసే ముత్యాల తలంబ్రాల తయారీలో ఉపయోగిస్తారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 26న అంకురార్పణ, మార్చి 27న ధ్వజారోహణం నిర్వహించనున్నారు. భక్తులు ఎంతో వేచిచూసే శ్రీ సీతారాముల కల్యాణం ఏప్రిల్ 1వ తేదీ సాయంత్రం 6:30 నుండి 8:30 గంటల మధ్య అంగరంగ వైభవంగా జరగనుంది.

# మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలి

## జనసేన నాయకుడు అతికారి క్రిష్ణ ఆకాంక్ష



ప్రజాభూమి, సిద్దవటం: అగ్రశ్రేణి యువ కథానాయకుడు రామ్ చరణ్ 'పెద్ది' సినిమా చిత్రీకరణ సమయంలో గాయపడటం పట్ల రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కడప నుండి సిద్దవట మండల పరిధి మీదుగా తిరుపతికి వెళుతున్న ఆయన, బుధవారం మండలంలోని మాధవరం–1 గ్రామంలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షూటింగ్ సమయంలో రామ్ చరణ్ గాయపడ్డారని తెలిసి బాధపడ్డానని, ఆయన త్వరగా కోలుకుని తిరిగి ఆరోగ్యంగా షూటింగ్‌లో పాల్గొనాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# 108 నిర్వాకం -చావు బ్రతుకుల మధ్య రోగి

## -బిపి సాచిరేసన్ బాగుందని, రెఫర్ తీసుకెళ్లడానికి నిరాకరించిన 108 సిబ్బంది..

మదనపల్లి, ప్రజాభూమి,అన్నమయ్య జిల్లాలోని వాల్మీకిపురం 108 సిబ్బంది నిర్వాకంతో ఎలకల మందు తాగిన ఓ మహిళా రోగికి ప్రాణ సంకటంగా మారింది. మదనపల్లి మండలం, అంకి శెట్టి పల్లె పంచాయతీ, పప్పిరెడ్డిపల్లిలో కాపురం ఉంటున్న శ్రీరాములు భార్య లక్ష్మీదేవి 30, కుటుంబ సమస్యలతో ఎలుకలు మందు తాగి బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలు అనే వెంటనే స్థానిక జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ప్రధమ చికిత్సల అనంతరం ఆమెను తిరుపతి రుయాకు వెళ్లాలని డాక్టర్లు రిఫర్ చేశారు. బాధితురాలి భర్త శ్రీరాములు వెంటనే 108కు ఫోన్ చేసి తన భార్య ఎలకల మందు తాగింది తిరుపతికి తరలించాలని డాక్టర్ల చెప్పారని 108కు విజ్ఞప్తి చేశారు. వాల్మీకిపురం108 సిబ్బంది వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి వచ్చింది. రోగి లక్ష్మీదేవి ని పరీక్షించిన 108 సిబ్బందికి బిపి, షుగర్, సాచిరేషన్ బాగుందని సిబ్బంది 108 ఓఈ కి సమాచారం ఇచ్చారు. ఓయి ఎలకల మందు తాగిన లక్ష్మీదేవిని తరలించడానికి అనుమతి ఇవ్వకపోవడంతో వాల్మీకిపురం 108 సిబ్బంది, రోగిని మదనపల్లి జిల్లా ఆస్పత్రి అత్యవసర విభాగంలోని వదిలిపెట్టి వాపస్ వెళ్ళిపోయింది. డాక్టర్లు రోగిని తిరుపతికి తీసుకెళ్ల మంటే 108 వాపస్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి వెళ్లిపోయారని రోగి భర్త ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలకల మందు తాగిన తన భార్య పొరపాటున చనిపోతే108 సిబ్బంది, ఓఈ నే బాద్యులని, కేసు పెడతానని కన్నీటి పర్యంతం అయ్యారు.

# జాబ్ మేళాలో ప్రభుత్వ డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

## - 25 మందిలో 21 మందికి ఉద్యోగాలు

ప్రజాభూమి, వేంపల్లె
కడపలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన జాబ్ మేళాలో వేంపల్లి వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కమిట్ స్టాఫింగ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ ఎంపికల్లో కళాశాల నుండి పాల్గొన్న 25 మంది విద్యార్థుల్లో 21 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ టి. అరవింద్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అధ్యాపక సిబ్బంది కూడా విద్యార్థుల విజయం పై హర్షం వ్యక్తం చేశారు.



# వైయస్సార్ ఘాట్ వద్ద అంజలి ఘటించినతలపా దామోదరం రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

వైయస్సార్ కడప జిల్లా,ఇడువులపాయ వద్ద గల వైయస్సార్ ఘాట్ వద్ద పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తో కలిసి అంజలి ఘటించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో మహోన్నతమైనటువంటి స్థానంలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక నాయకుడు వైయస్సార్ అని పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ఆర్ ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుల అపర భగీరథుడిగా,పేద విద్యార్థుల ఆశాకిరణంగా, పేద రోగుల సంజీవనిగా, నిరంతరం పేద ప్రజల కోసమే జీవించినటువంటి ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ని కొనియాడారు. ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల త్యాగస్ఫూర్తిని గౌరవిద్దాం - కానిస్టేబుళ్ల సేవలకు సముచిత గుర్తింపు అవసరం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడే బాధ్యతను భుజాన వేసుకుని నిరంతరం విశ్రాంతి లేకుండా సేవలందిస్తున్న ఏకైక ఉద్యోగం పోలీసు సేవ. ఈ వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నది కానిస్టేబుల్ స్థాయి సిబ్బంది. శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో, ప్రజలకు భద్రతాభరోసా కల్పించడంలో కానిస్టేబుళ్ల పాత్ర అత్యంత కీలకం.రాత్రి, పగలు అనే తేడా లేకుండా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణే లక్ష్యంగా పని చేస్తూ, సమాజానికి ఒక రక్షణ కవచంలా నిలుస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో మొదట స్పందించే వారు కానిస్టేబుళ్లు నుంచి సహాయ ఉప పరిశీలకుల వరకు ఉన్న ఈ స్థాయి సిబ్బందే కావడం గమనార్హం.అయితే, సమాజంలో ఇంకా కొంతమంది పోలీస్ కానిస్టేబుళ్లను తక్కువగా చూడడం బాధాకరం. వారి సేవలు, త్యాగాలు, కష్టాలను గుర్తించి గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత. కుటుంబ సమస్యలు ఉన్నప్పటికీ, తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి విధి నిర్వహణలో అంకితభావంతో ముందుకు సాగుతున్న వీరి సేవలు ప్రశంసనీయమైనవి.పోలీసు సిబ్బందికి సకాలంలో సేవల సంబంధిత లాభాలు, ప్రయాణ భత్యాలు మరియు దినసరి భత్యాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పండగల సమయంలోనూ, అత్యవసర పరిస్థితుల్లోనూ ప్రజల కోసం అహర్నిశలు సేవలు అందిస్తున్న పోలీసుల పట్ల సమాజం కృతజ్ఞతాభావంతో ఉండాలి.ప్రత్యేక పోలీసు అధికారుల రాష్ట్ర కార్యదర్శి ధర్మచందు మాట్లాడుతూ, “పోలీసుల సేవలను గుర్తించి వారికి తగిన గౌరవం ఇవ్వడం సమాజం బాధ్యత. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత దృష్టి సారించాలి” అని కోరారు.

# శ్రీకాళహస్తి ఎమ్మెల్యే శ్రమకు నిదర్శనమే నియోజకవర్గ అభివృద్ధి



ప్రజా భూమి ప్రతినిధి కాపుగున్నే

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పారిశుధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్ సి సి బి) వారి సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధులతో సమకూరిన 3 ఎలక్ట్రిక్ వాహనాలను (ఈవీఎస్) ఈరోజు ప్రారంభించడం జరిగింది. శ్రీకాళహస్తి మండలంలోని కాపుగున్నేరి, చెర్లోపల్లి, తొండమనాడు



గ్రామాలకు ఒక్కొక్కటి చొప్పున (ఒక్కో ఆటో విలువ రూ. 4 లక్షలు) ఈ వాహనాలను కేటాయించాము. తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, మన పల్లెలను మరెంత పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. మన నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములవుతూ, పచ్చని మరియు పరిశుభ్రమైన పరిసరాల కోసం సహకరిస్తున్న సంస్థలను అభినందిస్తున్నాను. రాబోయే రోజుల్లో మరిన్ని గ్రామాలకు ఇటువంటి వసతులు కల్పించి, శ్రీకాళహస్తిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఫ్యాక్టరీ యాజమాన్యం కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# రాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి పాపా నాయుడు పేట.

రాష్ట్రీయ సేవా సమితి (రాస్ ) పాపానాయుడుపేట రాస్ భవనము నందు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది సుమారు 300 మంది మహిళలు సాంప్రదాయక దుస్తులతో అంగరంగ వైభవంగా కోలాటాలు, చెక్కభజనలు, సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ద్వారా నిర్వహించుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి, రాస్ ప్రధాన కార్యదర్శి శ్రీ డాక్టర్ వెంకటరత్నం ముఖ్య అతిథిగా విచ్చేసినారు వెంకటరత్నం .మాట్లాడుతూ మహిళా అంటే బోజేషు మాత, కరణేషు మంత్రి ఇలాంటి మాటలు వింటుంటాము. తప్పులేదు ఎందుకంటే మహిళ బిడ్డకు జన్మనిచ్చిన నాటి నుంచి ప్రయోజకురాలిగా తీర్చిదిద్దే తల్లి, గురువు. మహిళ వరవడిని కొనసాగిద్దాం. కానీ అంతవరకే పరిమితం కాకూడదు. ఆధునిక మహిళా కార్యసాధకురాలు అని నిరూపించుకోవాలి. మనం లేని చోటు భూమి మీద



ఎక్కడుంది, భూమి మీద జరిగే ప్రతి అంశం లోను మన పాత్ర ఉంటుంది అంతగా మహిళాభివృద్ధి సాధించినందుకు మహిళలుగా మనం సంతోషించాలి. అని తెలిపారు.తదుపరి ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాలాజి నాయుడు .మాట్లాడుతూ , ప్రతి సంవత్సరం మహిళా సంఘాల ద్వారా మహిళా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. మహిళలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు కుటుంబ పాలన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించాలని అదేవిధంగా ఒక కుటుంబంలో మహిళ విద్యావంతురాలు అయితే ఆ ఇల్లు స్వర్గధామం అని కొనియాడారు.అనంతరము వయోవృద్ధులకు దుప్పట్లు, గర్భవతి మహిళలకు శ్రీమంతాలు, బియ్యము, వీల్ చైర్స్ ఉచితంగా అందజేశారు. టైలరింగ్ లో శిక్షణ పొందిన వారికి ధృవీకరణ పత్రాలను అందించారు. మహిళలకు మాంగల్యం కిట్టుని అందించినారు. మహిళల సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో పాపానాయుడుపేట సర్పంచ్ లలితా కరుణాకరన్ ,బోర్డు మెంబర్ వేణుగోపాల్ చౌదరి , రాస్ డైరెక్టర్ నాగరాజు , మత్తు పదార్థాల పునరావసు కేంద్రం డైరెక్టర్ అన్నాదొరై , ప్రాజెక్టు ఆఫీసర్ రవి,సిబ్బంది పాల్గొన్నారు.


# ఎస్సీ, ఎస్టీల సమస్యలపై మొదటి త్రైమాసిక 2026 జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్, కమిటీ చైర్‌పర్సన్ డా. ఎస్. వెంకటేశ్వర్




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

జిల్లాలో ఎస్సీ, ఎస్టీల కు సంబంధించిన సమస్యల పట్ల స్వయంగా తనిఖీ చేసి తక్షణమే పరిష్కారం చూపుతూ నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్‌పర్సన్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, సత్యవేడు మరియు సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు కోనేటి ఆదిమూలం, నెలవల విజయశ్రీ లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఆయా శాఖల సమాధానాలను పరిశీలించిన అనంతరం, జాప్యం జరిగిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులు త్వరితంగా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కోరారు.డీవీఎంసీ లో ప్రస్తావించే ప్రతి అంశానికి అధికారులు పరిష్కారం చూపాల్సిన భాధ్యత ఉందని, సివిల్ రైట్స్ డే ప్రతి నెలా జరిపి ఎస్సీ/ఎస్టీ సమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపేలా న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల ఇళ్లకు సంబంధించి పట్టాలు మంజూరు, భూ సమస్యలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనం నిర్మాణం వంటి సమస్యలపై కమిటీ సభ్యులు విన్నవించుకోగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయింపు విషయంలో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు గృహాలు మంజూరు సంబంధించిన స్థలాన్ని గుర్తించడం, మంజూరు చేయడం వంటి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి గృహాలను మంజూరు చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారి నీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీల సమస్యల పై పరిష్కార దిశగా కృషి చేయాలి అని తెలిపారు. ఎస్సీ ఎస్టీల అట్రాసిటీ తదితర కేసులను జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సీరియస్ గా తీసుకొని పరిష్కరించేలా చూడాలని తెలిపారు. జిల్లాలోని మండల స్థాయి, జిల్లా స్థాయిలో లాండ్ ఆర్డర్ పాటిస్తూ కేసుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని శాఖవారిని ఆదేశించారు. కమిటీ సభ్యులు అట్రా సిటీ కేసులకు



సంబంధించి ఎస్పి గారికి విన్నవించుకోక వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. సత్యవేడు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సత్యవేడు నియోజకవర్గం లోని పలు ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన సమస్యలపై వివరిస్తూ.. త్వరితగతన సమస్యల పరిష్కారానికి సంబంధిత మండలస్థాయి, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కు సంబంధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థల సేకరణ కు పనులను పూర్తి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస యోజన కింద గృహాల మంజూరు విషయాలలో గృహ నిర్మాణ శాఖ వారు అర్హతను పట్టి మంజూరు చేయాలని తెలిపారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే. మాట్లాడుతూ.. తమ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ చెందిన భూములు, ఇళ్ల పట్టాలు వంటి సమస్యలపై వివరిస్తూ అందరికీ న్యాయం జరిగేలా పరిష్కారం చూపాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కు సంబంధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థల సేకరణ కు పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, డీఎస్పీలు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీఓ లు రామ్మోహన్ , భాను ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, పి ఓ ఐ టి డి సి శ్రీనివాస్, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి హరీష్, బిసి వెల్ఫేర్ డిడి భరత్ రెడ్డి, డి ఆర్ డి ఏ పిడి శోభన్ బాబు, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, వ్యవసాయ శాఖ డి డి ప్రసాద రావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ, రాజా నాయక్, కార్మిక శాఖ అధికారి చిన్న లాలప్ప, డీవీఎంసి సభ్యులు, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మ అమ్మవారికి ఆలయంలో వైభవంగాపూర్ణాహుతి -కలశాభిషేక మహోత్సవం..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో బుధవారం ఉదయం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రములు బంగారు ఆభరణాలు సువాసనలు గోలిపే పుష్పాలతో అలంకరించిరి.అనంతరం శ్రీ మూలస్థాన ఎల్లమ్మ అమ్మవారికి పూర్ణాహుతి కలశాభిషేకమహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే దంపతులు ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ చైర్మన్, ఈఓ, అర్చకులు, కమిటీ సభ్యులు,పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ఆవాహిత దేవతా హోమాలు,







పంచాగ్ని మందు,చండి సప్తశతి హోమము,మహా పూర్ణాహుతి,కలశోద్వాసనఅమ్మవారికి మహాభిషేకము, అలంకరణ,అర్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. పూజ అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించి, వేదపండితులుఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కే మమత, చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి, గోపీనాథ్, యోగానందం, వెంకట ముని, భారతి, ముని రత్నమ్మ, దుర్గ, పాపమ్మ, దేవి, స్వప్న, ఆలయ అర్చకులు పద్మావతి, అరుణ కుమారి, తో పాటు నాయకులు రమేష్ రెడ్డి,గౌస్ బాషా,ప్రవీణ్ రాయల్ ,వినోద్ కుమార్ రెడ్డి, ధనంజయ రెడ్డి,గురునాథం రెడ్డి,శంకర్,కారుణ్యమూర్తి,హరి,తోపాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహన తనిఖీలు.

## - గ్రామ సభలు...సైబర్ మోసాలు మరియు వివిధ రకాల నేరాలపై అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు సాయంత్రం నుండి జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ



స్థలతో సమావేశాలు నిర్వహించి, ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న సైబర్ మోసాలు మరియు వివిధ రకాల నేరాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు వివిధ పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్న విషయాన్ని వివరించారు. ప్రత్యేకంగా, కొంతమంది నేరగాళ్ళు అధికారులుగా పరిచయం చేసుకుంటూ “డిజిటల్ అరెస్ట్” పేరుతో భయాందోళనలకు గురిచేస్తున్నారని తెలిపారు. మీపై లేదా మీ కుటుంబ సభ్యులపై డ్రగ్స్ కేసులు ఉన్నాయని, ఆధార్ కార్డు దుర్వినియోగం జరిగిందని వంటి తప్పుడు ఆరోపణలు చేస్తూ బెదిరింపులకు పాల్పడి, చివరకు సహాయం చేస్తున్నట్లు నమ్మబలికి డబ్బులు దోచుకుంటున్నారని హెచ్చరించారు.

# విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేసి పాఠశాల ప్రగతిని సమీక్షించిన డీఈఓ కె.వి.ఎన్. కుమార్




ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం గోవర్ధనపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కె.వి.ఎన్. కుమార్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించిన డీఈఓ గారు, విద్యార్థులు భోజనం చేసిన ప్లేటును స్వయంగా కడిగి, అదే ప్లేటులో భోజనం వడ్డించుకుని పిల్లలతో కలిసి భోజనం చేశారు. భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, పదవ తరగతి గ్రాండ్ టెస్ట్ ఫలితాలపై సమీక్ష చేపట్టారు. 10 వ తరగతి విద్యార్థులు రాయబోవు బయాలజికల్ సైన్స్, సోషల్, ఇంగ్లీష్ పరీక్షలకు విద్యార్థులను సమగ్రంగా సన్నద్ధం చేయాలని సూచనలు అందించారు.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి సరస్వతి, ఉపాధ్యాయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ వినోద్ పాల్గొన్నారు.

# వంటగ్యాస్ బుకింగ్ గడువు మళ్లీ పెంపు .. ప్రజలకు తప్పని గ్యాస్ ఇక్కట్లు.....

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

దేశవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల కొరత ఉన్న సంగతి తెలిసిందే. ఈ సిలిండర్ల కొరత కారణంగా దేశ వ్యాప్తంగా ఉన్న హోటల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లన్నీ మూత పడిపోయాయి.యుద్ధం నేపథ్యంలో ఈ పరిస్థితి నెలకొంది.



అయితే ఇప్పటికే సిలిండర్ల కొరత ఉన్న నేపథ్యంలో వంట గ్యాస్ బుకింగ్ రూల్స్ ను ఆయిల్ కంపెనీలు మరింత కఠిన తరం చేశాయి. డబుల్ సిలిండర్ ఉన్నవాళ్లు 35 రోజుల తర్వాతే రీఫిల్ బుక్ చేసుకోవాలని స్పష్టం చేశాయి.అదే సమయంలో సింగిల్ సిలిండర్ ఉన్నవాళ్లు 25 రోజుల తర్వాత బుక్ చేసుకోవాలని సూచనలు చేశాయి ఆయిల్ కంపెనీలు. ఇక అటు ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉన్న వినియోగదారులు మాత్రం ప్రతి 45 రోజులకు ఒక సిలిండర్ బుక్ చేసుకోవాలి. పట్టణ, గ్రామీణ ప్రాంత వాసులకు కూడా ఈ రూల్ వర్తిస్తుంది. రూల్స్ కు అనుకూలంగా బుకింగ్ చేసుకోకుండా, అంతకంటే ముందుగా గ్యాస్ బుకింగ్ చేస్తే సిస్టం ఆటోమెటిక్ గా బ్లాక్ చేస్తుందని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేస్తున్నాయి.

# “ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయిల్ దాడులు ఆపాలి -- ప్రపంచ శాంతిని కాపాడాలి: సిపిఎం”



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయిల్ సంయుక్తంగా కొనసాగిస్తున్న దాడులను సిపిఎం తీవ్రంగా ఖండించింది. యుద్ధాలను తక్షణం నిలిపివేసి ప్రపంచ శాంతిని కాపాడాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ముద్రించిన కరపత్రాలను నేడు తిరుపతి నగరంలో సిపిఎం తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ, ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తో పాటు పలు నగరాలపై అమెరికా--ఇజ్రాయిల్ దాడులు జరపడం అంతర్జాతీయ న్యాయానికి విరుద్ధమని అన్నారు. అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. యుద్ధాలు సమస్యలకు పరిష్కారం కాదని స్పష్టం చేశారు.యుద్ధాల ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా పడుతుందని, భారతదేశంలో ధరల పెరుగుదల, ఇంధన కొరత వంటి సమస్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఇప్పటికే సాధారణ ప్రజలు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం అమెరికా విధానాలకు అనుకూలంగా వ్యవహరించడం తగదని, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యుద్ధాలపై స్పష్టమైన వైఖరి ప్రకటించి శాంతి స్థాపనకు కృషి చేయాలని కోరారు.ప్రపంచవ్యాప్తంగా శాంతికాముకులు, మేధావులు, కళాకారులు యుద్ధాలకు వ్యతిరేకంగా గళం విప్పాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు సిపిఎం కరపత్రాలను విస్తృతంగా ప్రచారం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కే. వేణుగోపాల్, పి. బుజ్జి, ఎం. నరేంద్ర, ఆర్. మల్లికార్జునరావు, మోహన్ రావు, ప్రభాకర్, సిద్దు, ముఖేష్, మునిరాజా, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

గురువారం 26 మార్చి 2025

# 42 ఏళ్ల పసుపు జెండా ప్రస్థానం.. కేడర్ గుండెల్లో చెరగని ముద్ర

- కొండేపాటి గంగాప్రసాద్‌కు అత్యంత ఆప్తుడు.. పార్టీకి కొండంత అండ
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అధ్వర్యంలో దొరవారిసత్రం మండలంలో పార్టీకి ఒక దిక్సూచి
- మాజి ఎంపి నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రమణ్యంతో ప్రతిపక్షంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన నాయకుడు
- ముత్తాత, మేనమామ అడుగుజాడల్లో.. ముప్పై ఏళ్లుగా పోరాట పథంలో ముందుకు...
- పదవుల కన్నా పార్టీ ప్రయోజనాలే మిన్న మండలంలో శీనన్న అంటూ మండల ప్రజలు ఆప్యాయంగా పిలిచే నాయకుడు
- దొరవారిసత్రం తెలుగుదేశం మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు రాజకీయ ప్రస్థానంపై ప్రత్యేక కథనం








ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి/దొరవారి సత్రం: జెండా మారలేదు.. గుండె చెదరలేదు అది 1983లో రెండు రూపాయల పసుపు కండువాతో రాజకీయ ప్రస్థానం మొదలు.. కానీ ఆ గుండె నిండా నిండిన విశ్వాసం వెలకట్టలేనిది వంశపారంపర్యంగా వచ్చిన ప్రజాసేవ.. ముత్తాతల నుంచి అబ్బిన మొండితనం.. పదవి ఉన్నా లేకున్నా.. జనం మధ్యే 'నాయుడి' అడుగుజాడ ఎదురు దెబ్బలు తగిలినా.. అక్రమ కేసులు వేధించినా..పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కినా..అన్యాయానికి తలవంచని ధీరత్వం.... కొండేపాటి గంగాప్రసాద్‌ను నమ్మిన బంటుగా.. కేడర్‌కు కొండంత అండగా.. నలుగురు ఎమ్మెల్యేల ప్రస్తుత ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకు దొరవారిసత్రం మండలంలో పార్టీ ఎదుగుదలకు మండల అభివృద్ధికి నిరంతరం చేదోడుగా ఉండే నాయకుడు ఎందరో అగ్రనాయకుల నీడలో రాటుదేలిన అసలు సిసలు లీడర్ పదవిని అలంకారంగా మార్చుకుని.. విధేయతనే ఊపిరిగా మలచుకున్న.. ఆ అజేయ సేనాని.. అలుపెరగని బాటసారి.. ఆయనే వేమసాని శ్రీనివాసులు నాయుడు. రాజకీయాల్లో వారసత్వాలు రావచ్చు, కానీ నమ్మకాన్ని సంపాదించుకోవడం మాత్రం అందరికీ సాధ్యం కాదు. 1983లో కేవలం రెండు రూపాయల సభ్యత్వంతో మొదలైన ఒక ప్రస్థానం.. నేడు దొరవారిసత్రం మండల రాజకీయాలను శాసించే స్థాయికి , నియోజకవర్గంలో తెలుగుదేశం నాయకత్వంలో మొదటి వరుసలో చేరిందంటే, అది శ్రీనివాసులు నాయుడు నిబద్ధతకు నిదర్శనం. పదవి ఉంటేనే పని చేసే నాయకుల మధ్య, పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా, అక్రమ కేసులు వేధించినా వెరవకుండా జెండా పట్టుకున్న ఆయనొక అరుదైన 'మాస్ లీడర్'.

**నమ్మకానికి పర్యాయపదం... కొండేపాటి గంగాప్రసాద్ 'కుడిభుజం...**

సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి, సత్యవేడు నియోజకవర్గాల రాజకీయాలను, ప్రత్యేకించి సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయాల్లో చక్రం తిప్పే అగ్రనేత కోండేపాటి గంగాప్రసాద్ శ్రీనివాసులు నాయుడు అత్యంత నమ్మకస్తుడు. గంగాప్రసాద్ ఆలోచనలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో, పార్టీ కేడర్‌ను ఏకతాటిపైకి తీసుకురావడంలో నాయుడు కి సాటి లేరెవరూ. కేవలం దొరవారిసత్రం మండలమే కాకుండా, చుట్టుపక్కల మండలాల కూడా ఆయనకు ఉన్న పరిచయాలు, రాజకీయ చతురత పార్టీకి ఎప్పుడూ పెద్ద బలం.

**నలుగురు ఎమ్మెల్యేల అనుభవం.. వెన్నంటి నిలిచిన ధైర్యం**

శ్రీనివాసులు నాయుడు రాజకీయ ప్రస్థానం నిన్న మొన్నటిది కాదు. నాలుగు దశాబ్దాల కాలంలో ఆయన ఎందరో హేమాహేమీలతో కలిసి పనిచేశారు. ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నలుగురు మాజీ శాసన సభ్యులు సత్యప్రకాశం, మదనం బేటి మణెయ్య, పరసా వెంకటరత్నం ప్రస్తుత ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వరకు కలిసి పని చేసిన అపార అనుభవం ఆయన సొంతం. వేనాటి మునిరెడ్డితో ఉన్న అనుబంధం ఆయన రాజకీయ పరిణతికి అద్దం పడుతుంది. కోండేపాటి గంగాప్రసాద్ ముఖ్య అనుచరుడిగా, ఆయన ఆశీస్సులతో మండల పార్టీని ఏకతాటిపైకి తీసుకురావడంలో నాయుడు సఫలీకృతమయ్యారు.

ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అధ్వర్యంలో మండలంలో పార్టి బలపడడంలో కీలక పాత్ర దొరవారిసత్రం మండలంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలపరచడంలో తీవ్రంగా శ్రమించిన అసలైన పసుపు చొక్కా నాయకుడు. మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మండల ప్రజలకు కొండంత అండగా కార్యకర్తలచే శీనన్న అని ఆప్యాయంగా పిలిపించుకుంటూ మండలంలో తెలుగుదేశం పార్టీకి పెద్ద దిక్కు అయ్యారు.2021



దొరవారిసత్రం మండల అధ్యక్షుడుగా ఎన్నికైన ప్రతిపక్షంలో నియోజకవర్గం ఇంచార్జ్ మాజి ఎంపి నెలవల సుబ్రమణ్యం అధ్వర్యంలో పార్టీ కోసం ఎల్లప్పుడు పోరాడిన నాయకుడు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ గెలుపులో కీలక పాత్ర పోషించిన లీడర్. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో చేదోడుగా మండలంలో అభివృద్ధికి పాటుపడుతూ మండల ప్రజలకు కూటమి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను అభివృద్ధి ఫలాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా తనకిచ్చిన బాధ్యతకు 100% న్యాయం చేసే నాయకుడిగా పేరుగాంచాడు.

**కేసులకు వెరవం.. కేడర్‌ను వదలం...**

గత వైసీపీ పాలనలో శ్రీనివాసులు నాయుడు ఎదుర్కొన్న కష్టాలు వర్ణనాతీతం. రాజకీయ కక్షలతో ఆయనపై, ఆయన సతీమణిపై అక్రమంగా ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ కేసులు బనాయించి జైలు పాలు చేయాలని చూసినా ఆయన ధైర్యం సడలలేదు. ఒక సందర్భంలో సూళ్లూరుపేట సీఐగా పనిచేసిన వెంకటేశ్వర రెడ్డి ఆయనను రోజంతా స్టేషన్లో ఉంచినప్పటికీ, బయటకు వచ్చి మళ్ళీ పార్టీ జెండానే పట్టుకున్నారు తప్ప తలవంచలేదు.తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాజి ఎంపి నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రమణ్యం తో కలిసి బాదుడే బాధుడు', 'ఇదేం కర్మ', 'మహిళా శక్తి' వంటి ప్రతి కార్యక్రమం లోనూ తన మండలంలో కేడర్‌ను ముందుండి నడిపించి, కార్యకర్తలకు ఒక 'రక్షణ కవచం'లా నిలిచారు

**వారసత్వ విలువల నాయకత్వం...**

ఆయన ముత్తాత గణపర్తి వీరస్వామినాయుడు స్వర్గీయ వేనాటి మునిరెడ్డి హయంలో సూళ్లూరుపేట సమితి ఎన్నికలలో పోటి చేసి ఉన్నారు. అంతేకాకుండా ఆయన తాత పోలయ్య నాయుడు స్థానికంగా సర్పంచ్ గా స్ఫూర్తిదా యక నేతలుగా పేరుగాంచారు.ఆయన మేనమామ శివరామనాయుడు పూలతోట సర్పంచ్‌గా మండల సీనియర్ తెలుగుదేశం నాయకుడుగా సేవలు అందించి ఉన్నాడు. ఈ కుటుంబం సొంత గ్రామంలో ఆరు సార్లు సర్పంచ్, ఎంపిటిసి పదవులు సాధించింది. దొరవారిసత్రం మండలంలో ఒకప్పుడు పార్టీకి పెద్దదిక్కైనా వేనాటి ముని రెడ్డి. హయాం నుండి వాళ్లతో సఖ్యతగా పార్టీలో పని చేసిన ఘనత ఈయన సొంతం. మునిరెడ్డి మరణం తర్వాత ఆయన తమ్ముడు వెనాటి రామచంద్రారెడ్డి, ముని రెడ్డి కుమారుడు వేనాటి సతీష్ రెడ్డితో కూడా కలిసి పార్టీని ముందుకు నడిపించిన అనుభవం ఉంది. శ్రీనివాసులు నాయుడు కేవలం ఒక మండల అధ్యక్షుడు మాత్రమే కాదు, కార్యకర్తలు కష్టాల్లో ఉన్నప్పుడు పలకరించే ఒక పెద్ద దిక్కు.

**ఏది ఏమైనా....**

అధికారం ఉన్నా లేకున్నా పార్టీ కోసం ప్రాణమిచ్చే కార్యకర్తలకు శ్రీనివాసులు నాయుడు ఒక స్ఫూర్తి. ఆయన రాజకీయ జీవితం నేటి తరం నాయకులకు ఒక పాఠం. పదవులు ఆయనను వెతుక్కుంటూ వస్తాయనడానికి, ఆయన పట్ల కేడర్‌లో ఉన్న ఆదరణే నిదర్శనం.

# పంగూరుకు శాశ్వత తాగునీటి పరిష్కారం

## - ఎంపీ గురుమూర్తికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



తిరుపతి పార్లమెంటు పరిధిలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం పంగూరు గ్రామంలో సంవత్సరాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి శాశ్వత పరిష్కారం చూపించారు. పంగూరు గ్రామ సర్పంచ్ వల్లేటి లక్ష్మీ ప్రసన్న అభ్యర్థన



మేరకు గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి, ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్ పనులు పూర్తయ్యాయి. బుధవారం గ్రామ సర్పంచ్, వల్లేటి లక్ష్మీ ప్రసన్న గ్రామస్థులతో కలిసి ప్లాంట్‌ను ప్రారంభించారు. చాలా కాలంగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న పంగూరు ప్రజలకు ఇప్పుడు స్వచ్ఛమైన నీరు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులలో ఆనందం వెల్లివిరిసింది. తమ సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకొని నిధులు మంజూరు చేసి గ్రామానికి ఉపశమనం కలిగించిన ఎంపీ మద్దిల గురుమూర్తికి గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వేరుశనగ పంట కోత దశలో దిగుబడి అంచనా -- కాయలు కొట్టి పరిశీలించిన వ్యవసాయ అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని వెస్ట్ వర్తుర్ రెవెన్యూ పరిధిలో వేరుశనగ పంట కోత దశకు చేరుకోవడంతో వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో దిగుబడులను అంచనా వేశారు.నెలవాయి గ్రామానికి చెందిన రైతు వెంకటేశ్వర్లు పొలంలో అధికారులు పంటను ప్రత్యక్షంగా పరిశీలించారు. పంట నుంచి నమూనాగా వేరుశనగ మొక్కలను పెరికి, వాటి కాయలను కొట్టి లోపలి గింజల నింపుదల, పరిమాణం, నాణ్యతలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాయలు బాగా నిండినట్లు, గింజల నాణ్యత సంతృప్తికరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మొక్కల పెరుగుదల, కాయల సంఖ్య ఆధారంగా ఈ సీజన్‌లో మంచి దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనా వేశారు. అలాగే కోత సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, పంటను ఎండబెట్టే విధానం, నిల్వ పరిరక్షణపై రైతులకు సూచనలు అందించారు. సరైన సమయంలో కోత కోయడం ద్వారా దిగుబడి నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు.రైతు వెంకటేశ్వర్లు అధికారుల సూచనలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తమ పంటకు మంచి దిగుబడి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# పునాది బలోపేతానికి ప్రత్యేక శిక్షణ

## బ్రిడ్జ్ కోర్స్ తరగతులను పరిశీలించిన అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న బ్రిడ్జ్ కోర్సు ఇంగ్లీష్ తరగతులను మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం ప్రధానోపాధ్యాయుడు కె. రమణయ్య కలిసి సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించిన అధికారులు, విద్యార్థుల ఇంగ్లీష్ భాషపై ఉన్న ప్రాథమిక అవగాహనను అంచనా వేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి నేర్చుకునే సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులు చక్కగా స్పందిస్తూ, బ్రిడ్జ్ కోర్సు ద్వారా తమలో వచ్చిన మార్పులను వివరించారు. బోధన చేస్తున్న ఉపాధ్యాయులతో కూడా అధికారులు చర్చించి, బోధనా పద్ధతులు, పాఠ్య ప్రణాళిక అమలు, విద్యార్థుల పురోగతి వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ సమానంగా అవగాహన కల్పించే విధంగా సృజనాత్మక బోధన పద్ధతులను అనుసరించాలని సూచించారు. ప్రత్యేకంగా ఇంగ్లీష్ భాషలో చదవడం, రాయడం, మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపరచడంపై దృష్టి సారించాలని, బ్రిడ్జ్ కోర్సు తరగతులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# కుప్పం డిగ్రీకాలేజీలో జాబ్ మేళాల

## పాల్గొన్న నారా భువనేశ్వరి

ప్రజా భూమి ప్రతినిధి, కుప్పం

కుప్పం నియోజకవర్గంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయం. యువత స్వశక్తితో ఎదగాలి. కష్టాన్ని నమ్ముకోవాలి. విజన్ 2047 లక్ష్యంతో సీఎం చంద్రబాబు లక్ష్యమని , ఒక నాయకుడిని నమ్మి ఓటేస్తే ఏం జరిగిందో గత ఐదేళ్లలో మనం చూశాం.ఇచ్చిన మాట తప్పరు. ఓట్ల కోసం హామీలు ఇవ్వరు. ప్రజల కోసం నిలబడతారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారని ముఖ్యమంత్రి గూర్చి ప్రస్థావించారు . 20 లక్షల ఉద్యోగ కల్పన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రతి దానికీ అసంతృప్తికి లోను కాకూడదని కష్టే ఫలి అని చాటిచెప్పారు. తల్లిదండ్రులు పిల్లలను ఎదుగుదలకై విద్యార్థుల్ని చదివిస్తారని వారిని ఉద్దేశించి మాట్లాడారు.







# పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో "ఎన్ఎస్ఎస్ - మెడిగో హాస్పిటల్" సహకారంతో వయోజన టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

- రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వయసుతో సహజం.
- కొన్ని వ్యాధులు పెద్దవారిలో ఎక్కువగా ప్రభావితం చేస్తాయి (ఉదా: ఇన్ఫ్లుయెంజా- న్యుమోనియా).
- పిల్లల టీకాలు జీవితాంతం రక్షణ ఇవ్వవు, కాబట్టి బూస్టర్ డోసులు అవసరం.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని సావేరి సెమినార్ హాల్ లోఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐ. వి లలిత్ కుమారి మార్గదర్శకత్వంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. వి. జ్యోత్స్న కల్పనా (యూనిట్-9), ఎం. పల్లవి (యూనిట్-10) మరియు ఆర్. దివ్య (యూనిట్-12), మెడిగో హాస్పిటల్ తిరుపతి వారితో కలిసి బుధవారం (25-03-2026) రోజు వయోజన టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీకాలు పిల్లలకే కాకుండా యుక్తవయసు నుంచి వృద్ధాప్యం వరకు కొన్ని ముఖ్యమైన వ్యాక్సిన్లు వేయించుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుంది మరియు తీవ్రమైన వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ సందర్భంగా మెడిగో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సజిత్ టీకాల అవసరం, వాటి ప్రాముఖ్యతను వివరించారు మరియు మెడిగో హాస్పిటల్ సంక్రమణ వ్యాధుల నిపుణురాలు డా. వాసిరెడ్డి తేజ వయోజనులకు అందుబాటులో ఉన్న వివిధ రకాల టీకాలను వివరించి, అనేక సంక్రమణ వ్యాధుల నివారణ మరియు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం లో టీకాలకు ఉన్న ప్రాముఖ్యతను తెలియజేశారు. అన్ని వయసుల వారికి అవసరమైన ముఖ్యమైన టీకాలు మరియు వాటి ఉపయోగం అవి ఎప్పుడు వేయించుకోవాలి అనేది వైద్యుల సలహాలు ఇవ్వడం జరిగింది.




ముఖ్యమైన టీకాలు:

1. ఇన్ఫ్లుయెంజా జలుబు, ఫ్లూ, శ్వాసకోశ సమస్యల నుంచి రక్షణ- ప్రతి సంవత్సరం ఒకసారి.
2. టెటనస్, డిఫ్తీరియా, పెర్టుసిస్ గాయాలు, గొంతు ఇన్ఫెక్షన్, కుక్కదగ్గు నుంచి రక్షణ - ప్రతి 10 ఏళ్లకు ఒకసారి.
3. హెపటైటిస్ బి - కాలేయ సంబంధిత ఇన్ఫెక్షన్ నుంచి రక్షణ - రిస్క్ ఉన్నవారికి తప్పనిసరి.
4. హెపటైటిస్ ఏ - కలుషిత ఆహారం/నీటి వల్ల వచ్చే కాలేయ ఇన్ఫెక్షన్ । అవసరమైతే, ముఖ్యంగా ప్రయాణికులకు.
5.గర్భాశయ క్యాన్సర్, ఇతర హెచ్ పి వి సంబంధిత వ్యాధుల నుంచి రక్షణ - 9--26 ఏళ్ల వయసులో, మహిళలకు ముఖ్యం. 6. న్యుమోకాకల్ న్యుమోనియా, చెవి/రక్త ఇన్ఫెక్షన్ నుంచి రక్షణ - 50 ఏళు పైబడినవారికి.7. కోవిడ్-19 బూస్టర్ - కరోనా వైరస్ నుంచి రక్షణ - ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.
8. చికెన్‌పాక్స్/షింగిల్స్ చిన్నపాక, షింగిల్స్ నుంచి రక్షణ - 50 ఏళ్ళ పైబడినవారికి. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఇంజనీరింగ్, ఎమ్ఎస్సి ఆర్గానిక్ కెమిస్ట్రీ విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు."

# పరిశ్రమలకు గ్రీన్ రేటింగ్‌పై శ్రీసిటీలో అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం





రాష్ట్రంలోని పరిశ్రమలలో సుస్థిర విధానాలు, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలను ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి , భారత పరిశ్రమల సమాఖ్య సంయుక్తంగా బుధవారం 'గ్రీన్ రేటింగ్' అవగాహన సదస్సును శ్రీసిటీలో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చైర్మన్ డా. పి.కృష్ణయ్య, ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమల కోసం 'గ్రీన్ రేటింగ్' విధానాన్ని అధికారికంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. సదస్సులో పరిశ్రమల ప్రముఖులు, విధాన నిర్ణేతలు, సుస్థిరతా నిపుణులు పాల్గొని పారిశ్రామిక వృద్ధిలో పర్యావరణ బాధ్యత యొక్క ఆవశ్యకతను హైలైట్ చేశారు. పరిశ్రమల ప్రతినిధులను ఉద్దేశించి డా. కృష్ణయ్య మాట్లాడుతూ, పరిశ్రమల అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణ కూడా భాగం కావాలని, దీని కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం లక్ష్యాన్ని, తీరప్రాంతంలో ప్రతిపాదించిన 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రణాళికను ప్రస్తావించిన ఆయన, పరిశ్రమలు స్థానికంగా పెరిగే చెట్లను నాటడం మరియు ఇతర హరిత కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. శ్రీసిటీలో గ్రీన్ రేటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు డా. కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, సుస్థిరత అనేది శ్రీసిటీ పయనంలో అంతర్భాగం అని పేర్కొన్నారు. హరిత భవనాలు, పునరుత్పాదక శక్తి వినియోగం, సమర్థవంతమైన నీటి మరియు వ్యర్థాల నిర్వహణ, ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రూపొందించిన ప్రోత్సాహక వ్యవస్థతో తమ పరిశ్రమలు క్రమంగా ప్రపంచ స్థాయి హరిత ప్రమాణాలను పాటిస్తున్నాయని చెప్పారు. పర్యావరణ బాధ్యతతో దీనిని మరింత ముందుకు తీసుకువెళతామని స్పష్టం చేశారు. సీఐఐ గ్రీన్‌కో దక్షిణ ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ ఛైర్మన్ నిహాల్ కౌల్ మాట్లాడుతూ, ఇంధన శక్తి, నీరు, వ్యర్థాల వినియోగాన్ని క్రమబద్ధం చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు కంపెనీకి లాభాలు కూడా సాధ్యమవుతాయని చెప్పారు. పరిశ్రమలు పర్యావరణ హిత సుస్థిర అభివృద్ధి దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్లడంలో గ్రీన్‌కో మరియు ఐజీబీసీ రేటింగ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఈ ప్రక్రియలో శ్రీసిటీ దీనికి ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఎన్.ముత్తుసెలియన్ స్వాగత ఉపన్యాసంలో. సహకారం ద్వారా పరిశ్రమలకు గ్రీన్‌కో, ఐజీబీసీ రేటింగ్స్ వంటి ఫ్రేమ్‌వర్క్‌లు అందుతున్నాయన్నారు. ఇవి ఇంధన శక్తి, నీరు, వ్యర్థాలు మరియు సరఫరా గొలుసు నిర్వహణలలో స్థిరత్వాన్ని సాధించడానికి సహాయపడతాయని వివరించారు. పరస్పర చర్చల సందర్భంగా పరిశ్రమల ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ శ్రీసిటీ పరిసర ప్రాంతాల్లో సమగ్ర వ్యర్థాల నిర్వహణ మరియు ఈ-వ్యర్థాల రీసైక్లింగ్ సదుపాయాలు త్వరలోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని డా. కృష్ణయ్యా హామీ ఇచ్చారు. శ్రీసిటీ వేదికగా సుస్థిరత ప్రమాణాలు పాటించడం ద్వారా రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి తోడ్పాటు అందించే దిశగా పరిశ్రమల సానుకూల స్పందనతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయండి..!

## -- చలివేంద్రాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నీడ ఏర్పాటు చేయండి: కమిషనర్ ఎన్.మౌర్య..

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి: (తిరుపతి)



వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చలివేంద్రాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నీడ ఉండేలా ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. వేసవిలో ఎండ తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై బుధవారం ఇంజినీరింగ్, హెల్త్ విభాగాల అధికారులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి కాలంలో నగరంలో అధిక ఉష్ణోగ్రతలు, వేడి తరంగాలు, వడదెబ్బ ప్రభావాన్ని తగ్గించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నగరంలో ప్రధానమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. చలివేంద్రాలలో సురక్షితమైన చల్లని త్రాగునీరు, మజ్జిగ ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. శనివారానికి నగరంలోని అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రధాన కూడళ్ళలో, ట్రాఫిక్ సిగ్నల్స్, నడిచి వెళ్లే వారికి, వాహన చోదకులకు ఎండవేడిమి నుండి ఉపశమనం కలిగేలా నీడ ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులు ఉండే మస్టర్ పాయింట్లలో చల్లని త్రాగునీరు, వారికి అత్యవసరమైనవి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. చలివేంద్రాలు, నీడ ఏర్పాటు చేసేందుకు ఎవరైనా దాతలు వస్తే వారితో కలసి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీధికుక్కలకు ఆహారం అందించే పాయింట్ల వద్ద, పక్షులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎండ వేడిమి ఎంత ఉంది, తీవ్రత తదితర విషయాలు తెలిపేందుకు, వారికి సాయం అందించేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. నగరంలో వేడి తీవ్రత పెరగకుండా ఉండేలా పచ్చదనం పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో వేడి నుండి ఉపశమనం పొందేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. .

-పలుచని, లేత రంగు పత్తి దుస్తులు ధరించాలి
-బయటకు వెళ్తే టోపీ / గొడుగు ఉపయోగించాలి
-తరచుగా నీరు, ఓ.ఆర్.ఎస్, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలి
- పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లు తినాలి
- ఉదయం / సాయంత్రం వేళల్లోనే బయట పనులు చేసుకోవాలి
- వీలైనంత వరకు నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో ఉండాలి
- వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని ప్రత్యేకంగా జాగ్రత్తగా చూసుకోవాలి.

ఇవి చేయకూడదు.

- మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు బయటకు వెళ్లకండి
- తీవ్ర శారీరక శ్రమ చేయకండి
- వేడి నేలపై పాదరక్షలు లేకుండా నడవకండి
- అధిక చక్కెర పానీయాలు తీసుకోవడం నివారించండి.

ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ అనిత నూతన గృహప్రవేశం మహోత్సవంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణ మాజీ కౌన్సిలర్ అనిత నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో ఈరోజు నా కుటుంబ సమేతంగా పాల్గొనడం జరిగింది. నూతన గృహంలో అడుగుపెట్టిన అనిత దంపతులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారిని అభినందించాను. లిఆ భగవంతుని కృపతో ఈ నూతన గృహం వారికి సకల సుఖశాంతులను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మన పార్టీ బలోపేతానికి, ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తున్న అనిత గారి కుటుంబానికి నా ప్రత్యేక అభినందనలు.

# చిలమత్తూరులో భారీ భూ కుంభకోణం -- 50 ఎకరాలకు పైగా ఆక్రమణలు?

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలం, చిలమత్తూరు రెవెన్యూ గ్రామ పరిధిలో భారీ స్థాయిలో భూ అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం ప్రైవేట్ భూములే కాకుండా, ప్రభుత్వ మరియు అటవీ భూములు కూడా యథేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 50 ఎకరాలకు పైగా భూమిలో ఈ అక్రమ వ్యవహారాలు కొనసాగుతున్నట్లు సమాచారం.

### వరుస ఆక్రమణలు -- నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు:

స్థానికుల సమాచారం ప్రకారం, దశాబ్దాలుగా వారసత్వంగా వస్తున్న భూములను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలను సృష్టిస్తున్నారు. 1950ల నాటి పాత పత్రాల్లో లేని భూములను ఉన్నట్లుగా చూపిస్తూ అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరుపుతున్నారు. ఈ తప్పుడు పత్రాల ద్వారా భూములను ఒకరి నుంచి మరొకరికి బదిలీ చేస్తూ, అసలు యజమానులను కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి తీసుకువస్తున్నారు.

### ప్రభుత్వ, అటవీ భూములపైనా కన్ను:

ఈ వ్యవహారంలో ప్రభుత్వ మరియు అటవీ భూములు కూడా ఆక్రమణకు గురవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న భూములను ఎటువంటి అనుమతులు లేకుండా చదును చేసి అక్రమ లేఅవుట్లుగా మార్చుతున్నట్లు తెలుస్తోంది.

### నకిలీ అనుమతులతో ప్లాట్ల విక్రయం:

భూ వినియోగ మార్పిడి (యాల్పిసి) జరగకపోయినా, జరిగినట్లుగా తప్పుడు వివరాలతో ప్రజలను నమ్మించి ప్లాట్లు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పంచాయతీ రికార్డుల తారుమారు:

అధికారులను ప్రభావితం చేస్తూ, అన్-అప్రూవ్డ్ లేఅవుట్లకు గిఫ్ట్ డీడ్లు వంటి పత్రాలు సృష్టించి, ప్రభుత్వ రికార్డుల్లోకి చొరబడుతున్నట్లు సమాచారం.

### అధికారుల మౌనంపై విమర్శలు:

ఇంత పెద్ద ఎత్తున భూ కబ్జాలు జరుగుతున్నా, రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ క్రమంలో ఒక బాధితుడు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సహా ఉన్నతాధికారులకు సెక్షన్ 80 సీపీసీ కింద లీగల్ నోటీసు జారీ చేసి, సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

### ప్రజా వేదికలో ఫిర్యాదు:

ఇదిలా ఉండగా, పరిసర గ్రామాల ప్రజలు కేవీబీపురం అంబేద్కర్ పిపుల్స్ రైట్స్ అషియోషన్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి ప్రజా వేదికలో ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ భూ కుంభకోణంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# రాపూరు - పెంచలకొన మార్గం లో 13 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## - ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి

రాపూరు - పెంచల కోన మార్గంలో 13 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ శ్రీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ ఎన్ బాల చెన్నయ్య టీమ్ స్థానిక ఎఫ్బీఓ జాన్ రంజిత్ కుమార్ తో కలసి మంగళవారం నుంచి నెల్లూరు జిల్లా రాపూరు మండలం అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున పెంచలకోన రోడ్డులో ఇద్దరు వ్యక్తులు కనిపించారు. వారు టాస్క్ ఫోర్స్ సిబ్బంది ని చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నారు. వారిని రాపూరు మండలానికి చెందిన వారి గా గుర్తించారు. వారిని విచారించి, పరిసరాల్లో అక్రమ రవాణాకు సిద్ధంగా 13ఎర్రచందనం దుంగలు కనుగొన్నారు.మరో మోటారు సైకిల్ తో పాటు అరెస్టయిన వారిని ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ శ్రీనివాసరెడ్డి, ఏసీఎఫ్ జె శ్రీనివాస్ వీరిని విచారించారు. తరువాత ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.



# ఘనంగా శ్రీ రాములవారి ఆలయంమహా కుంభాభిషేకం

## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు.

## రాములవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు.







ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం,

రామచంద్రాపురం మండలం, నెన్నూరు పంచాయితీలో శ్రీ రాములవారి ఆలయం నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయ కుంభాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కుంభాభిసేకంకు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ముందుగా నెన్నూరు పంచాయితీకి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులకు మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం మోతలతో హోరెత్తించారు. రాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి వారికి తీర్థప్రసాదాలను తో ఘన స్వాగతం పలికారు. యువత బాణాసంచాతో, డప్పుల ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారికి అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ రాముల వారి ఆలయ కుంభాభిసేకంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. నెన్నూరు పంచాయితీలో వారే కాక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఆయుఆరోగ్యలతో , అష్టఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని రాముల వారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రామ మందిర కుంబాభిషేక కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు

ప్రజా భూమి ప్రతినిధి:
శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఆధ్యాత్మిక గ్రామంగా పేరుగాంచిన ముచ్చివోలు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీసీతారామస్వామి దివ్య దేవాలయ మహా కుంభాభిషేక కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు రాష్ట్ర కిసాన్ మోర్చా ఇన్చార్జి కోలా ఆనంద్ పాల్గొన్నారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చూశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ముచ్చిబోలు గ్రామం ఆధ్యాత్మికంగా ఎంత ముందు ఉందని, గ్రామస్తులకు, నియోజకవర్గ ప్రజలకు, శ్రీరామచంద్రుల వారి ఆశీస్సులు , కృపాకటాక్షాలు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల మండల సభ్యులు మొక్కపాటి వెంకటరమనాయుడు, దండి రాఘవయ్య , పగడాల మురళి బిజెపి తిరుపతి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కునాటి నాగరాజు, శ్రీకాళహస్తి మండల బిజెపి అధ్యక్షుడు బాగిర్తి వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జి.డి. నెల్లూరు పోలీసులకు అధునాతన డ్రోన్ ను వితరణ చేసిన బిల్డర్ ప్రసన్న కుమార్

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు



చిత్తూరు జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, బుధవారం జి.డి. నెల్లూరు వాసి మరియు బిల్డర్ అయిన ప్రసన్న కుమార్ అందించిన డీజేఐ ఎయిర్ త్రీ ఎస్ డ్రోన్ను జి.డి. నెల్లూరు ఇన్స్పెక్టర్ ప్రసాద్ జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ చేతుల మీదుగా స్వీకరించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ మాట్లాడుతూ చిత్తూరు పోలీసు శాఖ చేపడుతున్న స్మార్ట్ పోలిసింగ్ కార్యక్రమాలకు దాత అందించిన సహకారం ఆనందకరమని తెలిపారు. ప్రజా భద్రతే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్న ఈ సమయంలో డ్రోన్ వితరణ పోలీసుల పనితీరుకు మరింత బలం చేకూరుస్తుందని, పోలీసు శాఖకు సహకరించిన ప్రసన్న కుమార్ కి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలి

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తొందరగా కోలుకోవాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. 'పెద్ది' సినిమా చిత్రీకరణ సందర్భంగా రామ్ చరణ్ స్వల్పంగ గాయపడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్ చరణ్ త్వరగా పూర్తిగా కోలుకోవాలని గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ రామ్ చరణ్ తన కృషి, క్రమశిక్షణ, అంకితభావంతో తెలుగు సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన ఆరోగ్యం అభిమానులకు ప్రాధాన్యం కలిగించే విషయం అని రవిశంకర్ తెలిపారు. ఈ సమయంలో ఆయన విశ్రాంతి తీసుకుని త్వరగా కోలుకుని, మళ్లీ అదే ఉత్సాహంతో చిత్రీకరణలో పాల్గొని, మరిన్ని మంచి సినిమాలతో ప్రేక్షకులను అలరించాలని మనస్ఫూర్తిగా కొరుకుంటున్నట్లు రవి శంకర్ తెలిపారు.

# రేణిగుంట బ్రాంచ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

జయంత్ కుమార్ డివిజనల్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో బుధవారం రేణిగుంట రైల్వే పెన్షన్ అసోసియేషన్ బ్రాంచ్,నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 25.03. 2025 వ తేదీ పార్లమెంట్ లో వ్యాలిడేషన్ ఆఫ్ ఫైనాన్స్ బిల్లు ప్రవేశపెట్టి ఒక సంవత్సరం పూర్తయింది సందర్భంగా ప్రధాన డిమాండ్లను వ్యక్తం చేశారు. పెన్షన్ బిల్లుపై, ప్రమాదకరమైన ధృవీకరణ నిబంధనలను తొలగించాలి. 8వ వేతన సంఘం యొక్క తిరోగమన నిబంధనలను సవరించాలి. కొత్త పెన్షన్ విధానాలను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. బిఎస్,ఎన్,ఎల్/ఎం టి ,ఎన్ ,ఎల్ పెన్షనర్ల పెన్షన్ను 01.01.2017 నుండి అమలులోకి తేవాలి. ఈ.పీ.ఎస్-95 పెన్షన్ను కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల తరహాలో సవరించాలి. బ్యాంక్ పెన్షనర్ల పెన్షన్ను అప్డేట్ చేయాలి. నాలుగు లేబర్ కోడ్లను ఎత్తివేయాలి. పెన్షన్ కమ్యుటేషన్ రికవరీ కాలాన్ని 10 సం॥ల 8 నెలలకు తగ్గించాలి. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేసిన విధంగా అదనపు పెన్షన్ను మంజూరు చేయాలి. డి.ఎ/డి.ఆర్ ను బేసిక్ పే/పెన్షన్లో విలీనం చేయాలి. సీనియర్ సిటిజన్ల ప్రయాణ రాయితీలను పునరుద్ధరించాలి. 18 నెలల పెండింగ్ డి.ఎ/డి.ఆర్ తక్షణమే విడుదల చేయాలి, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జి రాజేంద్ర ప్రసాద్, వి రామమూర్తి, ఆర్ ఎస్ జ్ఞానశేఖర్, సహాయ కార్యదర్శులు టీ సుబ్రమణ్యం, బి రాజేంద్రన్, రవీంద్రబాబు, సి కృష్ణంరాజు, తిమ్మారెడ్డి, జయశీలన్, వెంకటరమణ, సలీం, జి జయంత్ కుమార్, సెక్రటరి, డివిజనల్ ప్రెసిడెంట్ తదితర పెన్షనర్లు పాల్గొన్నారు.




# గ్యాస్ పై అపోహలు సృష్టిస్తే కఠిన చర్యలు

## -గృహ సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వాడొద్దు

## -ఆర్డీవో ఆనంద్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

గ్యాస్ వినియోగంపై ఎవరైనా అనవసర ప్రచారాలు నిర్వహించి అపోహలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్యాస్ కొరత నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, గృహ గ్యాస్ వినియోగానికి సంబంధించి పెనుకొండ డివిజన్ లో ఎలాంటి కొరత లేదన్నారు. అయితే గ్యాస్ కొరత ఏర్పడుతున్న ఉద్దేశంతో కొంతమంది అధిక బుకింగ్ చేసుకోవడం వల్ల సాంకేతిక సమస్య ఏర్పడుతోందని, గ్యాస్ సరఫరాలో ఎలాంటి లోపాలు లేవన్నారు. గ్యాస్ బుకింగ్, సరఫరాలో ఇబ్బందులు ఎదురైతే పెనుకొండ డివిజన్ కమాండ్ కంట్రోల్ నెంబర్.7207465274లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. గృహ అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వాణిజ్య అవసరాలకు వినియోగించరాదన్నారు. అలా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఆర్డీవో హెచ్చరించారు. ఏ విధంగా గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు గృహ అవసరాల సిలిండర్లను వాణిజ్య అవసరాలకు విక్రయిస్తే ఆయా ఏజెన్సీలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలాల్లోని తహసిల్దార్లు, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ను ప్రతిరోజు గ్యాస్ ఏజెన్సీలో నిలువలను పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలను పంపాలన్నారు. అదేవిధంగా హోటళ్లు, రెస్టారెంట్లు, తోపుడుబండ్లపై నిర్వహించే హోటళ్లపై తనిఖీలు నిర్వహించి గృహ అవసర సిలిండర్లను వినియోగిస్తున్నట్లయితే నిత్యావసరాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆర్డీవో ఆనంద్ కుమార్ ఆదేశించారు.

# సిండికేట్‌గా మారిన గుత్తేదారులు

## -అధికారుల ఏలికలో ఆదాయాన్ని కోల్పోయిన పురపాలక సంఘం

## -గత ఏడాదితో పోల్చితే రూ. 15.76 లక్షలు నష్టం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఉన్న దినసరి కూరగాయల మార్కెట్ రోడ్డు మార్జిన్ లపై అమ్మకాల వస్తువులపై సొంతం వసూలు చేసుకోవడానికి, అదే విధంగా చిన్న పశువులు వాటి తోళ్ల మార్కెట్ పెద్ద పశువులు వాటి తోళ్ళ మార్కెట్ పరిగి బస్టాండ్ ఆవరణలోని ఖాళీ స్థలంలో వాహనాలకు ఫీజు వసూలుకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సమక్షంలో బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ బహిరంగ వేలంలో పాల్గొన్న గుత్తేదారులు సిండికేట్ గా మారి పురపాలక సంఘ ఆదాయానికి భారీగా గండి కొట్టారు. ఏకంగా జిల్లా సర్వోన్నత అధికారి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే ఇంత భారీగా నష్టం జరగడంపై పట్టణంలో అధికారుల ఏలికలో సైతం పురపాలక సంఘం పూర్తిస్థాయిలో ఆదాయం కోల్పోయిందన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. పట్టణంలోని పెద్ద కూరగాయల మార్కెట్ 2023 -24 ఆర్థిక సంవత్సరంలో రూ 41.50 లక్షలకు 24-25 ఆర్థిక సంవత్సరంలో 42 లక్షలకు 25 -26 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 64 లక్షల 30 వేలకు పాట దారులు దక్కించుకున్నారు. 2026 -27 ఆర్థిక సంవత్సరంలో ఈ మూడు సంవత్సరాల సరాసరిని కలుపుకొని సర్కారి వారి పాట రూ.50 లక్షలతో మున్సిపల్ కమిషనర్ బహిరంగ వేలం ప్రారంభించారు. కేవలం రూ. 25 వేలు మాత్రమే ఇందులో ఆదాయం వచ్చింది. చిన్న పశువుల మార్కెట్ కు సంబంధించి 2023 -24 ఆర్థిక సంవత్సరంలో రూ.6.36 లక్షలు, 24- 25 ఆర్థిక సంవత్సరంలో రూ. 7. 11లక్షలు, 25- 26 ఆర్థిక సంవత్సరంలో రూ. 7. 30 లక్షలు ఆదాయం వచ్చింది. అయితే 2025 -26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సర్కారి వారి పాట రూ. 7.25 లక్షలతో ప్రారంభమై కేవలం రూ.11,000 అధికంగా రూ 7.36 లక్షలతో ముగించారు. ఇక పరిగి బస్టాండ్ లో ఉన్న ఖాళీ స్థలంకు సంబంధించి 2023 -24 ఆర్థిక సంవత్సరంలో రూ.16.29 లక్షలకు 24-25 ఆర్థిక సంవత్సరంలో రూ.17.51లక్షలకు, 25 -26 ఆర్థిక సంవత్సరంలో రూ. 21.75 లక్షలకు పాటదారులు దక్కించుకున్నారు. 2026 -27 ఆర్థిక సంవత్సరంలో ఈ మూడు సంవత్సరాల సరాసరిని కలుపుకొని సర్కారి వారి పాట రూ. 18.52 లక్షలతో బహిరంగ వేలం ప్రారంభించారు. రూ. 20. 02 లక్షలకు అస్మాబాను దక్కించుకున్నారు. దీంతో గత సంవత్సరం పెద్ద కూరగాయల మార్కెట్ చిన్న పశువులు వాటి తోళ్ల మార్కెట్ పెద్ద పశువులు వాటి తోళ్ల మార్కెట్ పరిగి బస్టాండ్ ఖాళీ స్థలానికి సంబంధించి బహిరంగ వేలంలో రూ.94.57 లక్షలు ఆదాయం వస్తే ఈ సంవత్సరం నిర్వహించిన బహిరంగ వేలంలో నాలుగు మార్కెట్ ల నుంచి 78.81 లక్షలు వచ్చింది. దీంతో గత ఏడాదితో పోలిస్తే రూ 15. 76 లక్షలు పురపాలక సంఘానికి నష్టం వచ్చింది.

**బహిరంగ వేలం జరిగింది ఇలా....**

హిందూపురం పురపాలక సంఘంలో 2026 -27 ఆర్థిక సంబంధించి వివిధ మార్కెట్ల సుంకం వసూలు చేయడానికి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు. తొలుత పెద్ద కూరగాయల మార్కెట్ రూ. 50 లక్షలతో పాట ప్రారంభమై రూ 50.25 లక్షలకు మణి ధీరజ్ దక్కించుకున్నారు. పరిగి బస్టాండ్ ఖాళీ స్థలానికి స్థలానికి సంబంధించి రూ. 18. 52 లక్షలతో పాటు ప్రారంభమై 20. 02 లక్షలకు అస్మాబాను దక్కించుకున్నారు. చిన్న పశువులు మార్కెట్ సంబంధించి రు ఏడూ. 25 లక్షలతో పాటు ప్రారంభమై రూ.7.36 లక్షలకు మాహేజబీన్ దక్కించుకున్నారు. పెద్ద పశువులు మార్కెట్ కు సంబంధించి షిరిన్ రూ. 1. 18 లక్షలకు దక్కించుకున్నారు. మున్సిపల్ అధికారులు మూడు సంవత్సరాల నిర్వహించిన బహిరంగ వేలంలో 5 శాతం లాభం వచ్చినప్పటికీ రూ.19.44 లక్షలు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. అయితే ఈ సంవత్సరం పురపాలక సంఘం వారు వేసిన అంచనాల కన్నా తక్కువ ఆదాయం వచ్చింది. బహిరంగ వేలం అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, బహిరంగ వేలం ద్వారా వివిధ మార్కెట్లలో సుంకం వసూలు చేసుకోవడానికి దక్కించుకున్న పాట దారులకు కలెక్టర్ ఉత్తర్వులకు లోబడి వచ్చే ఆర్థిక సంవత్సరానికి అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ బహిరంగ వేలంలో మున్సిపల్ రెవెన్యూ అధికారిని విజయభారతి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభించాలి - పులివెందుల పట్ల పూర్తి నిర్లక్ష్యం

## - కూటమి ప్రభుత్వంపై మండిపాటు - తులసి రెడ్డి, లక్ష్మణ రెడ్డి

ప్రజాభూమి, కడప సిటీ :



పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డా.తులసి రెడ్డి, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి లు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పులివెందుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడం శోచనీయం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందే గత ప్రభుత్వం దాదాపు వంద కోట్లు విలువ చేసే యాభై ఎకరాల భూమిని ప్రభుత్వ వైద్య కళాశాలకీ కేటాయించి, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాలకు రూ.412 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఆసుపత్రి భవనాలు వందశాతం, 625 పడకల బోధన ఆసుపత్రి అన్న విధాల పూర్తైనట్లు తెలిపారు. ఎన్ఎంసి 2024-25 ఏడాదికి 50 సీట్లను కేటాయించిందన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం భవనాలు పూర్తి కాలేదని, ఫ్యాకల్టీ లేదని సాకుతో ఆ సీట్లను వద్దు అని లేఖ రాసిందన్నారు. దీంతో ఆ 50 సీట్లు కోల్పోయిందని, 2026-27 ఏడాదికి 150 ఎంబిబిఎస్ సీట్లు, 24 పీజీ సీట్లుకు ప్రయత్నమే చేయలేదని విమర్శించారు. పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలను 100 ఎంబిబిఎస్ సీట్లతో ఈ విద్యా సంవత్సరానికి ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని, పులివెందుల వైద్య కళాశాలను ఏమాత్రం పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. ఎన్ఎంసితో ప్రభుత్వం చర్చించి పులివెందుల వైద్య కళాశాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.సుబ్రమణ్యం, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, బండారు వెంకటేష్, రాజా, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- పాదచారుల క్రాసింగ్ వద్ద విధిగా సూచిక బోర్డులు, బ్లింకర్స్ పెట్టాలి
- రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుపై, అవసరాలపై సంయుక్త పునఃపరిశీలన చేయాలి




ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్టణం

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులంతా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీతో కలిసి బుధవారం సాయంత్రం కలెక్టర్ మీటింగు హాలులో ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశంలో భాగంగా ముందుగా డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమిషనర్ ఆర్.సి.హెచ్. శ్రీనివాసరావు గత రెండు సంవత్సరాలకు, ఈ ఏడాదికి సరిపోల్చుతూ నివేదికలను ప్రదర్శించారు. గతం కంటే ఇప్పుడు రోడ్డు ప్రమాదాలు తగ్గాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రథమంగా జిల్లాలో ఏర్పాటు చేసిన వేగ నియంత్రికల (స్పీడ్ బ్రేకర్స్)పై జీవీఎంసీ, ఆర్టీసీ, పోలీసు, రోడ్డు ట్రాన్స్ పోర్టు అధికారులు సంయుక్త పునఃపరిశీలన చేయాలని ఆదేశించారు. వాటి అవసరం ఎంత మేరకు ఉంది.. ప్రయోజనాలు, దుష్ప్రయోజనాలను బేరీజు వేయాలని సూచించారు. అవసరం లేని చోట తొలగించాలని చెప్పారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వాళ్లపై కఠినంగా ఉండాలని, నిబంధనల అమల్లో రాజీ పడొద్దని పేర్కొన్నారు. జాతీయ రహదారిలో పాదచారుల క్రాసింగ్ వద్ద విధిగా సూచిక బోర్డులు, వాహనాదారులకు కనిపించేలా బ్లింకర్స్ పెట్టాలని ఎన్.హెచ్.ఎ.ఐ. అధికారులను ఆదేశించారు. హనుమంతువాక జంక్షన్ విస్తరణ, అండర్ పాస్ నిర్మాణంపై చర్చించిన ఆయన జూ పార్కు నుంచి వచ్చే రోడ్డులో హనుమంతువాక సిగ్నల్ వద్ద ఫ్రీ లెఫ్ట్, కైలాసగిరి నుంచి ప్రయాణం చేసి హైవేకు చేరుకునే వైపు ఫ్రీ లెఫ్ట్ లను విస్తరించాలని సంబంధిత అధికారులకు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో స్పందించి, సహాయం చేసే వారికి నగదు ప్రోత్సాహకాలు అందించాలన్నారు. జీవీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన రోడ్డు, జంక్షన్ల విస్తరణ పనులు, డివైడర్ల నిర్మాణం, ఇనుప గ్రిల్స్ ఏర్పాటు పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఎయిర్ పోర్టు నుంచి గాజువాక వైపు వెళ్లే సర్వీసు రోడ్డు విస్తరణపై జీవీఎంసీ, ఎయిర్ పోర్టు అధికారులు చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రోడ్డుకు మధ్యలో ఎలాంటి ప్రచార బోర్డులు పెట్టరాదని జీవీఎంసీ అధికారులకు చెప్పారు. షాపింగ్ కాంప్లెక్సుల్లో సెల్లార్ పార్కింగులను ప్రోత్సహించాలని, అలా కాకుండా రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగు చేసే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని పోలీసు, జీవీఎంసీ అధికారులకు చెప్పారు. విశాఖ వ్యాలీ, పోర్టు రోడ్డులో నైట్ పెట్రోలింగ్ పెంచాలని, భవన వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ వేయకుండా పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లు ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా నియంత్రించాలని, అవసరమైతే కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు.

**స్పీడ్ లేజర్ గన్ లు సమకూర్చాలి.. లైసెన్సులు రద్దు చేయాలి : సీపీ**

రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు, నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు యంత్రాంగం నుంచి సహకారం కావాలని, ముఖ్యంగా స్పీడ్ లేజర్ గన్ లు కావాలని పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ కోరారు. రాత్రి పూట బైక్ రేసింగ్ లు చేసే వారిని కట్టడి చేసేందుకు అవి బాగా ఉపకరిస్తాయని పేర్కొన్నారు. అలాగే నిబంధనలు అతిక్రమించిన వారి లైసెన్స్ లు రద్దు చేసేందుకు రోడ్డు రవాణా సహకారం అందించాలని, చాలా మంది వివరాలు ఇచ్చినప్పటికీ కొంతమంది లైసెన్సులే రద్దు చేశారని గుర్తు చేశారు. మిగిలిన వాటిపై త్వరగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీసీపీ మణికంఠ చందోలు, డీటీసీ ఆర్.సి.హెచ్. శ్రీనివాసరావు, గాజువాక ఆర్టీవో సూర్యప్రకాశ్, ఆర్టీసీ ఆర్.ఎం. అప్పలనాయుడు, ఎంవీఐలు బుచ్చిరాజు, దుర్గాప్రసాద్, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం విలువైన సంపద యువత

## యువతరం పీస్ అంబాసిడర్లుగా ఎదగాలి - చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:–




ప్రపంచంలోని అన్ని దేశాలలో వృద్ధుల సంఖ్య నానాటికి పెరగడంతో ఆయా దేశాలు ఆందోళన చెందుతున్నాయని.. కానీ భారత్ లో యువత సంఖ్య అధికంగా ఉందని.. మన దేశానికి విలువైన సంపద యువత మాత్రమేనని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. భారత ప్రభుత్వం,కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో చిత్తూరు మై భారత్ కేంద్రం వారు చిత్తూరులోని విజయం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కాశ్మీర్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాశ్మీర్ లోని 6 జిల్లాల నుంచి 132 మంది యువతీ, యువకులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా చిత్తూరు జిల్లాకు విచ్చేసిన కాశ్మీర్ యువతీ,యువకులకు చిత్తూరు జిల్లా తరఫున సాదర స్వాగతం పలుకుతున్నామన్నారు. సువిశాలమైన భారత దేశంలో విలువైన ఖనిజాలు,గనులు ఎన్నో ఉన్నాయని తెలిపారు. అయితే వాటికంటే అత్యంత విలువైన యువతరం ఇక్కడ ఉందన్న విషయం ప్రపంచానికి తెలుసన్నారు. విభిన్న మతాలు,పలు సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలు ఉన్నప్పటికీ భారతీయులు అందరు కలిసి మెలిసి ఉండడం ప్రపంచాన్ని ఎప్పటికీ ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. అయితే ఇది ఓర్వలేని కొందరు యువతరాన్ని పక్కదారి పట్టిస్తూ దేశంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అలాంటి వారి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు.దేశ యువత పీస్ అంబాసిడర్లుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అప్పుడే దేశం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడాల్ మాట్లాడుతూ యువత ముఖ్యంగా ఉగ్రవాదం,నక్సలిజం, దురలవాట్లు తదితరాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్ తదితరాలను దరిదాపుల్లోకి రానివ్వవద్దని ఉద్బోధించారు. క్రమశిక్షణ, పట్టుదల కలిగి బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకుని దేశ ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు.విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ ఎం. తేజో మూర్తి మాట్లాడుతూ యువత అభ్యున్నతి కోసం మై భారత్ కేంద్రం వారు నిర్వహిస్తున్న అనేక రకాల కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు కూడా మనది భారత జాతి అని గుర్తుంచుకోవాలని తెలిపారు. యుక్త వయసులో మరింత అప్రమత్తంగా ఉండాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించాలని చెప్పారు. మై భారత్ స్టేట్ డైరెక్టర్ అన్సుమన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ కాశ్మీర్ యువత ఇక్కడి ఆచార వ్యవహారాలను ఇక్కడ అలవాట్లను,సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకుంటారని తెలిపారు. ఈనెల 24 తేదీ నుంచి 29 వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.మన యువత కాశ్మీర్ యువత ఆచార వ్యవహారాలు వారి సంస్కృతి సంప్రదాయాల గురించి అవగాహన పెంచుకోవడం జరుగుతుందన్నారు.ఇక్కడి పర్యాటక,చారిత్రాత్మక ప్రదేశాలను వారికి చూపించడం జరుగుతుందన్నారు. ఒకరి ఆహారపు అలవాట్లు మరొకరు ఎక్స్ఛేంజ్ చేసుకుంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ అకడమిక్ డైరెక్టర్ శైలజ మూర్తి , పరిపాలనాధికారి రాజగోపాల్ నాయుడు,చిత్తూరు మై భారత్ జిల్లా యువ అధికారి బి.ప్రదీప్ కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ ఎంసి బాబు రెడ్డి, మై భారత్ నేషనల్ యూత్ వాలంటీర్స్, విజయం వాలంటీర్స్, 450 మందికి పైగాకు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత క్రిస్టియన్ లను ఎస్సీ జాబితాలో చేర్చాలి

## - సిపిఎం డిమాండ్



మదనపల్లె, ప్రజాభూమి:–

దళిత క్రిస్టియన్ లను ఎస్సీలుగా పరిగణించకూడదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:పరిశీలించాలని సిపిఎం అన్నమయ్య జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం సిపియం జిల్లా కమిటీ తరపున జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు ఓ ప్రకటన విడుదల చేశారు. దళిత క్రిస్టియన్‌లను ఎస్సీలుగా పరిగణించకూడదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పున:పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై సుప్రీంకోర్టు లో అప్పీలు చేయాలని కోరుతున్నదన్నారు. సుప్రీంకోర్టు నిన్న వెలువరించిన తీర్పులో క్రైస్తవ మతంలో కులాలు ఉండబోవని, అందువల్ల దళిత క్రిస్టియన్‌లను ఎస్సీలుగా పరిగణించకూడదని పేర్కొనడం దురదృష్టకరమన్నారు. ఏ మతంలో ఉన్నా దళితులు అస్పృశ్యతకు, అంటరానితనానికి, వివక్షతకు గురవుతూనే ఉన్నారని గుర్తు చేశారు. క్రైస్తవ మతంలోకి మారిన వారిని సైతం అగ్రకులాల వారు దళితులుగానే పరిగణించి చిన్నచూపు చూస్తున్నారని తెలిపారు. వివిధ రూపాల్లో వివక్షతను ప్రదర్శిస్తున్నారన్నారు. కులవివక్షతో దాడులు జరుగుతున్నాయని వివరించారు. క్రైస్తవంలో సైతం వేర్వేరు కులాల వారు తమ ఉనికిని చాటుకుంటున్నారని వివరించారు.ఎస్సీ జాబితాలో ఉన్న వారందరూ కుల వివక్షతకు, అంటరానితనానికి గురవుతున్న వారేనన్నారు. ఏ మతంలో ఉన్నా ఇది మాసిపోవడం లేదని చెప్పారు. అందువల్ల దళిత క్రిస్టియన్ లను కూడా ఎస్సీలుగా పరిగణిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని కోరారు.

# నగర్ కమిషనర్ క్లాప్ వాహానా ల తనిఖీ

ప్రజా భూమి, కడప సిటీ:



బుధవారంకడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర మార్నింగ్ విజిట్‌లో భాగంగా నగర శివారులోని ప్రధాన రహదారుల వెంట పర్యటించారు. ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలసకీ దర్భంగా నగరంలో పరిశుభ్రత ను మెరుగుపరచేందుకు ఏ ర్పాటు చేసిన ప్రత్యేక బృందా లతో కలిసి రహదారుల ఇరువైపుల శుభ్రత కార్యక్రమాల ను పర్యవేక్షించారు. ఆయన పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కొద్ది సేపు పనిచెసి వారిలో ఉ త్సాహన్ని నింపారు.ఈ సంద ర్భంగా ఆయన బృందాల కు అవసరమైన దిశా నిర్దేశం చేస్త ప్రధాన రహదారుల వెంట పరి శుభ్ర వాతావరణంలో కార్యక్ర మాలు నిర్వహించి నగర శుభ్ర తను కాపాడాలని సూచించా రు. ఒంటిమిట్టబ్రహ్మోత్సవాల సందర్భంగా నగరానికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన వాతావ రణం కల్పించడం మన అంద రి బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా, క్లాప్ వాహనాల తనిఖీ నిర్వహించి చెత్త సేకరణ,తరలింపు విధానాన్ని రహ దారి మార్గమధ్యలో క్లాప్ వా హనాలు ఆపి పరిశీలించారు. చెత్తను సమయానికి సేకరించి సరైన విధానంలో తరలించాల ని సంబంధిత సిబ్బందికి అదేశాలు జారీ చేశారు.నగర పరి శుభ్రతపై ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని,అన్ని బృందా లు సమన్వయంతో పనిచేసి శుభ్రమైన కడప నగరాన్ని ని ర్మించేందుకు కృషి చేయాలని కమిషనర్ సంబంధిత అధికా రులకు తెలిపారు.

# డివైడర్ ను ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల రింగురోడ్డులో మంగళవారం రాత్రి గంగాప్రసాద్ ( అలియాస్ చిన్న) (32) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు పులివెందుల సీయోను పురం కు చెందిన గంగా ప్రసాద్ ద్విచక్ర వాహనంలో మంగళవారం రాత్రి తన భార్య స్వగ్రామమైన సంత కొవ్వూరుకు వెళ్లాలని బయల్దేరాడు. అయితే ఉలిమెల్ల రింగ్ రోడ్డు సమీపంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఉన్న డివైడర్ కు ఢీ కొనడంతో తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసు కున్న అటుగా వెళ్తున్న వ్యక్తులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన గంగా ప్రసాద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీరామ నవమికి ముస్తాబైన కోదండ రామాలయం

## ఘనంగా సీతారాముల కళ్యాణంకు ఏర్పాట్లు

ప్రజాభూమి,పులివెందుల

శ్రీరామనవమిని పురస్క రించుకుని పులివెందుల లోని నగరిగుట్టలో ఎంతో పురాతనమైన ప్రసిద్ధి గాంచిన కోదండ రామాలయంలో శుక్రవారం సీతారాముల కళ్యాణంకు ఏర్పాట్లు పూర్తి అయ్యా యని ఆలయ ధర్మకర్త రామచంద్రారెడ్డి, చెన్నారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి ఆలయ నిర్వాహ కులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందల పట్టణం నగరి గుట్టలో కొలువైన కోదండ రామాలయంలో శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్స రం లాగే ఈ సంవత్సరం కూడా సాంప్రదాయంగా వేద పండితులచే పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, సీతారాముల కళ్యాణం, మధ్యాహ్నం అన్నదానం, సాయంకాలం మేల వాయిద్యాల మధ్య డీజే తో కోలాహలంగా గ్రామోత్సవం తదితర పూజా కార్యక్రమాలు అత్యంత శోభాయమానంగా నిర్వహించడం జరుగుతుందని పులివెందుల పట్టణ చుట్టుపక్కల ప్రజలు రాములోరి కళ్యాణం వేడుకలు వీక్షించి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు.



# ప్రజాభూమి

జనరల్

గురువారం, మార్చి 26, 2026 12


## తాబేళ్లు ప్రకృతికి అమూల్యమైన వరం

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



ప్రజాభూమి ప్రతినిధి, కోడూరు: తాబేళ్లు ప్రకృతికి అమూల్యమైన వరమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం కోడూరు మండలం పాలకాయతిప్పలో ఏలూరు డివిజన్ అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సముద్రపు తాబేళ్ల పునరుత్పత్తి కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. గుడ్ల నుంచి బయటకు వచ్చిన 123 ఆలీవ్ రిడ్లే తాబేలు పిల్లలను సముద్రంలో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాబేళ్ళు ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడే ముఖ్యమైన జీవులు అన్నారు. ఇవి సముద్ర జీవ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సముద్ర తీరాలను ఆరోగ్యంగా ఉంచి తాబేళ్ళు జీవ వైవిధ్యాన్ని పరిరక్షిస్తాయన్నారు. భారతదేశంలో ఆలీవ్ రిడ్లే సముద్రపు తాబేళ్ల పరిరక్షణలో ఒడిస్సా, చెన్నై, విశాఖపట్నంతో పాటు హంసలదీవి సాగర తీరం కీలక భాగస్వామిగా నిలుస్తోందన్నారు. ఆలీవ్ రిడ్లే తాబేళ్ల జాతి పరిరక్షణకు ప్రభుత్వ సహకారంతో అటవీ శాఖ అధికారులు చేస్తున్న కృషి అభినందించారు. కార్యక్రమంలో వైల్డ్ లైఫ్ ఏలూరు డివిజన్ డీఎఫ్ఓ త్రిమూర్తుల రెడ్డి, అటవీ శాఖ రేంజ్ అధికారి ఎస్.వీ.కే.కుమార్, ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి టీ.నాగమణి, ఎఫ్.బీ.ఓ సత్యనారాయణ పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**ఎంపీ లాడ్స్ నిధులు రూ.30లక్షలు కేటాయించిన ఎంపీ ఆర్ కృష్ణయ్య**

ప్రజాభూమి ప్రతినిధి చల్లపల్లి:



చల్లపల్లి మండలం కొత్తమాజేరు పల్లెపాలెంలో బుధవారం నూతన కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టారు. గ్రామానికి చెందిన హైదరాబాద్ నివాసి మాజేటి భీమ శంకరరావు చొరవతో తెలంగాణ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఎంపీ లాడ్స్ నిధులు రూ.30లక్షలతో ఈ భవనం నిర్మాణం చేపట్టారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విచ్చేసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు బండి నాగార్జున, టీడీపీ నాయకులు బొర్రా అగ్గిరాముడు, మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి రామారావు, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలశెట్టి బాల నాగేశ్వరరావు, కళ్లేపల్లి లక్ష్మణ, తమ్ము మనోజ్, తిరుమలశెట్టి రాజశేఖర్, రవితేజ, కొక్కిలిగడ్డ సుబ్బారావు, తిరుమలశెట్టి రాజారావు, తమ్ము నాగేశ్వరరావు, తిరుమలశెట్టి లక్ష్మణ, తలుపుల శ్రీనివాస్, వడుగు లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, ఆడుసుమిల్లి భాస్కరరావు, పల్లెపాలెం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## రుక్మిణి సత్యభామ సమేత నూతన మదన గోపాల స్వామి దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



అవనిగడ్డ/ మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి

మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లి గ్రామంలో వేంచేసి యున్న రుక్మిణి సత్యభామ సమేత మదన గోపాల స్వామి వారి దేవస్థానం నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు హాజరయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.పురాతనమైన ఆలయం ఎంతో విశిష్టత కలిగిన ఈ ఆలయ అభివృద్ధికి పాలకవర్గం అంకితభావంతో కృషి చేయాలని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఆలయ ప్రాశస్త్యాన్ని మరింత పెంపొందించేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు దేవస్థానం నూతన చైర్మన్ అరజా వెంకట సుబ్బయ్యను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కనపర్తి శ్రీనివాసరావుకు ఆలయ మర్యాదలతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు.



## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారుల దర్యాప్తు

**మచిలీపట్నం ఏ ఎం వి ఐ ఇంట్లో ఏసీబీ దాడులు**



**కోట్ల ఆస్తుల గుర్తింపు**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి. ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మచిలీపట్నం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పిల్లట్ల లోకనాథ ప్రసాద్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఈ కేసు నమోదు చేసినట్లు అధికా రులు తెలిపారు.దర్యాప్తులో భాగంగా విజయవాడలో ఉన్న నిందితుడి ఇల్లు, అతని సోదరుడి ఇల్లు, అలాగే మచిలీపట్నంలోని కార్యాలయంలో ఒకేసారి దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో ఆస్తులకు సంబంధించిన పత్రాలు సహా, కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు.దాడుల్లో బయటపడిన ఆస్తుల్లో విజయవాడలో మూడు ఇళ్లు, గుణదలలో ఒక హౌస్ సైట్, సూర్యాపేట జిల్లా మునగాల గ్రామంలో 2.75 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నాయి. అదనంగా 450 గ్రాముల బంగారం,1.49 కిలోల వెండి, 2.54 లక్షల రూపాయల నగదు, రెండు కార్లు, మూడు మోటార్ సైకిళ్లు గుర్తించారు. 18.80 లక్షల రూపాయల బ్యాంకు డిపాజిట్లు, బ్యాంక్ ఖాతాలో 40 వేల రూపాయలు బ్యాలెన్స్ కూడా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.ఇంకా దర్యాప్తు కొనసాగుతుండగా ఒక లాకర్ 'కీ' కూడా గుర్తించారు. త్వరలో ఆ లాకర్‌ను కూడా తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి నిందితుడిని అరెస్ట్ చేసి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు.పిల్లట్ల లోకనాథ ప్రసాద్ 1995లో ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి, 2015 లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం మచిలీపట్నం ఆర్టీఓ కార్యాలయంలో పనిచేస్తున్నారు.ప్రజలు అవినీతి సంబంధిత సమాచారం ఉంటే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 లేదా ఇతర అధికారిక మార్గాల ద్వారా తెలియజేయాలని అధికారులు కోరారు.

## మహిళా సాధికారతకు 'కూటమి' ప్రభుత్వం పెద్దపీట: మంత్రి కందుల దుర్గేష్




**విజయవాడలో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఉద్యమి టు ఉన్నతి' ఎగ్జిబిషన్-2026 సందర్భన**

**ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని పేర్కొన్న మంత్రి దుర్గేష్**

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధి మరియు వారి ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్ అవకాశాలను కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కేంద్ర ఎంఎస్ఎంఈ శాఖ మద్దతుతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజయవాడ సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన "ఉద్యమి టు ఉన్నతి" - ఎగ్జిబిషన్ 2026ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఎగ్జిబిషన్‌లోని వివిధ స్టాళ్లను సందర్శించి, ఉత్పత్తుల తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అరకు ఆర్గానిక్ మిల్లెట్స్, వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద హస్తకళలు, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు మరియు ఈవీ ఛార్జింగ్ వంటి సాంకేతిక ఆధారిత స్టాళ్లను మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ చిన్నతరహా పరిశ్రమలను పబ్లిక్ సెక్టార్ యూనిట్లు (PSUs), B2B మరియు B2C మార్కెట్‌లతో అనుసంధానించడం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం మేరకు ఆంధ్రప్రదేశ్‌లో "ప్రతి ఇంటికొక పారిశ్రామికవేత్త"ను తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా లక్షలాది మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది, ప్రతి కుటుంబంలో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన మరియు పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ మహిళా పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి నిర్వహించి, వారు ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు వారి విజయగాథలను అడిగి తెలుసుకున్నారు. మెప్మా, డ్వాక్రా మహిళల భాగస్వామ్యం మరియు టెక్నాలజీ వినియోగంపై మంత్రి దుర్గేష్ ప్రశంసలు కురిపించారు.



## వంట గ్యాస్ బుకింగ్ కి సమయ నిర్దేశం



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

సిలిండర్ల కొరత కారణంగా, వంటగ్యాస్ బుకింగ్ కోసం చమురు కంపెనీలు కఠినమైన నిబంధనలను అమలు చేశాయి. నిర్దేశించిన కనీస సమయ వ్యవధి కంటే ముందు చేసిన బుకింగ్‌లు సిస్టమ్ ద్వారా స్వయంచాలకంగా నిరోధించబడతాయి.

డబుల్ సిలిండర్ కనెక్షన్: బుకింగ్‌ల మధ్య 35 రోజులు తప్పనిసరిగా వేచి ఉండాలి.

ఉజ్వల కనెక్షన్: బుకింగ్‌ల మధ్య 45 రోజులు తప్పనిసరిగా వేచి ఉండాలి.

సింగిల్ సిలిండర్ కనెక్షన్: బుకింగ్‌ల మధ్య 25 రోజులు తప్పనిసరిగా వేచి ఉండాలి

## ఏ బిడ్డ అనాధగా మిగిలిపోకూడదు

**కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



ఏ బిడ్డా అనాదిగా మిగిలిపోకూడదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారదత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్న దంపతులు ఎంతో మందికి ఆదర్శనీయులని, ఏ బిడ్డా అనాథగా మిగిలిపోకూడదని కలెక్టర్ అన్నారు.కెనడాకు చెందిన ప్రశాంత్ నంబిసన్ శృధా సుందరం దంపతులు 2021 సంవత్సరంలో కారా పోర్టల్‌లో దత్తత నమోదు చేసుకున్నారన్నారు .బుద్దవరం శిశుగృహం లో ఆశ్రయం పొందిన సత్యం బాబు, భవాని అనే ఇద్దరు పిల్లలను (తోబుట్టువులు) దత్తత ఇవ్వటం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎం.ఎన్. రాణి, డిసిపిఓ కిషోర్,ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి కమిషన్ రికమండేషన్లు పెన్షనర్లు అందరికీ అమలు చేయాలి.!

**పెన్షనర్లను విభజించి పాలించడం అన్యాయం**

**జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేసిన పెన్షనర్లు**

మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో

2025 మార్చి 25న ప్రవేశపెట్టిన ఆర్థిక సవరణ బిల్లులో భాగంగా పెన్షనర్స్ సవరణలు చేర్చి పార్లమెంట్లో ఆమోదించడం జరిగిందని, ఒకసారి బిల్లు పాస్ అయి రాష్ట్రపతి ముద్రపడితే అది చట్టంగా అవుతుందని, మార్చి 29 న గెజిట్ పబ్లికేషన్ చేసి జీవో గా ఇవ్వడం కూడా జరిగిందని పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షు లు కారుమూరి రాజేంద్రప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక కలెక్టరే ట్ వద్ద పెన్షనర్స్ 9వ పిఆర్సి కమిషన్ రికమండేషన్లు అమలు చేయడం అనేది కేంద్ర ప్రభుత్వం వారి చేతుల్లోకి తీసుకుంటూ దేశం లోని 70 లక్షల మంది పెన్షనర్ షాక్కులను కాలరాసే ప్రయ త్నంలో కేంద్ర ప్రభుత్వ ధోరణిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మనదేశంలో ఓపిఎస్ పెన్షన్స్ పొందుతున్న పొందబోయే వారందరికీ 25 మార్చి 1వ తేదీ దుర్దినం అని, ఆ బ్లాక్ డే రోజు పార్లమెంటులో వాలిడేషన్ యాక్ట్ ఆమోదించిన రోజుగా చీకటి దినంగా పరిగణించామని అన్నారు. ఆ చట్ట ప్రకారం ఒకటి ఒకటి 2026 ని పరిధిలోకి తీసుకొని పెన్షనర్లను విడదీసి రాబోయే జనవరి 2026 నుండి 9వ పిఆర్సి కమిషన్ రికమండేషన్లు అమలు చేయడమనేది వారి చేతుల్లోకి తీసుకుంటూ దేశంలోని 70 లక్షల మంది పెంచిన హక్కులను కాలరాసే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వ ధోరణిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లు అందరూ పే రివిజన్ సౌకర్యాన్ని పొం దాలని భవిష్యత్తులో ప్రస్తుతం తీసుకుంటున్న పెన్షన్ పెరుగుదల ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ సౌకర్యాలు పిఆర్సి సౌకర్యాలు అందరికీ పునరుద్ధరించేలాగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెన్షనర్స్ హక్కులను కాలరాయడానికి నిరసనగా పెన్షనర్స్ సామూహిక నిరసన కార్యక్రమాన్ని చేపట్టవలసి వచ్చిందని, ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్ ఫెడరేషన్ వారి ఇచ్చిన పిలుపుమేరకు నేడు కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాజేంద్రప్రసాద్ తెలి పా రు.ఈ యాక్ట్ ద్వారా కేంద్ర ప్రభు త్వం పెన్షనర్లను వర్గీకరించే అధి కారం పొందిందని ప్రస్తుతం ఓ పి ఎస్ పెన్షన్ పొందుతున్న కేంద్ర ప్రభు త్వ పెన్షనర్స్ జనవరి 2026 నుండి అ మలు చేయబోతున్న ఎనిమిదవ సిపిసి నందు కమిషన్ ఇచ్చే రికమండేషన్ కు అనర్హులవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓపిఎస్ పెన్షనర్లు అందరికీ పిఆర్సి ప్రయోజనాలు అందేలా చూడాలని, విభజించి పాలించడం, న్యాయం కాదని పే రివిజన్ సదుపాయం కోల్పోకుండా అందరికీ కల్పించాలని భవిష్య త్తులో ప్రస్తుతం తీసుకుంటున్న పెన్షన్ పెరుగుదల ఉండక పోవడం వల్ల పెన్షనర్లు తీవ్రంగా నష్టపోతారని అన్నా రు. అనుబంధంగా ఉన్న ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరే షన్ పిలుపుమేరకు నేడు కలెక్టరేట్ వద్ద నిరసన చేస్తున్నట్లుగా తెలిపారు.సిహెచ్ ఆశీర్వా దం వి ఆదినారాయణ వి కృష్ణారావు భాస్కరరావు పెద్ద ఎత్తున పెన్షనర్లు పాల్గొన్నారు.



## ఎస్ ఎస్ సి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

బుధవారం నిర్వహించిన ఎస్ఎస్ సి ఫిజికల్ సైన్స్ పరీక్షా కేంద్రాలను కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు ఆకస్మికంగా సందర్శించారు. అలాగే సుబ్బారావు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను కూడా బుధవారం నాడు సందర్శించారు. ఆయన పామర్రు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పామర్రు ఏ, బి సెంటర్ లను ఉయ్యూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉయ్యూరు ఎ, బి సెంటర్లు, వి ఆర్ కే యం హైస్కూల్ ఉయ్యూరు, ఫ్లోరా హై స్కూల్ ఉయ్యూరు, అసిసి హైస్కూల్ పామర్రు రెగ్యులర్ పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఉయ్యూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న రెండు ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రాలను కూడా సందర్శించారు. పరీక్షలలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు.మొత్తం 9 ఎస్ ఎస్ సి పరీక్షా కేంద్రాలను సందర్శించిన అనంతరం, పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు,భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.





## ప్రభుత్వ' బడి '.. వీరికి విలువైన 'గుడి'.!

**అందరికీ ఆదర్శం ఈ ఉపాధ్యాయులు.!**

**ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ప్రయోజకులైన వీరి పిల్లలు.!**

మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో

ప్రభుత్వ బడి ఆ తల్లిదండ్రులకు విలువైన గుడి.ఎవరి పిల్లలైనా, వారు ఉన్న స్థానం నుండి ఉన్నత స్థానంలోకి ఎదగాలని కోరుకోవడం సహజం. కూలీ పిల్లలైన, కోటీశ్వరుల పిల్లలైనా వారి బిడ్డలకు విద్యే పునాది. ప్రస్తుత రోజుల్లో కూలి పనులు చేసుకుంటూ కూడా తమ బిడ్డల్ని కాన్వెంట్లకు పంపుతూ వారు ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశించే వాళ్లు ఎక్కువగా ఉన్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న కొంతమంది తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్చకుం డా, ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపిస్తు న్నారు. నిరుపేదలైన తమ పిల్లలు ఉన్నత స్థితికి ఎదగాలనే భ్రమలో వేలకు వేలు కాన్వెంట్ ఫీజులకు ధారపోస్తున్నారు. ఇంగ్లీషు భాష పట్ల మక్కువతో, "మమ్మీ" 'డాడీ' కల్చర్ కి పట్టం కడుతున్నారు. చాలామంది తల్లిదండ్రులు ప్రస్తుత రోజుల్లో కాన్వెంట్ల వైపే ఎక్కువగా మొ గ్గు చూపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ బిడ్డల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చి, వారు ఉన్నత స్థితికి ఎదిగేలాగా ప్రోత్సాహాన్ని అం దిం చిన, ఈ తల్లిదండ్రులు అభినందనీయులు. ఈ భా ర్యాభర్తలు ఇరువురూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులే. దాదాపు 30 సంవత్సరాలకి పైగా ప్రభుత్వ పాఠశాలలోనే పనిచేస్తున్నారు. వీరు ఏ పాఠశాలలో పనిచేస్తే ఆ పాఠశాలలోనే వీరి పిల్లలను చేర్చడం వీరి నైజం. అలా ఉన్నత స్థితిలోకి చేరి సంస్కారం, సంయమనంతో, వెలుగొందడం నిజంగా ఆ తల్లిదండ్రుల అదృష్టం.

**ఇరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులే:**

గుడివాడ శ్రీహరి పెడన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా, ఈయన భార్య శరత్ రమణి గూడూరు మండలం పోసిన వారి పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. వీరికి ఇరువురు సంతానం.

**తెలుగు మీడియంలోనే బిడ్డల ప్రస్థానం:**

వీరి అబ్బాయి గుడివాడ ప్రశాంత్ ఐదో తరగతి వరకు కోసూరు ప్రభుత్వ పాఠశాలలోనూ, ఆరవ తరగతి నవోదయ పాఠశాలలోనూ, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ రాంజీ ఉన్నత పాఠశాల మచిలీపట్నం నందు, ఇంటర్మీడియట్ ఆర్కే కాలేజీలో,తదుపరి జేఎన్టీయూ హైదరాబాద్ లో సివిల్ ఇంజనీరింగ్ చేసి రెండు సంవత్సరములు పైగా టిసిఎస్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేసి,ఎమ్మెస్ అనంతరం అమెరికాలో ప్రిన్సిపల్ డేటా సైంటిస్ట్ గా అమెరికాలోని పెన్సిల్వేనియాలో అత్యున్నత స్థాయిలో పని చేస్తున్నాడు. అలాగే వీరి అమ్మాయి గుడివాడ శ్రీ రమ్య ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం లోనే చదివి ప్రస్తుతం అమెరికన్ కంపెనీ అట్లాంటా, హైదరాబాదు నందు పనిచేస్తోంది. శ్రీరమ్య ఒకటి, రెండు తరగతులు రాంజీ ఉన్నత పాఠశాలలోనూ, మూడు,నాలుగు తరగతులు గూడూరు మండలం ఈదుముడి ప్రాథమికోన్నత పాఠశాలలోనూ,ఐదో తరగతి స్థానిక శిశువిద్య మందిరంలోను, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు రుస్తుంబాదా గర్ల్స్ హై స్కూల్ నందు చదివి, పదవ తరగతిలో 10కి 10 జిపిఎ సాధించింది. తదుపరి ట్రిపుల్ ఐటీ నూజివీడులో చదివి 9.1 జిపిఏ తో మంచి ఫలితం సాధించి, క్యాంపస్ సెలక్షన్లో 45,000/- రూపాయల జీతంతో మొట్టమొదటగా ఉద్యోగ ప్రస్థానంలో తొలి అడుగులు వేసింది. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో అమెరికన్ టెలిగ్రాఫ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ హైదరాబాదులో అత్యంత ప్రతిభ చూపి 2023 అక్టోబర్ లో ఫుల్ టైం జాబు, సాధించింది. శ్రీరమ్య కి ట్రావెలింగ్ అంటే అభిరుచి. కొత్త కొత్త ప్రదేశాలు చూడాలని, కొంగొత్త విషయాలు కనిపెట్టాలని శ్రీ రమ్య తపన.

**ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు:**

తమ బిడ్డలిద్దరినీ ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఈ తల్లిదండ్రులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రశంసించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ బిడ్డల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చడం శుభపరిణామం అన్నారు.ఈ సందర్భంగా మీడియా ఈ దంపతులను పలకరించగా, శరత్ రమణి మాట్లాడుతూ తాము మొదటి నుండి తమ బిడ్డల్ని తాము పని చేసిన పాఠశాలలోనే చదివించామని, ముఖ్యంగా పదవ తరగతి వరకు తెలుగు మీడియంలోనే చదివించామన్నారు. పాఠశాల అనంతరం ఏ విధమైన ట్యూషన్లు పెట్టకుండా తమ బిడ్డల పర్యవేక్షణ బాధ్యతలు తామే చూసుకున్నామన్నారు. అందరు పిల్లలతో సమానంగా తమ పిల్లలు కూడా చదవాలనే సదుద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చామన్నారు. కుల,మత,వర్గ భేదాలు లేకుండా తమ పిల్లల్ని పెంచాం అన్నారు. తమ పిల్లలు కూడా సక్రమంగా చదివి ఉన్నత మార్గంలో స్థిరపడడం తమకు ఆనందదాయకంగా ఉందని మండవ వెంకట హిమ శరత్ రమణి అన్నారు.తెలుగు మీడియంలో చదివిన ఈ బిడ్డలు నిజ్జంగా రత్నాలై ప్రకాశించారు. ఏ మీడియంలో చదివాం? అనేది ప్రధానం కాదు. మాతృభాషతో బాటు,ఇంగ్లీష్ భాషను కూడా నేర్చుకుంటూ, ఉన్నత స్థానానికి ఎదగొచ్చని వీరి బిడ్డలు నిరూపించారు. ఎందరికో ఆదర్శంగా నిలిచిన ఈ దంపతుల కృషి అజరామరం. కొంతమంది బిడ్డలు ఇంగ్లీష్ కాన్వెంట్ లో చదివినా సరైన స్థితిలో రాణించలేరు. బిడ్డలు సక్రమంగా రాణించాలి అంటే తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పర్యవేక్షణ కూడా అత్యంత అవసరం. ముఖ్యంగా నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసం అత్యంత ఆవశ్యకం. నేడు ప్రభుత్వ పాఠశాలలలో ఎందరో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారు. ప్రభుత్వం కూడా విద్యార్థినీ విద్యార్థులకు 'అమ్మ ఒడి' మధ్యాహ్నం భోజన పథకం, యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, తదితరాలను ఉచితంగా అందిస్తూ వారి భవితకు బాటలు వేస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, కూలి,నాలి చేసి రోజులు గడిపే కష్టజీవులు కూడా తమ బిడ్డల్ని ప్రభుత్వ పాఠశాలల వైపు పంపితే ఆ పాఠశాలలు బలోపేతం అవ్వడమే కాకుండా, ఆ చిన్నారుల జీవితం సవ్యంగా,భవ్యంగా, దివ్యంగా, వెలుగొందుతుంది.

## భద్రాద్రి రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు**

**పాల్గొన్న దేవస్థాన చైర్మన్ శ్రీమంతు రాజా యార్లగడ్డ రాజశ్రీ దేవి శ్రీ ప్రసాద్ తదితరులు**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక రుస్తుంబాద భద్రాద్రి శ్రీ రామాలయ దేవస్థానం నందు బుధవారం రాత్రి స్వామివారి ఊరేగింపు పురవీధుల్లో ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా స్వామివారిని భక్తులు తండోపతండాలుగా దర్శించుకుని తరించారు. దేవస్థాన ఈవో వై శిరీష ఏర్పాట్లను పర్యవేక్షించారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# ఆంధ్రప్రదేశ్‌లో తొలి ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను అందుకున్న పంచాయతీగా రావులపాలెం

## కేరళ బృందం చేతుల మీదుగా గ్రామ పంచాయతీకి అందజేత



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ప్రపంచ నాణ్యత ప్రమాణాలను ప్రతిబింబించే ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం గ్రామపంచాయతీ సాధించడం విశేషంగా నిలిచింది. కేరళ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో తొలి ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను అందుకున్న పంచాయతీగా రావులపాలెం గుర్తింపు పొందింది. గత కొద్ది నెలలుగా పంచాయతీ చేపట్టిన కృషి ఫలితంగా ఈ సర్టిఫికేషన్ దక్కింది. రాష్ట్రవ్యాప్తంగా 24 పంచాయతీలు ఈ గుర్తింపుకు ఎంపికైన ప్పటికీ, తొలి సర్టిఫికెట్ రావులపాలెం పంచాయతీకి రావడం ప్రత్యేకతను సంతరించుకుంది. గత మూడు రోజులుగా కేరళకు చెందిన ఐఎస్ఓ ఆడిట్ బృందం పంచాయతీ పరిధిలో విస్తృతంగా పరిశీలనలు చేపట్టింది. బృందంలోని ప్రతినిధులు ప్రేమానంద్, సలీం, రాష్ట్ర పంచాయతీరాజ్ కోఆర్డినేటర్ ఇమామ్ తదితరులు మొత్తం 98 రికార్డులను సమీక్షించారు. పౌర సేవలు, పరిపాలనా విధానం, అభివృద్ధి కార్యక్రమాలు, రికార్డు నిర్వహణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పంచాయతీని ఐఎస్ఓ ప్రమాణాలకు అర్హంగా గుర్తించారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డ్రాఫ్ట్ సర్టిఫికెట్‌ను అందజేశారు. అధికారిక సర్టిఫికెట్ ఢిల్లీ నుంచి వారం రోజుల్లో అందనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేరళ బృందం ప్రతినిధులు మాట్లాడుతూ, రావులపాలెం పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, పారదర్శక పరిపాలన ఇతర పంచాయతీలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఇకపై రాష్ట్ర నలు మూలల నుంచి రావులపాలెంకు అధ్యయన పర్యటనలు పెరుగుతాయని పేర్కొన్నారు. సర్పంచ్ తాడేపల్లి నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, జడ్పీటిసి కుడిపూడి శ్రీనివాస్, చిలువూరి సతీష్ రాజు, సాకా ప్రసన్న కుమార్, కొట సోమేశ్వరరావు, కెవి సత్యనారాయణ రెడ్డి, డిడివో ఎస్.టి.వి. రాజేశ్వరరావు, ఎంపిడివో చాగంటి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపిడివో వి.వి. నాగవీరేష్, అమర్‌నాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధు లు, అధికారులు, సిబ్బంది, దాతలు, ప్రజల సమిష్టి కృషి వల్లే ఈ గౌరవం సాధ్యమైందని తెలిపారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్ సేవలను ప్రశంసించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## ధూళిపాళ్ల నరేంద్ర కుమార్తె వివాహానికి మంత్రి కందుల దుర్గేష్ హాజరు



ప్రజా భూమి ప్రతినిధి–గుంటూరు

గుంటూరు రింగ్ రోడ్డు సమీపంలోని శ్రీ కన్వెన్షన్ లో బుధవారం జరిగిన టీడీపీ సీనియర్ నాయకులు, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుకకు మంత్రి కందుల దుర్గేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు నాగసాయి వైదీప్తి, కెవిన్ రామ్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు నిండు నూరేళ్లూ అన్యోన్యంగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు.

# జ్యోతుల కుటుంబం ఎల్లప్పుడూ పేదల పక్షమే!

- మాజీ ఎంపీ తోట నరసింహం ఆరోపణలు మానుకోవాలి
- నరసింహం లెటర్ హెడ్ పై రాసేస్తే ఇళ్ల స్థలం ఇస్తా
- టీ డీ పి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

జ్యోతుల కుటుంబం ఎల్లప్పుడూ పేదల పక్షమేనని కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై సి పి నేత తోట నరసింహం జగ్గంపేట లో ఇళ్ళ స్థలాలు విషయంపై అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు. లారీ డ్రైవర్లు కోసం 6 ఎకరాలు సేకరించి 4 ఎకరాల లో 170 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని చెప్పారు. కానీ 20 సంవత్సరాలు అయినప్పటికీ నేటికి అక్కడ ఇళ్లు కట్టుకోలేదని, పేద ప్రజలకు తానే తిరిగి 40 మందికి పట్టాలు ఇచ్చానని స్పష్టం చేశారు. అక్కడ అర్హులు ఎంత మంది ఉన్న, వారందరికీ స్థలాలు ఇచ్చేందుకు సిద్ధమేనని స్పష్టం చేసారు. పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు పట్టాలు ఇవ్వడం లో తప్పేమిటని ప్రశ్నించారు. అర్హులు అయినా వారు ఉంటే తోట నరసింహం లెటర్ హెడ్ పై వారి పేర్లు ఇస్తే వారికి స్థలాలు ఇస్తామని స్పష్టం చేసారు . వై సి పి నాయకులే ఆయా స్థలాలు లొ రియల్ ఎస్టేట్ చేస్తున్నారని విమర్శించారు.

# నిడదవోలు నారాయణలో ఘనంగా స్నాతకోత్సవం

- ఉత్తీర్ణులకు పట్టా ప్రధానం
- అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

స్థానిక రామ్ నగర్ లో గల నారాయణ ఒలింపియాడ్ స్కూల్ నందు పాఠశాల యాజమాన్యం విద్యార్థుల స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించింది. విద్యార్థులు నిరంతరం తమ చదువుల పట్ల పోరాట ప్రతిభను కనబర్చి శ్రద్ధగా విద్యను అభ్యసించే క్రమంలో ప్రొత్సాహం కల్పించేందుకు ఈ స్నాతకోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తాం అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్ ప్రసాద్ అన్నారు. వాస్తవిక పోటీ ప్రపంచంలో తమ పిల్లలు ఏరంగంలోనైనా అందెవేసిన చేయగా మార్చ దానికి వీలుగా విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించడానికి స్నాతకోత్సవము నిర్వహిస్తున్నామని సంస్థల క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్నారు. అండర్ కిండర్ గార్డెన్(యూ.కె.జి) నుండి ఒకటవ తరగతి విద్యను అభ్యసించడానికి వెళ్లే చిన్నారులకు ప్రత్యేకంగా స్నాతకొత్సవము నిర్వహించారు. విద్యార్థులు చదివిన తరగతిలో ఉత్తీర్ణత సాధించినట్లుగా అర్హతపత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చేతులమీదుగా పట్టా ప్రధానం చేశారు. విద్యార్థులు తరగతి గదిలో క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తున్న విధానమును మరియు సహ విద్యార్థులతో మెలిగిన కొన్ని సందర్భాలను విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు కళ్ళకు కట్టినట్లు విచ్చేసిన తల్లిదండ్రులకు వర్ణించారు. తల్లి దండ్రులు ఆనంద పరవశ్యమయ్యారు. ఈ సందర్భంగా డిగ్రీ పట్టా తీసుకొని వాస్తవ ప్రపంచంలో ఉద్యోగ ప్రయత్నం చేయాల్సిన పరిస్థితులను కళ్ళకు కట్టినట్లుగా సంస్థల ప్రైమరీ కో–ఆర్డినేటర్ రాణి ప్రదీపిక వివరించారు. నారాయణ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు మరియు ఎటువంటి పోటీపరిక్షలనైనా దృఢంగా ఎదుర్కొని విజయం సాధించేందుకు నారాయణ విద్యా విధానం రూపొందిందని సంస్థల డి.జి.ఎం.రామిరెడ్డి అన్నారు. తల్లిదండ్రులకు తమపిల్లలు చిన్ననాటినుంచి విజయాలు సాధించాలని కోరిక ఉంటుంది,ఆకోరికలకు సమాధానం ఒక్క నారాయణ పాఠశాల మాత్రమే అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. కార్యక్రమంలో అందంగా తీర్చిదిద్దినందుకు పాఠశాల ప్రి– ప్రైమరీ ఇంచార్జి విజయకుమారి,ప్రి ప్రైమరీ అధ్యాపక బృందం గౌతమి, దివ్య, శ్యామల, తేజ శ్రీ, చంద్రావతి, ఫణి కుమారి, శృతి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బందిని యాజమాన్యం తరుపున ఆర్ అండ్ డి హెడ్ మరియా పాట్రిక్ ప్రశంసించారు.

## శ్రీరామనవమి వేళ అభయ కోదండ రామాలయంలో మూడు రోజుల భక్తి వైభవం



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఈ నెల 27న శ్రీరామనవమి సందర్భంగా ఆగిరిపల్లి విజయవాడ రోడ్డులోని శ్రీ అభయ కోదండ రామాలయంలో మూడు రోజుల పాటు భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం పసుపు కొట్టడం, అభిషేకం, తదుపరి రోజు సీతారాముల కళ్యాణం, మూడవ రోజు వసంతోత్సవం, ఉయ్యాల సేవలు జరుగుతాయి. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించాలని వారు కోరారు.

### నాన్ రెసిడెన్స్ పేరుతో

# నరకయాతన అనుభవిస్తున్న నిర్వాసిత ప్రజలు.

- వందలసార్లు ఆధారాలు చూపించాం.
- అధికారులను, ప్రజాప్రతినిధులను పలుమార్లు కలిసిన ఫలితం శూన్యం.
- దీనవేదనలో నిర్వాసితులు.

ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు

రాష్ట్రానికి జీవనాడిగా పాలక ప్రభుత్వాలు పేర్కొంటున్న పోలవరం ప్రాజెక్టు విషయంలో సర్వం కోల్పోయి నిర్వాసితులుగా మారే ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ఏనాడో ఓ అధికారి చేసిన నిర్వాకం నిర్వాసితుల పాలిట శాపంగా మారింది. స్థానికులై ఉండి, ప్రాజెక్టులో భూములు, గృహాలు కోల్పోయి. వాటికి ప్రభుత్వం నుంచి పరిహారం పొందినప్పటికీ, ఆర్ అండ్ ఆర్ విషయానికి వచ్చేసరికి అనర్హులుగా కేటాయించడంలో అర్థమే లేదన్న ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. 2007 సంవత్సరం నుంచి పోలవరం ప్రక్రియ ముంపు మండలాల్లో మొదలైంది. అప్పటినుంచి వరుస సర్వేలు ,పరిహారాలు ప్రభుత్వం నుంచి అందుతూనే ఉన్నాయి. కాగా అప్పుడు ఇక్కడ ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించిన ఓ ఐఏఎస్ అధికారి , ముంపు గ్రామాలలో స్థానికంగా లేని వారి పేర్లను తనకు గోప్యంగా పెడితే ,పేరుకి పదివేల రూపాయలు పారితోషకం ఇస్తానని, ఈ విషయం ఎవరికీ తెలవనివ్వనని ప్రకటన ఇవ్వడం జరిగింది. దీనిని ఆసరాగా తీసుకున్న ఎంతోమంది ఆకతాయిలు 10000 వస్తాయని దురాశతో ఎంతోమంది పేర్లు గోప్యంగా ఆ అధికారికి వాట్సాప్ లో పెట్టటం జరిగింది. అదంతో వాస్తవమని తనకు తానే ధ్రువీకరించుకున్న ఆ అధికారి ఆ పేర్లన్నీ నాన్ రెసిడెన్స్ లిస్టులో పెట్టారు. అప్పుడు మొదలైంది నిర్వాసితులలో లేనిపోని ఆందోళన. నాటి నుంచి నేటి వరకు తమ ఆధారాలు నకళ్ళు తీసుకుని కార్యాలయాల చుట్టూ, ఎమ్మెల్యేలు, మంత్రులు, కలెక్టర్లు, ఆర్డీవోలు, జెసిలు, అడ్మినిస్ట్రేటర్లు, తహసీల్దారులు, ఆఖరుకు వీఆర్ఏలు చుట్టూ తిరగటం, అడిగిన వారి కల్లా ఆధారాలు ఇవ్వటం జరుగుతూ వస్తుంది. మధ్యలో మరి ఎంతోమంది వినాయకులు మేము చేపిస్తాం అందుకు ఖర్చు అవుతుంది అని, అమాయక నిర్వాసితుల నుంచి 20వేల నుంచి 50 వేల వరకు వసూళ్లు సైతం చేసిన విషయం జగమెరిగిన సత్యం. ఈ విధంగా వారికి వచ్చే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కన్నా ఎక్కువే ఖర్చు పెట్టి ఉంటారు. అప్పుల పాలై ఆ ప్యాకేజీ పైనే కొండంత ఆశతో ఎదురు చూడటం నిర్వాసితుల బొంతయ్యింది. ఈ విషయంపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం తమకు తప్పక న్యాయం చేస్తుందని కొండంత ఆశతో తెలుగుదేశం మండల అధ్యక్షుడు అయిన అమరవరపు అశోక్ దృష్టికి వారు అనుభవిస్తున్న వేదనలు వెలిపించుకోవడం జరిగింది. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న అశోక్ అర్హులై ఉండి కొందరి ఆకతాయిల కారణంగా అనర్హులుగా మనోవేదన అనుభవిస్తున్న వారి లిస్టును తయారు చేసుకుని, ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, దృష్టికి తీసుకువెళ్లి ఈ విషయంలో న్యాయం చేయాలని ఇప్పటికి పలుమార్లు కోరటం జరిగింది. దానికి మంత్రి పోలవరం అడ్మినిస్ట్రేటర్ తో నేరుగా మాట్లాడి ఈ విషయం సీరియస్ గా తీసుకొని పరిష్కరించాలని కోరారు. అయినప్పటికీ ఆ అధికారి ఏవో సాకులు చెబుతూ, కాలయాపన చేస్తున్నారే తప్ప. వాస్తవ పరిస్థితిని తెలుసుకొని అన్ని ఆధారాలు, అర్హతలు ఉన్న వారిని అర్హులుగా గుర్తించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఈ విధంగా సైతం న్యాయం జరగటం ప్రశ్నార్థకమే అన్న వేదన అనర్హుల జాబితాలో గల పలు కుటుంబాలను మనోవేదనకు గురిచేస్తుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకొని కేంద్రంతో సంప్రదించి నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏమి జరుగుతుందో వేచి చూడక తప్పని పరిస్థితి ముంపు మండలాలలో అనర్హుల జాబితాలో గల వారిపై ఉంది.

## డా. అన్నపూర్ణకు సేవ పురస్కారం

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా తాళ్లపూడి మండలం మలకపల్లి పి.ఎచ్.సి డా.అన్నపూర్ణ ఉత్తమ సేవ అవార్డును అందుకున్నారు. క్షయ వ్యాధి నిర్మూలన కోసం అంకితభావంతో చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం, ఆమెకు 'విశిష్ట సేవా పురస్కార పత్రం' అందజేసింది. తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్ ముఖ్య అతిథిగా విచ్చేసి, డాక్టర్ అన్నపూర్ణకు ఈ పురస్కారాన్ని అందజేసి అభినందించారు.క్షయ వ్యాధి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వ్యాధి రహిత సమాజం కోసం డాక్టర్ అన్నపూర్ణ చేస్తున్న కృషి ఆదర్శనీయమని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాదికారిణి డా.ఎన్.వసుందర ఇతర అధికారులు కొనియాడారు.ఈ సందర్భంగా డా.అన్నపూర్ణ మాట్లాడుతూ "ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ఈ 'విశిష్ట సేవా పురస్కారం' అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా స్థాయి లో స్వీకరించిన పురస్కారం తమ పి.ఎచ్.సి సిబ్బంది అందరిది అని ఆమె అన్నారు.

## నేడు ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ నిలిపివేత

–ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వీరభద్రరావు

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరాను గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ జగ్గంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ లో లింబ్, సి. టీ వర్కు నిమిత్తం విద్యుత్ సరఫరాను ఏలేశ్వరం,లింగంపర్తి, తూర్పు లక్ష్మీపురం, కిమ్మూరు గొంటువానిపాలెం, జె .అన్నవరం గ్రామము ల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఆ ప్రకటనలో వివరించారు . ఆయా గ్రామములో ఉన్నా ఇంటి సర్వీసులకు, వ్యవసాయ బోర్ల సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారుఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి డిపార్ట్మెంట్ వారికి సహకరించ వలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు వారికి విజ్ఞప్తి చేశారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాలు మేరకు నియోజవర్గం వ్యాప్తంగా రైతన్నా మీకోసం కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గనిశెట్టి వీరేష్, రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్, ఆత్రేయపురం మండలం పులిదిండి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కుసంపూడి రామకృష్ణంరాజు (బాబు) నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సమగ్ర ప్రోత్సాహం అందించేందుకు కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని ప్రతి మండలంలో నిర్వహించి అన్నదాతలకు ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ విధానాలు, పంటల ఎంపిక, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు వ్యవసాయం, అనుబంధ రంగాల్లో వార్షికంగా కనీసం 15 శాతం వృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతును ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఐదు దశల్లో కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వివరించారు.

## సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

–టీడీపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళులాంటివని కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలో వేలాది కిలో మీటర్లు సీ సీ, బీ టీ రోడ్లు కూటమి ప్రభుత్వం లో వేశామని చెప్పారు. సీ ఎం చంద్రబాబు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో మంత్రి లోకేష్ నేతృత్వం లో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ఒకే ఒక జూమ్ కాల్ తో 5464 ఎకరాలు లో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మంత్రి లోకేష్ విశేష కృషి చేశారని గుర్తు చేసారు. రెండు దశల్లో పూర్తయ్యే ఈ ప్రాజెక్ట్ వల్ల లక్షకు పైగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కలుగుతుందని చెప్పారు. భావి తరాల భవిష్యత్తుకు ఈ ప్రాజెక్ట్ ఎంతో మేలు కలుగజేస్తుందని అన్నారు. మంత్రి నారా లోకేష్ ఎన్నికలు సమయంలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారని, దీనిలో భాగంగా ఇప్పటికే 6 లక్షలు ఉద్యోగాలు ఇచ్చారని స్పష్టం చేసారు. గతంలో ఏ ప్రభుత్వం లో లేని విధంగా తెలుగు దేశం ప్రభుత్వం హయంలో 9 డీ ఎస్ సీ లు ద్వారా లక్ష మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. భావి తరాల భవిష్యత్ కోసం స్కిల్ డెవలపెంట్ జరుగుతుందని చెప్పారు. సమావేశం లో తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా కూడా పాల్గొన్నారు

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి.

–ఎస్ ఐ డి.దుర్గామహేశ్వరరావు.



ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.

ద్విచక్ర వాహనంపై సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్సై డి.దుర్గామహేశ్వరరావు హితవు పలికారు. స్థానిక హైస్కూల్ సెంటర్లో బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనదారులకు సురక్షితమైన ప్రయాణంపై అవగాహన కల్పించారు. మీ సందర్భంగా ఎస్ఐ డి.దుర్గా మహేశ్వర మాట్లాడుతూ నిబంధనలు పాటించని ద్విచక్ర వాహనదారులకు రూ. 1400జరిమానాలు విధించినట్లు చెప్పారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న పదిమందికి హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించి, వారి చేత హెల్మెట్లను కొనిపించినట్లు చెప్పారు. వేగం కన్నా భద్రతతో కూడిన ప్రయాణం ముఖ్యమని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. అనుకోకుండా జరిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు కష్టాలపాలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తోపాటు సిబ్బంది దుర్గారావు, పవన్ కుమార్, సత్యనారాయణ రాజు, తదితరులు ఉన్నారు.

## వాడపల్లి వెంకన్నకు 27 రోజుల్లో రూ.1.82 కోట్ల హుండీ ఆదాయం



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో హుండీ ఆదాయం గణనీయంగా నమోదైంది. బుధవారం (25-03-2026) నిర్వహించిన హుండీ లెక్కింపులో మొత్తం 27 రోజుల కాలానికి రూ.1,82,94,288/- ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ ప్రధాన హుండీతో పాటు శ్రీ విశ్వేశ్వర స్వామి వారి హుండీల నుండి రూ.1,47,36,474/- నగదు లభించగా, అన్నప్రసాదం హుండీల ద్వారా రూ.35,57,814/- ఆదాయం వచ్చింది. మొత్తం కలిపి రూ.1.82 కోట్లకు పైగా ఆదాయం నమోదు కావడం విశేషం. భక్తుల విశ్వాసాన్ని ప్రతిబింబించేలా హుండీలో బంగారం 19 గ్రాములు, వెండి 860 గ్రాములు సమర్పించబడగా, 12 దేశాలకు చెందిన 51 విదేశీ కరెన్సీ నోట్లు కూడా లభించాయి. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్తలు టి. సాయి ప్రసాద్, పి. భవాని, సి.హెచ్. సత్యనారాయణ, ఎస్. సూర్య కుటుంబరావు పాల్గొన్నారు. పర్యవేక్షణాధికారులుగా అసిస్టెంట్ కమిషనర్ & జిల్లా దేవదాయ శాఖ అధికారి వి. సత్యనారాయణ, తనిఖీదారు ఎస్.టి.పి.టి. శ్రీనివాస్, ఈఓ (గ్రూప్-2 పి.వి.వి.ఎస్. కామేశ్వరరావు, ఈఓ గ్రూప్-3 బి. కిరణ్ హాజరయ్యారు. అర్చకులు, వేదపండితులు, గ్రామస్తులు, శ్రీవారి సేవకులు, పోలీసు సిబ్బంది, పత్రికా ప్రతినిధుల సమక్షంలో లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించారు. రావులపాలెంలోని కరూర్ వైశ్య బ్యాంక్, కెనరా బ్యాంక్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.దేవస్థాన చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సజావుగా సాగింది.


## శ్రీరామగిరిలో నవమి పనులను పర్యవేక్షించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు



ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరామగిరిలో త్వరలో జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. ఈ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు మరియు స్థానిక నాయకులు సమన్వయంతో కసరత్తు చేస్తున్నారు. బుధవారం ఆలయ ప్రాంగణాన్ని సందర్శించిన బృందం, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై క్షేత్రస్థాయిలో చర్చించారు. కళ్యాణ వేదిక అలంకరణ, భక్తుల కోసం చలువ పందిళ్లు, తాగునీరు మరియు క్యూ లైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు అధికారులు కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా చూడాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, స్థానిక ప్రభుత్వ అధికారులు మరియు ప్రముఖ రాజకీయ నాయకులు పాల్గొని తమ సూచనలను అందించారు.

## ఏప్రియల్ 1న అయ్యప్ప స్వామి జయంతి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్ళపూడి

మండల కేంద్రమైన తాళ్లపూడి లో వేంచేసివున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం లో ఏప్రిల్ 1 న శ్రీ అయ్యప్ప స్వామి (కేరళ క్యాలెండర్ ప్రకారం జన్మదినం) జయంతి ని గురుస్వామి సింహాద్రి జనార్దన్ సూచనలతో అంగరంగ వైభవంగా నిర్వహించ నున్నట్లు ఉత్సవ కమిటీ పేర్కొంది. గోదావరి నది నుండి స్వామిని ఊరేగింపుగా తీసుకువచ్చి, కందుకూరి భాస్కర మూర్తి అధ్వర్యంలో మహాన్యాసపూర్వక అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ పేర్కొంది. అదే రోజున మహా అన్న ప్రసాద వితరణ జరుగుతుందని కమిటీ పేర్కొంది. ఈ మేరకు బుధవారం ఆలయం లో జయంతి కార్యక్రమాల కర పత్రికను విడుదల చేశారు. అర్చకులు రత్నజి, భక్త బృందం ఉప్పు కేదార్, కిరణ్, కె. నాయుడు, నీలి శ్రీను, కొమ్మిరెడ్డి నారాయణ, బ్యాంక్ సత్య నారాయణ, సిద్ధం శెట్టి బాలాజీ, మైగాపుల సత్తిబాబు, మారిశెట్టి గన్నియ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విక్రరి బద్రి పుట్టిన రోజు వేడుకలు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం విక్రరి రెస్టారెంట్ మేనేజింగ్ పార్టనర్ బోయిడి వెంకన్న బాబు( విక్రరి బద్రి) పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. రావులపాలెంలోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు కేకులు కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. బద్రి పుట్టినరోజు సందర్భంగా రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో గల మదర్ తెరిసా ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే టీం సేవ సైతం, డొక్కా సీతమ్మ సేవా సంస్థ ద్వారా రక్తదానం, పేదలకు భోజన పంపిణీ చేపట్టారు. అలాగే బద్రి పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. బద్రి కి ప్రముఖ రాజకీయ నాయకులు, అధికారులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# లివర్ సమస్య బాధితునికి డిఎన్ఎఫ్ ఆర్థిక సహాయం

- బాధితుడకు మూడు నెలలు పాటు రేషన్ సరఫరా.
- రూ 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం.
- నాగేంద్ర తల్లి బందనపూడి సర్పంచ్ చేతులు మీదుగా అందజేత .
- ఆపన్నులకు నేనున్నా అంటూ డిఎన్ఎఫ్ భరోసా.
- సామాజిక సేవలో విస్తరిస్తున్న నాగేంద్ర దాతృత్వం.







ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

మానవత్వానికి నిదర్శనంగా ఆపన్నులకు నేను న్నాను అంటూ సామాజిక సేవలో జనసేన యువనేత, డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు, బందనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు (ఎన్నార్ఐ)తన ఉదారత దాతృత్వంలో తనకుతానే సాటి అన్న రీతిలో ముందుకు వెళుతూ నియోజకవర్గంలో పలువురు అభినందనలు ప్రశంసలు అందుకుంటున్నారు.ఇప్పటికే నాగేంద్ర పలు సందర్భాల్లో విద్య, వైద్యం, గృహ నిర్మాణ, అనారోగ్యం బాధితులకు సహాయం, దేవాలయాలు నిర్మాణానికి తనవంతుగా ఆర్థిక సహాయం సేవాకార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు సాగడమే ప్రధాన ఎజెండాగా ఎంచుకున్న నాగేంద్ర మరో అడుగు ముందుకు వేసి తాజాగా కాజులూరు మండలం దుగ్గుదుర్రు గ్రామంలో లివర్ సమస్యతో బాధపడుతున్న పైడికొండల బాల మురళి కృష్ణకు తను స్థాపించిన దేగల నాగేంద్ర ఫౌండేషన్ (డిఎన్ఎఫ్) ద్వారా 25, వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అంతటితో ఆగకుండా ఆ వ్యక్తి కోలుకునే వరకు 3 నెలల పాటు రేషన్ కూడా అందిస్తానని మాటిచ్చి, ఆ మాట ను నిలబెట్టుకుంటూ నాగేంద్ర తల్లి బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ చేతుల మీదుగా నిత్యావసర సరుకులు అందజేశారు.సామాజిక భాధ్యతగా నిస్వార్థసేవా కార్యక్రమాలు చేసుకుంటూ నిరంతరం ముందుకు సాగుతున్న నాగేంద్ర సమాజంలో పలువురికి ఆదర్శనీయులుగా కొనియాడుతూ పలువురు ప్రశంసలు అందుకున్నారనడంలో సందేహం ఎంతమాత్రం లేదు.సమాజంలో కేవలం డబ్బుకు ప్రాధాన్యత ఇచ్చే ఈరోజుల్లో తాను సంపాదించిన దానిలో తనవంతుగా కొంతమేర సేవాకార్యక్రమాలకు వినియోగిస్తూ మనసున్న మనిషిగా నాగేంద్ర మరోసారి నిరూపించుకున్నారు. నాగేంద్ర సేవలు మరింతో మందికి ప్రేరణగా నిలిచి రానున్న రోజుల్లో తన డిఎన్ఎఫ్ సంస్థ ద్వారా మరిన్ని ప్రజోపకార సేవా కార్యక్రమాలు చేయాలని నాగేంద్ర అభిమానులు, నియోజ వర్గ ప్రజలు ఆశిస్తున్నారు.

# మలకపల్లి సొసైటీ ద్వారా కొత్త ఆదాయ మార్గాలకు అన్వేషణ

## అధ్యక్షులు జొన్నలు గడ్డ సుబ్బరాయ చౌదరి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మలకపల్లి కో.ఆపరేటివ్ సొసైటీ ద్వారా ఎడ్యుకేషన్ లోన్ లను, ఆదాయ మార్గాల అయిన త్రాగు నీటి ఆర్వో ప్లాంట్ వంటి పథకాలు కొత్తగా ప్రవేశ పెట్టె ఆలోచన చేస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు జొన్నలు గడ్డ సుబ్బరాయ చౌదరి సొసైటీ మహాజన సభ లో వెల్లడించారు. ఎడ్యుకేషన్ లోన్ వల్ల రైతు కుటుంబాలకు వారి పిల్లల చదువుల్లో కూడా సహకారం అందించాలని భావిస్తున్నట్లు చౌదరి పేర్కొన్నారు. ఎరువులు, పురుగు మందులు తో పాటు సీడ్స్ అమ్మటాలని, పెట్రోల్ బంక్ అభివృద్ధి, లాకర్ల సంఖ్య పెంచాలని భావిస్తున్నట్లు తెలిపారు. సొసై టీ లాభాల బాటలో ఉన్నప్పటికీ, బకాయిలు కూడా అధిక మొత్తం లో ఉన్నాయని రైతులు బకాయిలు చెల్లించేలా శ్రద్ధ పెట్టాలని,రెండవ సారి సొసైటీకి అధ్యక్ష పదవి చేపట్టిన ఈయన మహాజన సభ సందర్భం గా ఆయన సొసైటీ ద్వారా కొత్త విధానాలు అమలు లోకి తీసుకువచ్చి ఆదాయం కూడా పెంచాలన్న నిర్ణయాల పై సభ్యుల తో చర్చించుతున్నట్లు జొన్నలగడ్డ తెలిపారు.

**సహకార సంఘానికి సహకరంగా ఉంటా**

నిబంధనలకు లోబడి సొసైటీ కి ఆదాయ మార్గాలను అన్వేషిస్తూ, సొసైటీ అభివృద్ధికి తన సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు.ఈ మహాజన సభకు ముఖ్య అతిథిగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విచ్చేసారు. సభలో పాల్గొన్న తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన అన్నమరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ తమ గ్రామ రైతులు అన్నదేవరపేట సొసైటీ పరిధి పరిధి లోకి వచ్చినప్పటికీ, డిపాజిట్లు మలకపల్లి సొసైటీ లో వేసుకుంటున్నామని, తమకు కూడా యూరియా వంటి సబ్సిడీ ఎరువులు సీజన్ లో సరఫరా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సొసైటీ పరిధి మార్పుకుంటే సాధ్య పడే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. వరి కోతలు ప్రారంభించామని, ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాల ని, రైతు సభ్యులు కుంటముక్కల వీర భద్రరావు అడిగారు. రైతులకు అనువుగా వుండే విధంగా సిబ్బంది పనిచేసే సమయాలను క్రమబద్ధీకరించాలని చెరుకూరి వెంకట్రావు, గంగాధరం లు కోరారు. నాయకులు రేకపల్లి ముత్యాలరావు మాట్లాడుతూ సొసైటీ ద్వారా ప్రకృతి ఆధారిత వ్యవసాయం కు తోడ్పాటు అందించి, ఆర్గానిక్ ఉత్పత్తు లను సొసైటీ ద్వారా విక్రయించాలని కోరారు. ఈ సమావేశంలో టుమెన్ కమిటీ సభ్యులు సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కొవ్వూరు ఏ.ఎం.సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, వైస్ ఏ.ఎం సి రేకపల్లి మంగమణి, సొసైటీ ఉపాధ్యక్షులు బోడపాటి గంగరాజు, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, నాయకులు మద్దిపాటి ప్రకాశం, ఉపసర్పంచ్ మద్దిపాటి రామారావు, నామన పరమేష్, రాపాక శ్యామ్, చెరుకూరి వెంకట్రావు, గద్దం జగన్, , తిగిరిపల్లి గోపి, కోడి శంకరం, నామన భూరయ్య, రేఖపల్లి ముత్యాల రావు, ఎస్సీయే నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌరవం లేదు... గౌరవవేతనం లేదు

## ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మండలం లో దాదాపు 27 కి పైగా శాఖలు ఉన్నప్పటికీ మండల సర్వ సభ్య సమావేశానికి సైతం కేవలం 11 లేక 12 శాఖలు తప్ప మిగతా శాఖ ల అధికారులు ఎప్పుడూ హాజరు కావటం లేదని తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు తప్పు పట్టారు. సర్వసభ్య సమావేశం అంటే అధికారులకు గౌరవం లేదని, ప్రభుత్వానికి కూడా ప్రజా ప్రతి నిధులకు ప్రతి నెలా చెల్లించే గౌరవ వేతనం ఇవ్వాలన్న ఉద్దేశ్యం లేదని ఆయన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. అధికారులు హాజరవుతారని చెబితేనే మళ్ళీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ కు ఎంపీపీ తేల్చి చెప్పారు. మిగిలిన నెల పరిపాలన కై ఎంపీటీసీల కు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు .కానీ, గౌరవవేతనం విషయం లో ప్రభుత్వం చిత్త శుద్ధిగా వ్యవహరించట్లేదని గౌరవ వేతనం ఊసు ఎత్తటం లేదని ఆగ్రహించారు. గజ్జరం గ్రామ ఎంపీటీసీ గంటి చిన్నబ్బాయి మాట్లాడుతూ, గౌరవ వేతనం రావటం లేదు అన్న విషయం పై ఎమ్మెల్యే ముప్పిడికి గతంలో విన్నవించుకున్నామని గుర్తు చేశారు. మండల సర్వ సభ్య సమావేశం అధ్యంతం సర్వ సాధారణంగా ముగిసింది. ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, తహసిల్దార్ లక్ష్మి లావణ్య, డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న, పలు గ్రామాల కార్యదర్శులు, ఎంపీటీసీలు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రత్తిపాడు తూలగిరి శ్రీ సీతారాముల విగ్రహ ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు లో ఉన్నా తూలగిరి శ్రీ సీతారాముల విగ్రహావిష్కరణ ఘనంగా బుధవారం నిర్వహించారు.పరమహంస పరివ్రాజకులు త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి స్వీయ పర్యవేక్షణలో తూలగిరి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్స వంలో వేలాది రామలోరి భక్తులందరూ ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొని భక్తి పారవశ్యం లో పరవశించారు. శ్రీ పరాశర రఘునాథ భట్టర్ స్వామి వారు ఆగమ శాస్త్ర విధానంలో ఈ విగ్రహ ప్రతిష్ఠాపన జరిగింది శ్రీ శ్రీ చిన జీయర్ స్వామి ప్రవచనంతో భక్తివర్షంతో ఈ కార్యక్రమం జరిగింది ఈ ఆలయం ఆంధ్రకు మరో భద్రాద్రిగా వెలసిల్లుతుందని ఆయన చెప్పారు ఆలయ కమిటీ ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ విగ్రహ ఆవిష్కరణ జరిపారు.పుర ప్రముఖులు టీటీడీ మెంబర్ జ్యోతుల నెహ్రూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ డీసీసీబీ మెంబర్ న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు కాకినాడ మేయర్ రోడ్డు సీతారామ స్వామి ఆలయం పాలక మండలి డైరెక్టర్ తురగా సూర్యారావు జీయర్ స్వామి ఆశీస్సులు పొందారు.

## మహాజన సభకు కాజులూరు నుండి సొసైటీ అధ్యక్షులు హాజరు



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

డి సి సి బి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహకార బ్యాంక్, కాకినాడలో నిర్వహించిన 131 వ మహాజన సభ కు కాజులూరు మండలపరిధిలో గల పలువురు సొసైటీ అధ్యక్షులు హాజరయ్యారు.ఈమేరకు కార్యక్రమం కాకినాడ జి. కన్వెన్షన్ ఫంక్షన్ లో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇటీవల నూతన సొసైటీ అధ్యక్షులు అందరికి మొట్టమొదటి మహాజన సభ నిర్వహించనున్నట్టు కొలంక సొసైటి అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు పేర్కొన్నారు. సభలో సొసైటీ బలోపేతానికి విషయాల మీద చర్చించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండలానికి చెందిన సొసైటీ అధ్యక్షులు అందరూ పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలంక సొసైటీ అధ్యక్షుడు బొండా వెంకట నరసింహ నాయుడు, కాజులూరు సొసైటీ అధ్యక్షులు యళ్ళ వెంకటరమణ, మంజేరు సొసైటీ అధ్యక్షులు గండి ధనరాజు, జగన్నాధగిరి సొసైటీ అధ్యక్షులు కొండమూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# పోలవరం పనులు వేగవంతం చేయాలి

## కేంద్ర కార్యదర్శి వి.ఎల్. కాంతారావు



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

పోలవరం ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావు నొక్కిచెప్పారు. పనుల నాణ్యత, వేగం రెండింటినీ సమన్వయం చేస్తూ లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణంలో ప్రతి క్షణం కీలకమని, సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. బుధవారం ప్రాజెక్టు సీఈఓ యోగేష్ పైతాంకర్, కొత్తగా నియమితులైన సీఈఓ సంజీవ్ వోహ్రా, పోలవరం ప్రాజెక్టు అథారిటీ చీఫ్ ఇంజనీర్ కె. రమేష్‌లతో కలిసి కాంతారావు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం పిపిఎ, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ, నిర్మాణ సంస్థ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సమీక్షలో ఇప్పటివరకు సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, గడువులు, సవాళ్లు మరియు పరిష్కార చర్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్టు ప్రాంతంలో దాదాపు ఐదు గంటల పాటు గడిపి పనుల పురోగతిని కాంతారావు సమగ్రంగా అంచనా వేశారు.ముఖ్య మంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ప్రకటించినట్లుగా ప్రాజెక్టును జూన్ 2027 నాటికి పూర్తి చేయడానికి సిద్ధం చేసిన కార్యాచరణ ప్రణాళికపై ఆయన వివరాలు కోరారు. ఇప్పటివరకు సాధించిన పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన కాంతారావు, పనులు ప్రణాళిక ప్రకారం కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే భవిష్యత్తులో స్వల్ప ఆలస్యం జరిగినా మొత్తం గడువుపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు.అధికారులు, కాంట్రాక్టర్లు రోజువారీ లక్ష్యాలు నిర్దేశించుకొని సమయానికి పూర్తి చేయాలని సూచించారు.



డిజైన్ అనుమతులు వేగవంతం చేయడం సహా ప్రాజెక్టు పూర్తికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. పిపిఏ కార్యాలయం హైదరాబాద్‌లో ఉండటంతో గతంలో సమన్వయ సమస్యలు ఎదురయ్యాయని, ప్రస్తుతం రాజమహేంద్రవరానికి మార్పు చేయడంతో రోజువారీ సమీక్షల ద్వారా సమస్యలు త్వరితంగా పరిష్కారమవుతాయని తెలిపారు.సంబంధిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలతో సమగ్ర సమీక్షా సమావేశాన్ని త్వరలో నిర్వహిస్తామని వెల్లడించారు. పునరావాసం, పునర్నిర్మాణం, భూసేకరణ అంశాలపై ఇంజనీర్-ఇన్-చీఫ్ కె. నరసింహ మూర్తి సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాజెక్టు పర్యటనలో భాగంగా బట్రెస్ డ్యామ్, దయా ఫ్రాగమ్ వాల్ (గ్యాప్--1, గ్యాప్--2), డి-వాల్, జి-వాల్ ప్రాంతాలను పరిశీలించి పనుల గడువులను సమీక్షించారు. అనంతరం పోలవరం హైడ్రోఎలెక్ట్రిక్ ప్రాజెక్టును సందర్శించారు. నిర్మాణ పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయని, 2028 జనవరి నాటికి అన్ని యూనిట్లు పూర్తవుతాయని అధికారులు వివరించారు.ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఇంజనీర్-ఇన్-చీఫ్ కె. నరసింహ మూర్తి, చీఫ్ ఇంజనీర్ రామచంద్రరావు, ఎంఈఐఎల్ ప్రతినిధులు ఎ. సతీష్‌బాబు, ఎ. గంగాధర్, మురళి పమ్మి, పిపిఎజెన్, డబ్ల్యాపోస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.